అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
గురువారం 11 మే 2023

పదవ తరగతి ఫలితాల్లో....

షైన్ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - హన్మకొండ

బుధవారం వెల్లడించిన పదవ తరగతి ఫలితాల్లో హన్మకొండకు చెందిన షైన్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి అగ్ర భాగాన నిలిచారని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ తెలిపారు. బుధవారం విడుదలైన ఎస్ఎస్సి ఫలితాల సందర్భంగా హన్మకొండలోని షైన్ కాలేజీలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఎస్సి పరీక్ష ఫలితాలలో షైన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు 57 మంది విద్యార్థులు 10/10 సాధించగా 70 మంది విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారని 55 మంది విద్యార్థులు 9.7, 9.5 జిపిఏతో 61మంది విద్యార్థులు జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించి షైన్ విద్యాసంస్థలను అగ్ర బాగా నిలిపారని తెలిపారు. షైన్ విద్యాసంస్థల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థులు సాదరణ విద్యార్థులు ఉంటారని వీరికి పకడ్బందీ శిక్షణ ఇచ్చి అసాధారణ ఫలితాలు సాధించామని కార్పోరేట్ స్థాయిలో తగ్గ ఫలితాలు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇంతటి ఘనవిజయం సాధించిన షైన్ విద్యాసంస్థల అధ్యాపక బృందాన్ని విద్యార్థులను ఆయన అభినందించారు. షైన్ ఈ సమావేశంలో డైరెక్టర్లు రాజేంద్ర కుమార్, మూగల రమ, షైన్ విద్యాసంస్థల రెసిడెన్షియల్ స్కూల్ క్యాంప్ డైరెక్టర్ జె శ్రీనివాస్, ఐఐటి కోఆర్డినేటర్ మూగల రమేష్ యాదవ్, ప్రిన్సిపల్ జి సతీష్ యాదవ్, జి రాజ్ కుమార్ కవిత రాణి పి విశాల్ దినేష్ ప్రగతి రెడ్డి ఎం సబితలు పాల్గొన్నారు.





విగ్రహ ప్రతిష్ఠాపనకు విరాళాల సేకరణ

నవతెలంగాణ-గణపురం

గణపురం గ్రామం లోని శ్రీ పోచమ్మ తల్లి ఆలయ పునః నిర్మాణ కోసం విరాళాలు సేకరిస్తు న్నట్లు ఆలయ కమిటీ పే ర్కొంది. విరాళాల పుస్తకాల ను బుధవారం అమ్మవారి ఆలయంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం గ్రామంలోని భూలక్ష్మి ఆలయం వద్ద పెద్దల సమక్షంలో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దలు, గ్రామస్తులు. యువకులు పాల్గొన్నారు.



పదో తరగతి ఫలితాల్లో....

జయశంకర్ జిల్లాకు 5వ స్థానం

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా 94.63 ఉత్తీర్ణత శాతంతో రాష్ట్రంలో ఐదవ స్థానం నిలిచినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాంకుమార్, ప్రభుత్వ పరీక్ష నియంత్రణ అధికారి బానోత్ జుమ్ము నాయక్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 3647 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 3451 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇందులో బాలురు 1832కు గాను 1724, బాలికలు 1815కు గాను 1727 ఉత్తీర్ణత సాధించగా బాలురు 94.1% బాలికలు 95.15% ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు జూన్ 14వ తేదీ నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎటువంటి మానసిక ఆందోళన చెందకుండా జూన్ 14 నుంచి జరిగే పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత సాధించి విద్యా సంవత్సరం కోల్పోకుండా మళ్లీ చదువుకోవచ్చని తల్లిదండ్రులు/ ఉపాధ్యాయులు విద్యార్థులకు ధైర్యం చెప్పాలని ఎటువంటి ఆందోళనకు గురికాకుండా విద్యార్థులను మానసికంగా కంగిపోకుండా ఉత్తేజపరిచి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఈనెల 26వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చెల్లించాలని సూచించారు.



ఎంజెపి ప్రవేశ పరీక్ష ప్రశాంతం.....

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో 6వ 7వ 8వ తరగతిలో మిగిలిన సీట్లను భర్తీ చేయుట కొరకు ప్రవేశం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రామ్ కుమార్,ప్రభుత్వ పరిరక్షణ నియంత్రణ అధికారి భాను జుమ్మా నాయక్, మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలల కన్వీనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆరవ తరగతి 490 విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 433 మంది హాజరు కాగా, ఏడవ తరగతి 401 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 379మంది హాజరు కాగా ఎనిమిదవ తరగతి 360 విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 331మంది హాజరయ్యారు. ఈ ప్రవేశ పరీక్షల లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మెరిట్ను బట్టి మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.



డీఈఓకు పీఆర్టీయూ నాయకుల సన్మానం

పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తీర్ణతలో జయశంకర్ భూపాలపల్లి ఐదో స్థానం సాధించినందుకు పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు సుభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాంకుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సుభాకర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రధానోపాధ్యాయులకు సూచనలు సలహాలు అందించడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తీర్ణతలో ఐదో స్థానం సాధించిన అందులకు గాను డిఓ రామ్ కుమార్ కి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.అలాగే విద్యాశాఖ పై ప్రత్యేక దష్టి పెట్టి విద్యాభివద్ధికి కషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్ మాట్లాడుతూ 94.63శాతం రాగా3647 పరీక్ష రాయగా 3451 విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినారు.విద్యాశాఖ పై ప్రత్యేక దష్టి సారించి సూచనలు అందించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల ప్రత్యేక కార్యచరణను అమలుపరిచి రాష్ట్రస్థాయిలో ఐదోస్థానంలో నిలిపినందులకు సహకరించిన ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘం నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖఅధికారి దేవా నాయక్, పిజి హెచ్ఎం శంకరయ్య, డిసిఇబి అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య, కుసుమ కష్ణమోహన్, పిఆర్టియు నాయకులు హరిప్రసాద్, రాజునాయక్, స్వామి, పుల్యాల సాంబయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచిన ములుగు

- జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ - ములుగు



రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసినటువంటి పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్రంలో ఎనిమిదవ స్థానంలో నిలిచిందని, ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫలితాల కోసం కష్టపడినటువంటి యాజమాన్య పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, విషయ నిపుణులకు డిఇఓ శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా వ్యాప్తంగా 3163 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 2941 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. మొత్తంగా 92.98 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో ఎనిమిదవ స్థానంలో ములుగు జిల్లా నిలవడం జరిగిందన్నారు. ఇందులో బాలురు 1660 మంది విద్యార్థులు హాజరు కాగా 1517 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని, 1503 మంది బాలికలు హాజరు కాగా 1424 మంది ఉత్తీర్ణులు అయ్యారన్నారు. ఇందులో బాలికల ఉత్తీర్ణత శాతం 94.74 శాతం కాగా, బాలుర ఉత్తీర్ణత శాతం 91.39 శాతం గా ఉందన్నారు. ఏసిజిఈ జయదేవ్ మాట్లాడుతూ పరీక్షలలో ఫెయిల్ అయినటువంటి విద్యార్థులు నిరుత్సాహ పడకుండా త్వరలో నిర్వహించబోయే సప్లమెంటరీ పరీక్షలకు సంసిద్ధులు కావాలని కోరారు.

పది ఫలితాల్లో ఎంజీఎం విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-గణపురం





పదవ తరగతి పరీక్షల్లో చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సష్టించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం వెల్ల డించిన 2023 పదవ తరగతి ఫలితాల్లో చెల్పూర్ గ్రామానికి చెందిన ఎంజీఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.శివచరణ్ 10/10, అఖిల 10/10, ఎ.నందకిషోర్ 9.8/10, కె రాజేష్ 9.8/10, ఎం. ఈశ్వర్ 9.8/10, పి. స్రావిక 9.7/10, 9.5 జీపీఏ సాధించిన విద్యార్థులు ఆరుగురు, 9.3 జీపీఏ సాధించిన వారు ముగ్గురు, 9.2 సాధించిన వారు ఇద్దరు ,9.0 సాధించిన వారు ఇద్దరు , ఇలా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ గ్రేడ్లతో పాఠశాల 100శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుందుభి మోగించింది. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు పుష్పగుచ్చం అందజేశారు. ఇంతటి మహోన్నత ఫలితాలు సాధించినందుకు కృషి చేసిన పాఠశాల ప్రిన్సిపల్ ను ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను కొనియాడారు.

10 పరీక్ష ఫలితాల్లో వాణి విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-రేగొండ





10 పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని వాణి విద్యనికేతన్ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించిప్రభంజనం సృష్టించారు. పరీక్షలకు హాజరు ఐన విద్యార్థులు 18 మంది, పరీక్షలో పాసైన విద్యార్థులు 18 మంది 100కు 100 శాతం ఉత్తీర్ణత సాధించి మండలస్థాయిలో ప్రభంజనం సృష్టించారు. వాణి విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థి గాజర్ల హర్షిత్ మండల స్థాయిలో అత్యంత ప్రతిభ కన బర్చిన 9.8 సాధించాడు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విద్యార్థి అభిరామ్ 9.8, అలాగే మండలంలో భాగిర్తిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎండి జాస్మిన్ 9.5 సాధించారు. వాణి విద్య నికేతన్ పాఠశాల విద్యా ర్థులు, బోదాసు స్వాతి , తూముల సిద్దార్థ 9.3. సాధనపెల్లి సుశాంత్ 9.2 జిపిఏ సాధించారు.

విక్టరీ స్కూల్ విద్యార్థుల హవా...

మండల కేంద్రంలోని విక్టరీ హైస్కూల్ విద్యార్థులు 10 పరీక్ష ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించారు. 18 విద్యార్థులు గాను 18 విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. ఇద్దరు విద్యార్థులు జి. అశ్విత, వి. నందు విద్యార్థులు 9.3 జిపిఏ సాధించి హవా కొనసాగించారు.

సెయింట్ మేరీస్ హై స్కూల్ హవా

నవ తెలంగాణ-గోవిందరావుపేట





2022-23 పదవ తరగతి ఫలితాల లో మండల స్థాయి లోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా మొదటి స్థానంలో నిలిచిన సెయింట్ మేరీస్ హై స్కూల్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సష్టించారు. ఈ పాఠశాల నుండి ఏ జానీ శ్రీరామ్, 10/10, జీ సాయిరామ్ 10/10, జీ దినేష్ 9.7/10,ఎండి ఆయెషా సుల్తాన 9.7/10 లు అద్భుతంగా రాణించారు. సెయింట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థుల 100 శాతం ఉత్తీర్ణతను విద్యార్థుల ను మండల ఎం ఈ ఓ గొంది దివాకర్ పాఠశాల కారస్పాండెంట్ పీ స్టీఫెన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కాకతీయ హై స్కూల్ విద్యార్థి ప్రతిభ

- 9.7/10 జీపీఏతో పాఠశాల టాపర్‌గా కొత్తూరి అద్విక రెడ్డి

నవతెలంగాణ-చిట్యాల





పదవ తరగతి పరీక్షల్లో 9.7/10 %+రూా% సాధించి పాఠశాల టాపర్గా నిలిచిన కొత్తూరు అద్విక రెడ్డి నీ అభినందించిన జడ్పిటిసి గొర్రె సాగర్ పాఠశాల కరస్పాండెంట్ ఎండి రాజ మహమ్మద్ సోమవారం మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్ఎస్సి ఫలితాలలో మా పాఠశాల నుండి 24మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 24 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ రాజమహమ్మద్ హర్షం వ్యక్తం చేశారు మా పాఠశాల 1990లో స్థాపించి 33 సంవత్సరాలుగా చిట్యాల మండలంలో ఉన్నత విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులను అందిస్తున్నందుకు చాలా గర్వంగా ఉన్న దని మా పాఠశాలలో 100శాతం ఫలితాలు రావడా నికి కారణం మా ఉపాధ్యాయ బందానికి విద్యార్థుల తల్లిదండ్రులకు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ మహమ్మద్ హాఫీజ్ ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.







ప్రైవేటు పాఠశాలల విజయఢంకా..

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్రవ్యాప్తంగా బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్ర రెడ్డిపదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదల చేయగా మహదేవపూర్ గుడ్‌మార్నింగ్ గ్రామర్ హై స్కూల్, గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ హై స్కూల్ పాఠశాలల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ హైస్కూల్ 66మంది విద్యార్థులకు 66 మంది ఉత్తీర్ణత సాధించగా ఇద్దరు మడక స్పందన 9.8, కె మణిదీప 9.8 జీపీఏ సాధించినట్లు కరెస్పాండెంట్ చీర్ల శ్రీనివాసరెడ్డి, హెచ్ఎం శ్రీనివాసరెడ్డి తెలిపారు. గుడ్ మార్నింగ్ గ్రామర్ హైస్కూల్ 55మందికి 55 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ఒకరు 10/10 జీపీఏ సాధించినట్లు, ఇద్దరు 9.8, నలుగురు 9.7 జిపిఏ సాధించినట్టు కరెస్పాండెంట్ ఎం శశి, హెచ్ఎం కేపీ తెలిపారు. ఈ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేశారని రెండు పాఠశాలల హెచ్ఎంలు అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.





పది ఫలితాల్లో మండల టాపర్‌గా

ఆదర్శ విద్యార్థులు

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలో పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా ఆదర్శ హై స్కూల్ నిలిచింది. ఆదర్శ హై స్కూల్ విద్యార్థి యశ్వంత్ 10 జీపీఏతో మండల టాపర్‌గా నిలిచాడు. దాక్షాయని 9.8, శ్రీ చరణ్ 9.8, శివకుమార్ 9.7, తులసి 9.5, శివ 9.5 జీపీఏతో పాటు 9 జిపిఏ పైగా పది మంది విద్యార్థులు సాధించారు. 100శాతం ఉత్తీర్ణతతోపాటు మండల టాపర్‌గా విద్యార్థులు నిలవడం పట్ల ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపల్ కృషిత లు హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు..

ములుగులో ఘనంగా మినీ మహానాడు

- భారీగా హాజరైన టీడీపీ నాయకులు,పార్టీ శ్రేణులు

నవతెలంగాణ - ములుగు



మహబుబాబాద్ పార్లమెంటరీ మినీ మహానాడును ములుగు జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర నాయకుడు కసాని సాయి, కూరపాటి వెంకటే శ్వర్లు, ఖమ్మం పార్లమెంట్ ఇన్‌చార్జి కొండపల్లి చంద్రరావు, మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్చార్జ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఇంఛార్జి ఏర్ల వెంకన్న మాట్లాడుతూ ఇటీవల కురిసిన వడగండ్ల వాన వలన పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు 30వేల రూపాయలు తమ ఖాతాలో జమ చేయాలని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టపరిహారం అందించాలన్నారు. టిఎస్పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీలో బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కెసిఆర్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ములుగు జిల్లాలో టిడిపి పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తామని అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు కష్టపడి ములుగు జిల్లాలో టిడిపి జెండా ఎగిరేల కషి చేయాలన్నారు. మహానాడుకు తరలివచ్చి విజయవంతం చేసిన నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు పొగాకు జయరాం, పార్టీ రాష్ట్ర కల్చరల్ అధ్యక్షుడు చంద్రహాస్, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ మాధవి లత, మహబూబాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ భూక్య సునీత, రాష్ట్ర నాయకుడు రాజు నాయక్ పాల్గొన్నారు.



రసవత్తరంగా షటిల్ టోర్నమెంట్ ముగింపు

నవతెలంగాణ- కాటారం

మండల కేంద్రంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ రసవత్తరంగా ముగిసింది. బెల్లంకొండ ప్రభాకర్ రావు స్మారకార్థం గా నిర్వహించిన టోర్నమెంట్లో గ్రామస్థాయి క్రీడాకారులు 30 మంది క్రీడాకారులు పాల్గొని వన్నెతెచ్చారు. ప్రథమ బహుమతి బాలు, ప్రవీణ్, ద్వితీయ బహుమతి గట్టయ్య, నవీన్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంకొండ ప్రభాకర్ కుమారుడు వెంకటేశ్వరరావు విజేతలకు బహుమతులు అందించి అభినందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని గెలుపు ఓటమి సమానంగా తీసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ షటిల్ క్రీడా ఆడుతున్న హట్కర్ మంజుల రమేష్ నాయకులను క్రీడాకారులు మెమెంటు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో షటిల్ టీమ్ మెంబర్ పంతకాని సమ్మయ్య, కుమార్, అశోక్, మహేందర్, రమేష్, నందు, రాజు, సతీష్, శ్రీనివాస్ కవిత క్రీడాకారులు పాల్గొన్నారు.







ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రభంజనం

- 10 ఫలితాల్లో తాడ్వాయి ఏజెన్సీలో 98శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ- తాడ్వాయి





బుధవారం వెలువడిన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రతిభ చాటారు. మండలవ్యాప్తంగా 98% శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 265 మంది విద్యార్థులకుగానూ 259మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. మేడారం ఇంగ్లీష్ మీడియం 99 మంది విద్యార్థులకు గాను 99 మంది 100% పాస్ అయ్యారు, ఊరటం ఆశ్రమ పాఠశాలలో 25 మంది గాను 25 మంది 100% పాస్ య్యారు, కొడిశెల ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠ శాలలో 18 మందికిగాను 18మంది 100శాతం పాస్ అయ్యారు. బీరెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 9 మంది విద్యార్థులకు గాను 9 మంది పాసై 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందిరా నగర్ జడ్పీ పాఠశాలలో 12 మంది కాను 12 మంది పాస్ అయి 100శాతం ఉత్తీర్ణత సాధించారు. నార్లాపూర్ జెడ్పి స్కూల్ 8 మందికి ఎనిమిది మంది పాస్ అయి 100శాతం ఉత్తీర్ణత సాధించారు. కాటా పూర్ జెడ్పి స్కూల్లో 26 మంది విద్యార్థులకు గాను 23 మంది పాస్ అయ్యారు. తాడ్వాయి ఏ హెచ్ ఎస్ పాఠశాలలో 45 మందికి గాను 43 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. కేజీబీవీలో 23మంది విద్యార్థులకుగాను 22మంది పాస్ అయ్యారు. మండలంలోని మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థిని ఏ రేణుక, ఊరటం ఆశ్రమ పాఠశాలకు చెందిన జాక్షిత లు 9.7 జీపీఏ సాధించి ప్రథమ స్థానంలో మండల టాపర్లుగా నిలిచారు. కాటాపూర్ హై స్కూల్ టాపర్ గా డి అనుష, బీరెల్లి హై స్కూల్ టాపర్గా ఎం దివేక, తాడ్వాయి ఏ హెచ్ ఎస్ టాపర్గా జి సాక్షిత, కేజీబీవీ టాపర్గా కే తపశ్రీ లు నిలిచారు. మండల టాపర్లుగా, ఆయా పాఠశాలల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికార్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు.

మండల టాపర్‌గా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని శ్రావ్య

నవతెలంగాణ-చిట్యాల



పదవ తరగతి పరీక్షల్లో మండలంలోని చల్లగరిగ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హై స్కూల్ విద్యార్థిని దామెర శ్రావ్య 9.8 /10 జిపిఏ మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు ఎంఈఓ కొడపాక రఘుపతి తెలి పారు. పాఠశాల నుండి 31 మంది విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షల కు హాజరై వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండల టాపర్ గా తమ పాఠశాలకు చెందిన శ్రావ్య అత్యుత్తమ మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ రఘుపతి, పాఠశాల ఉపాధ్యాయ బందం విద్యార్థి శ్రావ్యను అభినందించారు.

పది ఫలితాల్లో మండలం 98 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-మల్హర్‌రావు

బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పదోవతరగతి పలితాలు విడుదల చేసిన నేపథ్యంలో మండలంలోని మొత్తం 224 విద్యార్థులు పరీక్షలకు హాజరైతే 221 మంది విద్యార్థులు ఉత్తిర్ణులై 98 శాతం సాధించారు. ఎడ్లపల్లి ఆదర్శ పాఠశాలలో 99 విద్యార్థులకు అందరూ ఉత్తీర్ణులై 100 శాతం సాధించారు. దుబ్బపెటలో కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో 27 మంది విద్యార్థులకు అందరూ ఉత్తీర్ణులై 100శాతం సాధించారు.మల్లారం జిల్లా పరిషత్ పాఠశాలలో 17మందికి అందరూ ఉత్తీర్ణులై 100శాతం సాధించారు. వల్లేంకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో 10 మందికి అందరూ ఉత్తీర్ణులై 100 శాతం సాధించారు.పెద్దతూండ్లలో 9మందికి అందరూ ఉత్తీర్ణులై 100 శాతం సాధించారు. రుద్రారంలో 4గురు విద్యార్థులకు అందరూ ఉత్తీర్ణులై 100 శాతం సాధించారు.తాడిచెర్లలో 61 మంది విద్యార్థులకు 58 మంది ఉత్తీర్ణులై 95.23 శాతం సాధించారు.

ప్రభుత్వ పాఠశాలలో మిశ్రమ ఫలితాలు...

- మండలవ్యాప్తంగా 87 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోతోపాటు సూరారం అంబటిపల్లి బొమ్మపూర్, కాలేశ్వరం ప్రభుత్వ పాఠశాల, కాలేశ్వరం గిరిజన ఆశ్రమ పాఠశాల మహాదేవపూర్ కస్తూర్బా హాస్టల్, మహదేవపూర్ ప్రభుత్వ బాయ్స్ అండ్ గర్ల్స్ ఉర్దూ మీడియంపాఠశాలలో పదో తరగతి విద్యార్థులు మిశ్రమ ఫలితాలు సాధించారు. మండలంలో 140మంది బాలురు, 164 మంది బాలికలు పరీక్ష రాయగా 112మంది బాలురు, 154 మంది బాలికలు పాస్ అయినట్టు బాలురు 28మంది, బాలికలు 10మంది ఫెయిల్ అయినట్టు ఇన్చార్జి ఎంఈఓ దేవా నాయక్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మహదేవపూర్ బాలురు 44మందికి 34 మంది పాసైనట్టు, బాలికల పాఠశాలలో 74 మందికి 71మంది, ఉర్దూ మీడియం పాఠశాలలో ఆరుగురికి ఆరుగురు, కాలేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో 42మందికి 34మంది, గిరిజన ఆశ్రమ పాఠశాలలో 43మందికి 40మంది, బొమ్మపూర్ ప్రభుత్వ పాఠశాలలో 16మందికి 13 మంది, అంబటిపల్లి పాఠశాలలో 17మందికి 13మంది, సూరారం ప్రభుత్వ పాఠశాలలో41 మందికి 36 మంది, మహాదేవపూర్ కస్తూర్బా హాస్టల్ లో21 మందికి 19 మంది పాసైనట్టు ఇన్చార్జి ఎంఈఓ తెలిపారు.



ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - కాటారం

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మేడిపల్లి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. 24 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 24 మంది ఉత్తీర్ణత సాధించి నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ దివ్యశ్రీ తెలిపారు. పాఠశాలకు చెందిన జె రాధిక 9.3 సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచారు.. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలో చదివితేనే మంచి విద్య లభిస్తుందని బయట జరుగుతున్న ప్రచారానికి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల ఫలితాలతో పటాపంచలైపోయిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో ఉన్న ఫ్యాకల్టీ ను ఉపయోగించుకొని ప్రతి విద్యార్థి రాణించగలరని నిరూపించిందని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ దివ్యశ్రీ అభినందించారు.



ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ములుగు పట్టణ కేంద్రానికి చెందిన మెర్గు సదానందం, ఇదే గ్రామానికి చెందిన కొయ్యడ సాంబయ్య ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క బుధవారం పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు రసుపుత్ సీతారాం నాయక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శంకరయ్య,ఎంపీటీసీ ఈక కృష్ణ, జిల్లా నాయకులు చింత నిప్పుల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.





15 నుండి సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూర్

ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు మండలస్థాయి పరిధిలో ఆత్మకూర్ ప్రజా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ తెలిపారు. బుధవారం ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని 15 నుండి 36 ఏళ్లలోపు యువతీ, యువకులు అర్హులన్నారు. మండలపరిధిలో ఆసక్తి గలవారు గ్రామ పంచాయతీలో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ సురేష్ కుమార్,ఎస్సై ప్రసాద్, జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు,ఎంపీవో చేతన్ రెడ్డి,ఏపీవో రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తకు అండగా బీఆర్ఎస్ : ఎమ్మెల్యే నన్నపనేని

నవతెలంగాణ-వరంగల్



ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. బుధవారం 13వ డివిజన్ దేశాయిపేట ఎంహెచ్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అలుగోజు నాగరాజు ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్ సురేష్‌జోషి, ఏనుమాముల మార్కెట్ చైర్మన్, 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి భాగ్యలక్ష్మి కుమారస్వామిలు బీఆర్ఎస్ కార్యకర్త నాగరాజు కుటుంబానికి చెక్కును అందజేశారు.

రైతులకు ఇబ్బంది కలిగించవద్దు : డిఎస్ఓ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



రైతులకు ఇబ్బంది కలిగించవద్దని డిఎస్ఓ విజయలక్ష్మి అన్నారు. బుధవారం సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులుకలిగించకూడదన్నారు. అదేవిధంగా రైతులు ధాన్యం తేమలేకుండా తీసుకు రావాలని సూచించారు. అనంతరం సొసైటీ చైర్మన్, కేడీసీసీ డైరెక్టర్ శ్రీపతి రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ రైతన్నలు దళారులను నమ్మిమోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. ఏగ్రేడ్ వరిధాన్యానికి క్వింటాలుకు రూ.2060లు, బిగ్రేడ్ వరిధాన్యానికి రూ.2040లు చెల్లిస్తున్నామన్నారు. రైతులు ధాన్యం అమ్మిన వారంరోజుల్లో, రైతు ఖాతాలోనే నేరుగా డబ్బులు జమ చేస్తామన్నారు. కొంతమంది రైతులు కల్లాల వద్దనే దళారులకు అమ్ముకుంటున్నారని తెలిపారు. అలారైతులు నష్టపోయి అమ్ముకోకూడదన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రా ల్లో నే అమ్ముకోవాలని తెలిపారు. ఆయన వెంట డీటీ కృష్ణ,ఏఈఓ రోజా, సొసైటీ సీఈవో తిరుపతి, హింగే శివకుమార్ తదితరులు ఉన్నారు.

దళితుల దగ్గర తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించాలి

నవతెలంగాణ-సుబేదారి



దళిత బంధులో దళితుల దగ్గర తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీల నాయకులు బుధవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జాతీయనేత ఉమ్మడి జిల్లా ఇంఛార్జి మంద కుమార్‌మాదిగ మాట్లాడుతూ దళితబంధులో ఎమ్మెల్యేలు రూ.2 లక్షలు, రూ.3 లక్షలు లంచం తీసుకున్నారంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ మీ చిట్టా నా వద్ద ఉంది ఖబర్దార్ అని చెప్పడం జరిగిందని అన్నారు. మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఈనెల 10న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ పార్టీ నుండి తొలగించి క్రిమినల్ కేసునమోదు చేయాలన్నారు. గవర్నర్ విచారణ జరిపి సంబంధిత ఎమ్మెల్యేలపైకఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. దళితుల దగ్గర తీసుకున్న డబ్బులు తిరిగి వాపస్‌ఇవ్వాలని కోరుతున్నామని, దళిత బంధు పథకం రైతు బంధు పథకంలాగా ఒకేదఫా ప్రతి దళితుని అకౌంట్లో వేయాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంద రాజుమాదిగ, గంగారం శ్రీనివాస్‌మాదిగ, బందర్ మాదిగ, నారాయణ మాదిగ, జన్ను దినేష్ మాదిగ, గద్దల సుకుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలికి తీయడానికే క్రీడలు : పీడీ

నవతెలంగాణ-పర్వతగిరి



గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారి నైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎం కప్ క్రీడోత్సవాలు నిర్వహిస్తోందని డీఆర్‌డీఏ పీడీ సంపత్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సీఎం కప్ సన్నాహక సమావేశంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు.సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా మహిళలు, పురుషులను మంచి క్రీడాకారులను ఎంపిక చేసి జట్లు పంపాలని ఆయన అన్నారు. ఈ నెల 15 నుండి 17 వరకు మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించబడతాయన్నారు. అనంతరం జిల్లా, రాష్ట్రస్థాయిలో కూడా నిర్వహించ బడతాయని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ కమల అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్టెడ్ సభ్యులు మహమ్మద్ సర్వర్, తహశీల్దార్ కోమిఅజ్మీరా, సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, ఎంపీడీవో చక్రాల సంతోష్‌కుమార్, ఎంపీఓ పాక శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, ఏఎస్ఐ యాదగిరి, సర్పంచులు, ఎంపీటీసీలు,పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-ఎల్కతుర్తి



అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లు ఎస్సై జక్కుల పరమేశ్వరి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు, ఉదయం పెంచికలపేట గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పెంచికలపేట ఎక్స్ రోడ్ వద్దకు వచ్చేసరికి, హుజురాబాద్ వైపు నుండి వస్తున్న ట్రాక్టరులో ఇసుకను ఎలాంటి సరైన పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తుండగా పోలీసుస్టేషన్‌కు తీసుక వచ్చి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఏఎస్ఐ నరసింహారెడ్డి, రాజు, తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను బుధవారం హనుమకొండ అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఆకస్మిక తనిఖీ చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాలలో భారదను సంచులు ఉన్నాయా లేవా అని పరిశీలించి రైతులు అధైర్య పడద్దని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ధాన్యాన్ని ఆరపోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి తేడాలేకుండా 42కేజీల తూకం వేయాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు పంపించి రైతుల ఖాతాలో డబ్బులు జమచేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి మోసాలు లేకుండా రైతులకు న్యాయం జరగాలని తెలిపారు. మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం నర్సరీలను పరిశీలించి వర్షాకాలంలో హరితహారంలో భాగంగా గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేయాలని సర్పంచ్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహేందర్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఆర్ ఐ.హేమా నాయక్, ఎంపీఓ అఫ్జల్, మాదారం చైర్మన్ నల్లెల లింగమూర్తి, స్థానిక సర్పంచ్ ఊర రవీందర్ రావు, ఏపీఎం రమాదేవి, ఏపిఓ విద్యావతి, టిఏరాధిక, ఈసీ రజినీకాంత్ పాల్గొన్నారు.

బీఆర్ఓయూ పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు గడువు పొడగింపు

నవతెలంగాణ-సుబేదారి

అంబేద్కర్ యూనివర్శిటీ పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు గడువు మే30వరకు పొడిగించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో కొత్తగా పీజీ డిప్లొమా కోర్సులను ప్రవేశ పెట్టినట్లు, పీజీ డిప్లొమా ఇన్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌బీ పీజీ డిప్లొమా ఇన్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్‌బీ పీజీ డిప్లొమా ఇన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ ,పీజీ డిప్లొమా ఇన్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ మే30 వరకు పొడిగించారు అని తెలిపారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, ఫీజు, కోర్సుల వివరాలు తదితరాలను www.braouonline.in లేదా www.braou.ac.in లేదా ఆర్ట్స్ కళాశాల స్టడీ సెంటర్‌లో పొందొచ్చని యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కాలేజీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.రాజు వెల్లడించారు. పూర్తి సమాచారం కొరకు, ఆన్ లైన్ లో లేదా విశ్వవిద్యాలయ హెల్ప్ డెస్క్ నంబర్లు: 7382929570/621, 9907089168 లో సంప్రదించొచ్చని సూచించారు.

పేద ప్రజల గొంతుక 'నవతెలంగాణ'

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, 'నవతెలంగాణ' పత్రిక రాష్ట్ర ఇంచార్జ్ చెరుకుపల్లి సీతారాములు



నవతెలంగాణ-హనుమకొండ

సమాజంలోని పేదప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ గుడిసెవాసులకు వెన్నుదన్నుగా ఉంటున్న పత్రిక 'నవతెలంగాణ' మాత్రమేనని పేద ప్రజల గొంతుకైనా ఈ పత్రికను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కేంద్ర కమిటీ సభ్యులు, 'నవతెలంగాణ' పత్రిక రాష్ట్ర ఇంచార్జ్ చెరుకుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కన్వెన్షన్ హాల్లో సీపీఎం పార్టీ హనుమకొండ జిల్లా విస్తతస్థాయి సమావేశం (వర్క్‌షాప్) జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి స భాధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన సీతా రాములు మాట్లాడుతూ ఈనెల 11 నుండి 31 వరకు 'నవతెలంగాణ' పత్రిక సర్క్యులేషన్ పెంచడానికి ప్రత్యేక కార్యచరణ చేపట్టామని పత్రిక సర్క్యులేషన్ పెంచాలని కాబట్టి ఈ కార్యక్రమాన్ని పార్టీ, పత్రిక ఉద్యోగులు విలేకరులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కరోనా కాలంలో ఒకదశలో 'నవతెలంగాణ' పత్రికచాలా క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొందని ఈ పరిస్థితిని పత్రిక ఉద్యోగులు, పార్టీ నాయకులు, విలేకరులు అందరు కలిసి సమిష్టి కృషితో ప్రస్తుతం పత్రిక విజయవంతంగా నడిపించడం జరుగుతుందని కొనియాడారు. ప్రధానంగా మరో ఆరునెలల్లో ఎన్నికలు సమీపిస్తున్నాయని ఈ ఎన్నికల్లో ప్రధానంగా మనఎజెండా బీజేపీని గద్దె దింపేందుకు సిద్ధంగా ఉండాలని బిజెపి మత పిచ్చి లేపి మళ్లీ అధికారంలోకి రావడానికి సర్వశక్తులు వండుతోందని కానీ ప్రతిరాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు బలోపేతంగా ఉన్నాయని ఎన్నికల ముందు ఎలాంటి కూటములు ఏర్పడకుండా ఎన్నికల తర్వాత మోడీకి వ్యతిరేకంగా కూటమి ఏర్పడే అవకాశం ఉందన్నారు.

ఈ నేపథ్యంలో మనతెలంగాణ రాష్ట్రంలో బీజేపీని ఓడించే సత్తా బీఆర్ఎస్‌కు ఉందని ఆ కారణంతోనే సిపిఐ, సిపిఎం పార్టీలు ఆ పార్టీకి మద్దతిస్తున్నాయని అన్నారు. గత 9ఏళ్లుగా పరిపాలిస్తున్న బీజేపీ పేదలపాలిట శాపమైందని సామాన్య మానవునికి అందనంత ఎత్తులో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన డీజిల్, పెట్రోల్,గ్యాస్ ధరలతో పేదప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతుంటే ఇదేమిపట్టనట్లు కేవలం మతంపేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తుందని ఇలాంటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని మళ్లీ రాకుండా పార్టీల కలీతంగా ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు.

వాసుదేవారెడ్డి మాట్లాడుతూ దాదాపు మీడియా కార్పోరేట్ కబంధహస్తాల్లో ఉందని కేవలం కార్మిక పేద బడుగు, బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేది 'నవతెలంగాణ' మాత్రమే అన్నారు. కాబట్టి నవతెలంగాణ పత్రికను ప్రతి ఒక్కరు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా పార్టీ తెలంగాణ బొట్ల చక్రపాణి మాట్లాడుతూ పత్రిక సర్క్యులేషన్ పెంచడానికి మండలాల వారీగాకమిటీలు పూర్తి బాధ్యత తీసుకుని అనుకున్న లక్ష్యం సాధించాలని కోరారు. ఈ సమావేశంలో 'నవతెలంగాణ' పత్రిక జిల్లా మేనేజర్ దేవేందర్‌రావు, బ్యూరో బొక్క దయాసాగర్, ఎం.చుక్కయ్య, జీ.ప్రభాకర్‌రెడ్డి, టీ.ఉప్పలయ్య, వాంకుడత్ వీరన్న, రాగులరమేష్, గొడుగు వెంకట్, మంద సంపత్, దొగ్గల తిరుపతి, హనుమకొండ జిల్లా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన పెట్రోల్‌పంపు కార్మికులను పనిలోకి తీసుకోవాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



విశ్వేశ్వర సర్వీస్‌స్టేషన్ హిందుస్థాన్‌పెట్రోలియం, లష్కర్‌బజార్‌హనుమకొండలోనిపెట్రోల్ బంక్‌లో గత 30 ఏళ్ల పైబడి పనిచేస్తున్న కార్మికులను ముందస్తు సమాచారం ఇవ్వకుండా అకస్మాత్తుగా 4, రోజు క్రితం కార్మికులను పని నుండి తొలగించడంతో తిరిగి పనిలోకి తీసుకోవాలని సిఐటియూ, తొలగించిన కార్మికుల ఆధ్వర్యంలో విశ్వేశ్వర పెట్రోల్ బంకు, లష్కర్ బజార్‌లో బుధవారం మధ్యాహ్నం 1గంటకు రోడ్లు ఊడుస్తూ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం సీఐటీయూ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ గత 30ఏళ్ల నుండి పెట్రోల్ బంకులో పనిచేస్తున్న కార్మికులను యజమాన్యం వారు ముందస్తు సమాచారం ఇవ్వకుండా లీజు పేరుమీద అక్రమంగా 20మంది కార్మికులను పని నుండి తొలగించడం అన్యామని నాలుగు రోజుల నుండి కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలని నిరసన కార్యక్రమాలు చేస్తున్న బుధవారం వరకుయజమాన్యం వారు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. కార్మికులు ఈ వత్తి మీదనే ఆధారపడి వారి కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారని ఆకస్మాత్తుగా కార్మికులను తొలగించడం వల్ల వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల గురయ్య పరిస్థితి ఉందని తొలగించిన కార్మికులను వెంటనే యాజమాన్యం పనిలోకి తీసుకోవాలని కార్మికుల, యజమాన్యం మధ్య జరిగే వేతన ఒప్పందం అమలు చేయాలని వారిని గతంలో పనిచేసిన యథాస్థితిలో పని చేయించుకోవాలని యజమాన్యానికి ఆయన విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో సిఐటియూ, సహాయ కార్యదర్శి బొల్లారం సంపత్, యూనియన్ ప్రధాన కార్యదర్శి మంద యాకనారాయణ, కే.కొమురయ్య, బుర్ర గోవర్ధన్, కే.దయానంద్,కే.శ్రీనివాస్, బి.సతీష్, వెంకటేశ్వర్లు, ఎండి.మోహిన్, ఎం.వెంకటేష్, ఏం.రమ, టి.విజయ, దొడ్డిపాకభద్రయ్య, రచన, రేవంత్, రంజిత్, విజయలక్ష్మి, సరళ, కార్మికులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే దమ్ము ఏపార్టీకి లేదు

ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం
అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు
తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్, బిజెపిలతో సహా బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే దమ్ము ఏ పార్టీకి లేదని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. బుధవారం 20వ డివిజన్‌లో రూ.2.60 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నరేందర్ శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తూర్పునియోజకవర్గంపై ప్రత్యేక దృష్టితో రూ.3,800 కోట్లు కోట్లు కేటాయించడం వల్ల గొప్పగా అభివృద్ధి చేసుకున్నట్లు తెలిపారు. అహర్నిశలు శ్రమించి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ఆజంజాహి మిల్స్‌కి తెచ్చామని, రూ.1100 కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నామని,రూ.75 కోట్లతో నూతన బస్‌స్టేషన్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు చిల్లర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గత పాలకులు కార్మికులను ప్రజలను తమ అవసరాలకు వాడుకున్నారే తప్ప వారి ఎదుగుదలకు ఏమాత్రం సహకరించలేదన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తప్పనిసరిగా తగినగుర్తింపు ఉంటుందని హామీఇచ్చారు. 20వ డివిజన్ ను కనివిని ఎరుగని రీతిలో అభివద్ధిపరిచి, ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతానన్నారు.

ప్రజల అభ్యున్నతి, నియోజకవర్గ అభివద్ధి ధ్యేయంగా తాను రాజకీయాల్లోకి వచ్చానని అందుకే జిల్లాలోనే తూర్పునియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకువచ్చి అద్భుత ప్రగతి సాధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డివిజన్ లోని పలువురు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్, డివిజన్ ఇంచార్జి దుబ్బశ్రీనివాస్, నాయకులు సంతోష్, సోను, సారంగపాణి, పండు, గజ్జి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కలెక్టరేట్ ముందు ధర్నా



నవతెలంగాణ-వరంగల్

గత మార్చి నెలలో కురిసిన అకాల వడగళ్ల వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ.10 వేలు తక్షణమే అందిస్తామని వరంగల్ పర్యటించిన సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రకటించి నెలన్నర దాటుతున్నా ఇంతవరకు అమల్లోకి రాలేదని వెంటనే రైతులఖాతాలో నగదు జమచేయాలని బుధవారం అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకలెక్టరేట్ ఎదుట సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీవత్స కోటని కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. జిల్లాలో అకాల వర్షాలకు మొక్కజొన్న, వరి,మిర్చి, పత్తి తోటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. ప్రకతి విపత్తు వల్ల జరిగే ఇలాంటి నష్టాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సరైన సమాధానం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకాన్ని గత మూడేళ్లుగారాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని పైగా ఎకరానికి రూ.5వేలు రైతుబంధు ఇస్తున్నామని గొప్పలు చెప్పు కుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఎకరానికి రూ.30 వేల నుండి రూ.50 వేల వరకు నష్టం రైతులకు జరిగిందని దీనికి ప్రభుత్వం ఏమి సమాధానం చెబుతుందని వారు ప్రశ్నించారు.

వెంటనే పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు ఏ పంట ఎంత విస్తీర్ణంలో పండిందో సమగ్రమైన నివేదికలు వారివద్ద లేవని సంఘం నాయకులు అన్నారు. మక్కల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా కాంటాలు పెట్టడం లేదని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు టోకెన్లు ఇవ్వకపోవడంతో కొనుగోళ్లు జరగడం లేదన్నారు. సెంటర్ల నిర్వహకులు మాచర్ రావడం లేదని రైతులను మరింత ఇబ్బం దులకు గురి చేస్తున్నాని విమర్శించారు. వెంటనే చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్‌ను వారు కోరారు.

గత ఏప్రిల్ 27న జిల్లా కలెక్టర్ కలెక్టర్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్నిరకాల సౌకర్యాలు ఏర్పాటు చేశామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కానీ క్షేత్రస్థాయిలో వర్షాలకు వరి ధాన్యం తడిసి మొలకలు వచ్చి వరిమండేలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యంకాపాడుకోవడానికి టార్పాలిన్‌లు కూడా ఇవ్వలేదు. అధికారుల మాటలు నీటి మీద గీతలయ్యాయి ఇంత జరుగుతున్న అధికారులు గ్రామాల్లో, పర్యటించడం లేదు. ఆరబోసిన వరి ధాన్యం కాపాడుకొనుటకు ప్రతీ కొనుగోలు కేంద్రంకు 5 ఎకరాల స్థలం కేటాయించాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు.40 ఏళ్ల పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు పట్టాలిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి అనేక కొర్రీలు పెడుతున్నది 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి 10 ఎకరాల పట్టా ఇవ్వాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆబర్ల రాజన్న, ప్రధాన కార్యదర్శి మొగిలి, ప్రతాపరెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, జిల్లా నాయకులు గట్టి కష్ణ, భోగిసారం గపాణి, బండి కోటేశ్వరరావు, ఇనుముల కష్ణ, భద్రాజి, ఎండి అక్బర్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఆరేల్లి కష్ణ పాల్గొన్నారు.

జ్యోతిరావుపూలే విద్యార్థి బండి రిషితకు ఎమ్మెల్యే అభినందన

నవతెలంగాణ-మట్టెవాడ



రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం విడుదలైన ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాలలో శివనగర్ ప్రాంతానికి చెందిన బండి రిషిత ఉర్సు గుట్ట మహాత్మా జ్యోతి రావు పూలే ప్రభుత్వ గురుకులంలో ఇంటర్ విద్యను అభ్యసిస్తు బైపీసీలో 435 మార్కులు సాధించి రాష్ట్రంలో నాలుగవ స్థానం లో నిలిచింది ఆమె ప్రతిభకు మెచ్చి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ బుధవారం ఆయన క్యాంపు ఆఫీసుకు పిలిపించుకొని విద్యార్థినినీ ఘనంగా సన్మానించి అభినందనలతో పాటు ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ గురుకుల పాటశాల,కలశాలలు ఉత్తమ ప్రతిభను కనబరిచడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు పని చేస్తున్నాయని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్సు గుట్టనున్న మహాత్మా జ్యోతి రావు పూలే ఇంటర్ విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారని అన్న ఆయనఇంటర్ బైపిసి మొదటి సంవత్సరం విద్యార్థిని బండిరిశీత 435/440 మార్కులు సాధించి రాష్ట్రంలో 4వ ర్యాంక్ సాధించి ఓరుగల్లు నగరానికివన్నె తెచ్చిందని అన్నారు. జ్యోతి రావు పూలే కళాశాల, నియోజకవర్గ గురుకులాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించారని విద్యార్థుకు ఇదే ఉత్సాహంతో మరింత గొప్పగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి రావు పూలే పాటశాల ప్రిన్సిపాల్ అంజిరెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.

'పది'లో సత్తాచాటిన ఏకశిలా విద్యాసంస్థల విద్యార్థులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఏకశిలా విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల అభినందన సభ ఏకశిల కాన్సెప్ట్ స్కూల్‌రెడ్డికాలనీ నందు ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగింది. అత్యంత ప్రతిభ కనబరిచిన ఏకశిల విద్యార్థులను ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి అధ్యాపకుల సమిష్టి కృషి, విద్యార్థులకు మానసిక ఒత్తిడిలేని బోధన, యాజమాన్య నిరంతర పర్యవేక్షణ, ఖచ్చితమైన చక్కటి ప్రణాళిక, అత్యాధునిక బోధన వసతులు కారణమయ్యాయనితెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్యకు, జీవితంలో ఎదుగుదలకు అవసరమయ్యే నైపుణ్యాలను జోడించి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలన్నదే ఏకశిల విద్యాసంస్థల సంకల్పంఅన్నారు. నిన్న ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు నేడు పదవ తరగతి ఫలితాలలో ఏకశిల విద్యాసంస్థల విద్యార్థులు తెలుగులో 72శాతం10 జీపీఏ, హిందీలో 68శాతం10 జీపీఏ, ఇంగ్లీష్‌లో 74 శాతం 10 జీపీఏ, గణితంలో 90 శాతం10 జీపీఏ, సైన్స్‌లో 86శాతం10 జీపీఏ, సోషల్‌లో 83శాతం10 జీపీఏలతో పాటు 100 శాతం ఉత్తీర్ణతసాధించారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్, వైస్‌ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పదిలో రామన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



బుధవారం రోజున విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో రామన్ విద్యార్థులు 100శాతం ఫలితాలను సాధించారు. అందులో నుండి జి.మౌక్తికారెడ్డి, టి.చందన, ఇక్రా తాహిద్, బి.లక్ష్మి, సారా సమ్రీన్లు 10/10 గ్రేడు పాయింట్లు సాధించారు. కాగా 8 మంది 9.8/10 గ్రేడు పాయింట్లు మరియు (8) మంది వి ద్యార్థులు 9.7/10 గ్రేడు పాయింట్లతో ఉత్తీర్ణులయినారు. మొత్తంగా 57 శాతం మంది విద్యార్థులు 9.0/10 గ్రేడుపాయింట్లతో ఉత్తీర్ణులయినారు. పాఠశాల కరెస్పాండెంటు రాజేష్‌కుమార్, డైరెక్టర్ పురుషోత్తంలు మంచి గ్రేడులు సాధించిన విద్యార్థులను పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో అభినందించారు. ఈ సమావేశంలో మడికొండ రెసిడెన్సియల్ ప్రిన్సిపాల్ స్రవంతి, హన్మకొండ డేస్కూల్ ప్రిన్సిపాల్ ననిశ్రీలు కూడా విద్యార్థులను, అధ్యాపకులను అభినందించినారు.

బ్రిజ్ భూషణ్ వెంటనే అరెస్టు చేయాలి

ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి

నవతెలంగాణ-హనుమకొండ



తమపై లైంగిక దాడులకు పాల్పడుతున్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్‌సింగ్‌ను కఠినంగా శిక్షించాలని మహిళా రెజ్లర్లు గత నాలుగు నెలలనుండి ధర్నా చేస్తున్నప్పటికీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్‌ను అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, సీపీఐ జిల్లా కార్యదర్శి కె.బిక్షపతి విమర్శించారు. మహిళా రెజ్లర్లకు మద్దతుగా భారత జాతీయ మహిళా సమాఖ్య ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేద్కర్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరిజ్యోతి, సీపీఐ జిల్లా కార్యదర్శి కె.బిక్షపతి పాల్గొని మాట్లాడుతూ న్యాయం కోసం పోరాడుతున్న రెజ్లర్‌పై పోలీ సులచే దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి మహిళలు తగినబుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కోరపల్లి జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాసమల్ల దీనా, జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి, యాస్మిన్, లక్ష్మీ , ఎ.పుష్ప, ఎ.రజిత, ఎస్.శ్రీలత, సమీనా, ఎం.శోభారాణి, వీ.రాధ, ఎం.పద్మ, కే.సుగుణ, మమత తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన నేతలు

నవతెలంగాణ-రాయపర్తి



మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి గుండె విజయరామారావు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ బుధవారం సందర్శించారు. రైతులను అడిగి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. అకాల వర్షంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసిన వడ్లుతడిసి ముద్దయిని మొలకొచ్చాయని వాటిని సైతం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాన్ని కొనుగోలు కేంద్రాలకు వస్తున్న రైతులకు టార్పాలిన్ కవర్లు వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. తడిసిన ధాన్యానికి సైతం గిట్టుబడుదల కల్పించాలని పేర్కొన్నారు. కాంటాలు అయిపోయిన రైతులకు సకాలంలో డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వారితో పాటు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పెద్దగోని సోమయ్య, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, బీజేపీ మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్, బిజెవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రవణ్ కుమార్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్, బీజేపీ జిల్లా నాయకులు సందీప్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు గోరెంట్ల ప్రభాకర్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సుమన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ముదిరాజ్ కుటుంబానికి ఆర్థిక సహాయం




నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇటీవల ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన నిరుపేద ముదిరాజ్ కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్‌గౌడ్ బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామంలో జరిగిన విషయాన్ని పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న ఆయన గ్రామానికి చేరుకొని పదివేల రూపాయల వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులో కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండా శ్రీలత శ్రీధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రవి, ఈదుల ఉప్పలయ్య, ఈదుల లక్ష్మయ్య, ఈదుల సుధాకర్, దండు కనకయ్య, కమలాకర్, సాయిచంద్, శ్రీకాంత్, రమేష్, రాము, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.







నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన బాలయేసు విద్యార్థులు





నవతెలంగాణ-దేవరుప్పుల

2022-23 విద్యా సంవత్సర ముకుగాను బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల 52 మంది విద్యార్థులు పదవ తరగతి విద్యను అభ్యసించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో ఒక్కరికి పది జీపీఏ రాగా 9.8 జీపీఏ నలుగురు, 9.7జీపీఏ ఎనిమిది మంది విద్యార్థులు సాధించగా మిగతా విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించారని పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు తెలిపారు. పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలను సాధించిన విద్యార్థులకు,పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా 10 జీపీఏ సాధించిన ముక్కెర స్పందనకు పాఠశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు.

గోదాములను కేటాయించాలి : మిల్లర్ల విజ్ఞప్తి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

క్లస్టర్డ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్)ను జనగామ జిల్లా నుండి ప్రతి రోజు కాజీపేటలోని ఎఫ్‌సిఐ గోదాములకు తరలించడానికి ఇబ్బందులు పడుతున్నామని, జిల్లాలోనే అందుబాటులో ఉన్న గోదాములను కేటాయించాలని మిల్లర్లు బుధవారం ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శర్మకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. జిల్లాలో 35 రా రైస్ మిల్లులు, 18 పారా బాయిల్డ్ రైస్ మిల్లులున్నాయని, కాజీపేట గోదాముల వద్దకు జనగామతో పాటు మిగతా 5 జిల్లాల నుండి సిఎంఆర్ బియ్యం వస్తుండడంతో ఒక్కో లారీ దిగుమతి కోసం 3,4 రోజుల సమయం పడుతుందని ఆ వినతిపత్రలో పేర్కొన్నారు. ఈ విషయం గురించి వివరించి అందుబాటులో ఉన్న గోదాంను కేటాయించాలని కోరుతూ ఏప్రిల్ 12న మిల్లర్ల అసోసియేషన్ లేఖను అందజేయగా కాజీపేట గోదాంల వద్ద జనగామ జిల్లాకు మొదటి ప్రాధాన్యతను ఇస్తామని అధికారులు ఇచ్చిన హామీలకు విరుద్ధంగా అక్కడ వ్యవహారం జరుగుతుందని, దాంతో జనగామ జిల్లా మిల్లర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కాజీపేట గోదాముల్లో మొదటి ప్రాధాన్యతనివ్వడంతో పాటు జిల్లాలోఅందుబాటులో ఉన్న యశ్వంతాపూర్, రఘునాథపల్లి, వడ్లకొండ గోదాములల్లో ఎక్కడైనా గోదాంను కేటాయిస్తే మిల్లర్లకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్ళలో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పజ్జూరి జయహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగంటి ముత్తయ్య, అసోసియేషన్ ప్రతినిధి పెద్ది వెంటకనారాయణ గౌడ్, కార్యదర్శి మాశెట్టి అశోక్, కోశాధికారి మర్యాల వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కరెంటు స్తంభం



నవతెలంగాణ-చిన్నగూడూరు

ఇరుకు రోడ్డు అటు ఇటు బంటాలు ముళ్ళపొదలు మూల మలుపు ప్రయాణానికి అడ్డుగా ప్రమాదకరంగా కరెంటు స్తంభం ఉండడంతో వాహనదారులు భయంతో ప్రయాణం చేస్తున్నారు. మండల కేంద్రం నుండి పగిడిపల్లి, గుండం రాజుపల్లి మీదిగా నెల్లికుదురు, తొర్రూర్ వెళ్లేందుకు వాహనదారులు వెళ్తారు. ముళ్ళ పొదలు ఉండడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడంతో కరెంటు స్తంభం ఉండడంతో కూడ అధిక సంఖ్యలో ప్రమాదాలు జరిగాయి. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు ఇరువైపులా రోడ్డుకు ఉన్న ముళ్ల పోదాలను తొలగించాలి. విద్యుత్ అధికారులు వెంటనే కరెంటు స్తంభాన్ని తొలగించి వేరే చోట వేయాలని వాహనా దారులు కోరుచున్నారు.

మలిదశ ఉద్యమ కారులను విస్మరించోద్దు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం విస్మరించొద్దని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి కేసముద్రం మండల మలిదశ తెలంగాణ ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కాలంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా జరిగిన ప్రతి ఆందోళన పోరాట కార్యక్రమంలో కేసముద్రం మండల మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ముందు బాగాన నిలబడి పోరాటం చేయడం జరిగిందన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమావేశం బాలమోహన్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈసమావేశంలో చాగంటి కిషన్, వెంకటయ్య, నరసింహారెడ్డి, కృష్ణా రెడ్డి ,సాయిబాబా, జానీ, సుధాకర్, వెంకన్న పాల్గొన్నారు.

అంగడి వేలం వాయిదా

మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య



నవతెలంగాణ-తొర్రూరు

2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను తొర్రూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వాయిస్ చైర్మన్ సురేందర్ రెడ్డి అధ్యక్షతన అంగడి వేలం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్ అంగడి వేలం యందు పశువుల రహదారి సింగిల్ టెండర్ ఉన్నందున వేలాన్ని రద్దు చేయనైనదని, మేకలు, గొర్రెలు నాలుగు సీల్ టెండర్లు, వచ్చినందున అప్సెట్ ప్రైస్ రీచ్ కానందున దీనిని కూడా వాయిదా వేయడం జరిగిందన్నారు. తై బజార్ సింగిల్ టెండర్ దీనిని కూడా రద్దు చేయడం జరిగిందన్నారు. కమేల రెండు టెండర్లు వచ్చిన అప్సెట్ ప్రైజ్ రీచ్ కానందున దీని కూడా రద్దు చేయడం జరిగిందన్నారు. మరల తిరిగి ఈనెల15వ తారీఖు నాడు అంగడి వేల నిర్వహించడం జరుగుతుందని ఆసక్తిగల టెండర్ దారులు శనివారం సాయంత్రం ఐదు గంటలలోపు తమ డీడీలను మున్సిపాలిటీ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస రావు, కౌన్సిలర్లు, గజానంద్, గూగులోత్ శంకర్, కొలుపుల శంకర్, నాయకులు, కర్నే నాగరాజు, దొంగరి శంకర్, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ రాజయ్య, వెంకట్రాం నరసయ్య, సిబ్బంది, టెండర్ కాంట్రాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో 26వ వార్డు సిగ్నల్ కాలనీలో 14 లక్షలు అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన బస్తీ దావఖాన సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు కోరారు. బుధవారం బస్తీ దవాఖానను వారు ప్రారంభించి మాట్లాడారు. పూర్తిగా నిరుపేదలకు శివారు కాలనీలకు అనుకూలంగా ఏర్పాటుచేసిన బస్తీ దవఖానలో వైద్యులను నియమించి పూర్తి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ దవఖానతో సుమారు పది కాలనీల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, మార్నేని వెంకన్న,కౌన్సిలర్ డౌలాగర్ స్వాతిశంకర్, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రక్తహీనత నివారించే కార్యక్రమాలను రూపొందించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

రక్తహీనత నివారించేందుకు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారానికై అవగాహన కార్యక్రమాలను రూపొందించాలని కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్ హైదరాబాదు నుండి వచ్చిన ప్రతినిధులతో కలెక్టర్ అధికారులకు రక్తహీనత నివారణకు బాల్యవివాహాలు అరికట్టడానికి చేపట్టవలసిన కార్యక్రమాలపై అవగాహన కొరకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తహీనత బాల్యవివాహాలు వంటి పలు సామాజిక అంశాలలో అవగాహన కొరకు టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్ సంస్థ ప్రతినిధులు కార్యక్రమాలను రూపొందిస్తున్నందున రాష్ట్రంలో 12 జిల్లాలలో మహబూబాబాద్ జిల్లా రక్తహీనత బాల్యవివాహాలలో వెనుకబడి ఉన్నట్లు గ్రహించి ఎంపిక చేయడం జరిగిందని విద్యాశాఖ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా కిషోరబాలికల ఆరోగ్య పరిపుష్టికి అధికారులు అంకితభావంతో పని చేయాలన్నారు. సంస్థ ప్రతినిధులు విద్యుల్లత కృష్ణలకు అధికారులు సహకారం అందించాలని సంయుక్తంగా సమన్వయంతో కార్యక్రమాల రూపొందించి గ్రామ స్థాయిలో అమలుపరిచేందుకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలన్నారు. అలాగే చేపట్టవలసిన ప్రచార కార్యక్రమాలపై విస్తృత ప్రచారం కొరకు ఐసి మెటీరియల్‌కు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సన్యాసయ్య, జిల్లా వైద్య శాఖ అధికారి హరీష్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి ధన్‌సింగ్, విద్య శాఖ అధికారి రామారావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వడ్డీచర్ల గ్రామానికి చెందిన గండి యాదగిరి మంగళవారం రాత్రి మరణించారు. యాదగిరి మృతదేహాన్ని ఎమ్మెల్యే రాజయ్య బుధవారం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడారి కృష్ణ, ఎంపీటీసీ గండి మంగమ్మ యాదగిరి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమ్మెకు మద్దతు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం జనగామ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. దీక్షకు వివిధ రాజకీయ పార్టీలు, సీఐటీయూ తదితర యూనియన్లు మద్దతు పలికాయి. ఈ సందర్భంగా వివిధ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన హక్కుల కోసం, ఉద్యోగాల రెగ్యులరైజేషన్ కోసం నిరసన తెలుపుతున్నారని చెప్పారు. నిరసన తెలుపుతున్న ఉద్యోగులతో చర్చలకు రాకుండా ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతుందని ఆరోపించారు. జూనియర్ కార్యదర్శుల నియామక పత్రాల ప్రకారం మూడు సంవత్సరాల ప్రొబేషనరి ఇచ్చి, దాన్ని చట్టవిరుద్ధంగా నాలుగు సంవత్సరాలకు పెంచి, నాలుగు సంవత్సరాల కాలపరిమితి పూర్తైన తర్వాత కూడా వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించకపోవడం, జాతీయస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు రావడానికి అహర్నిశలు పాటుపడ్డ జేపిఎస్‌లను రోడ్డు మీద నిలబెట్టడం, మీ ఉద్యోగాలు పోతాయి అని బెదిరించడం ఈ ప్రభుత్వం నిరంకుశ ధోరణికి నిదర్శనంగా పేర్కొన్నారు. తక్షణమే వారి ఉద్యోగాలను క్రమబద్దీకరించి, పే స్కేలు పెంచి ఉద్యోగాలకు తీసుకోవల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మద్దతు తెలిపిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బేజారి బీరప్ప,అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్ యువమోర్చా అధ్యక్షులు మైపాల్ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ నవీన్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు అనిల్ గౌడ్, మాదిగ స్టూడెంట్ స్టూడెంట్ ఫెడరేషన్ ప్రతినిధి రాగల ఉపేందర్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ గుర్రం సామ్సంగ్, విహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చక్రపాణి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పత్తిని అశోక్, వ్యవసాయ కార్మిక కర్షక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారం రమేష్ తదితరులు ఉన్నారు.



దేవరుప్పుల : జేపీఎస్‌ల డిమాండ్ కోసం చేస్తున్న నిరవధిక సమ్మె మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం 13వ రోజుకు చేరుకుంది. జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు గుర్రం శాంసన్, తమ్మెల రవీందర్, రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు చక్రపాణి, బీజేపీఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప మద్దతు తెలిపారు.

నెల్లికుదురు : రాష్ట్ర వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న వేలాదిమంది పంచాయతీ కార్యదర్శులను విధుల్లో చేరకపోతే సస్పెండ్ చేస్తామని బెదిరించడం రాజ్యాంగ విరుద్ధమని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నెల్లికుదురు, నర్సింహులపేట, చిన్నగూడూర్ సంయుక్త మండలాల కార్యదర్శి ఇరుగు అనిల్ అన్నారు. బుధవారం స్థానిక విశ్రాంతి భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ప్రజలకు, ప్రభుత్వానికి సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎందుకు పూర్తిస్థాయి ఉద్యోగులుగా గుర్తించడం లేదన్నారు. సాధారణంగా రెండు సంవత్సరాలకు ప్రొబిషన్ పీరియడ్ పూర్తయి పూర్తిస్థాయి ఉద్యోగిగా గుర్తించాలని నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంగించడం సరికాదన్నారు. తెలంగాణ ప్రజల ఉద్యోగుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా రాష్ట్రాన్ని పాలిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్షంగా



నియంతృత్వ విధానాలు అమలు చేయడం మంచిది కాదన్నారు. రాజ్యాంగబద్ధంగా ఉన్న హక్కులనుసైతం నేటి పాలకులు కాలరాస్తూ ఏస్మాలాంటి దుర్మార్గపు చట్టాలను ప్రయోగిస్తామనటం తెలంగాణ ప్రజల, ఉద్యోగుల, అమరవీరుల ఆశయాలకు విరుద్ధమన్నారు. యుద్ధ ప్రాతిపదికన పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని అనిల్ కోరారు. పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న ఆందోళనలకు సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ సంపూర్ణ మద్దతును ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో ప్రజాపంథా డివిజన్ నాయకులు పల్లెల పాపారావు, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు చదల ప్రశాంత్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : జేపీఎస్‌లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సీపీఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్, సీఐటీయూ జిల్లా నాయకులు మార్క సాంబయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఎం, సీఐటీయూ, రజక సంఘాల ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమాలతోనే ప్రతీదీ సాధించుకోగలుగుతామని, రాష్ట్ర ప్రభుత్వ బెదిరింపులకు భయపడి ఎవరు విధులకు హాజరు కావద్దని, మీ ఉద్యమానికి ఎల్లవేళలా సీపీఎం పార్టీ, సీఐటీయూ కార్మిక సంఘం, రజక సంఘాలు అండగా ఉంటాయన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆనాడు



ఉద్యమం చేస్తే తప్పులేదు కానీ ఈనాడు తమ హక్కుల కోసం పంచాయతీ కార్యదర్శులు ఉద్యమాలు చేస్తే భయపెట్టి విధుల్లో చేరకపోతే ఉద్యోగాలు తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేయడం కేసీఆర్ నియంత పాలనకు నిదర్శనం అని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు అందరూ రాష్ట్ర ప్రభుత్వ బెదిరింపులకు లొంగకుండా అందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తూ యూనియన్లే వద్దనే నెపంతో ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ బేసిక్ ఉద్యోగులను యూనియన్లు కడితే తొలగిస్తామని బెదిరింపులకు గురి చేయడం సరికాదన్నారు. నియంత పాలన చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆగడాలను అరికట్టే విధంగా కార్మికులు, కర్షకులు, ప్రజలు సంఘటితమై గత ప్రభుత్వాలకు పట్టించిన గతే పట్టించే రోజులు వచ్చాయన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం స్పందించి జేపీఎస్‌లను ఉద్యోగులుగా గుర్తించి వారిన్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని లేనియెడల అన్ని కార్మిక సంఘాలను, ప్రజాసంఘాలను కలుపుకొని పంచాయతీ కార్యదర్శులకు మద్దతుగా పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా కన్వీనర్ పున్నం సారయ్య, సీఐటీయూ నాయకులు తిమ్మిడి రవి, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు కొండ రాము, తదితరులు పాల్గొన్నారు.

సునీత ఆశయాలను కొనసాగిద్దాం



న్యూ డెమోక్రసీ నాయకులు మండల వెంకన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ టౌన్ కమిటి సభ్యులు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా సహయ కార్యదర్శి హలవత్ సునీత ఆశయాలను కొనసాగించాలని న్యూ డెమోక్రసీ అనుబంద అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. సునీత ప్రథమ వర్ధంతి సభ బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని గంగపుత్ర భవన్‌లో తెల్లబోయిన లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సభలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ సునీత చిన్నతనం నుంచే విప్లవ భావాలకు ఆకర్షితురాలై పూర్తికాలం కార్యకర్త ఎదిగిందని, తన శ్రావ్యమైన గొంతుతో విప్లవ గేయాలు ఆలపించేదని తెలంగాణ ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమం చురుకైనా పాత్ర పోషించిందని సునీత లేని లోటు తీర్చలేనిదని, సునీత ఆశయ సాధన కొరకు మనం శక్తివంచన లేకుండా పాటు పడాలని పిలుపునిచ్చారు. టిపిటిఎఫ్ మాజీ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ మాట్లాడుతూ సునిత కటిక పేదరికం నుండి వచ్చిన సునీత విప్లవద్యమంలో ఓనమాలు నేర్చుకున్నాదని, ఎంతో పరిపక్వత సాదించదని, ప్రగతిశీల మహిళా సంఘంలో జిల్లా సహాయ కార్యదర్శి స్థాయికి చేరుకున్నాదని, ఎంతో మందికి స్ఫూర్తి నిస్తూ తన భావాలను ఇతరులకు పంచిందని, ప్రతీ మహిళా సునినీతలాగా పట్టుదలతో ముందుకు రావాలని కోరారు. ఈ వర్ధంతి సభలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి అనసూర్య ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సక్రు, నందగిరి వెంకటేశ్వర్లు, పర్వత కోటేష్ , హాలవత్ లింగన్న ఎస్‌కే బాబన్న, తిరుపతమ్మ, ఆలకుంట్ల సాయిలు, దేశే రామచంద్రయ్య, సీపీఎం నాయకులు రామూర్తి, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల డిమాండ్లు నెరవేర్చాలని ర్యాలీ

ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-మహబూబాబాద్

ఐకేపీ విఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఐకెపి వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి 24వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని నినదించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐకెపి వీవోఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

ప్రభుత్వం దిగివచ్చే వరకు సమ్మె ఆగదు...

అనంతరం వీఓఏల జిల్లా కన్వీనర్ చింతా మౌనిక అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ 24 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం దిగివచ్చే వరకు సమ్మె ఆగదని, ప్రభుత్వం ఆడపడుచులు చేస్తున్న నిరవధిక సమ్మె పట్ల నిర్లక్ష్యం విడనాడి వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లను పరిష్కరించాలని లేకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెలో సీఐటీయూ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, ఐకేపీ విఓఏ ఉద్యోగుల యూనియన్ (సీఐటీయూ)నాయకులు సుధాకర్, కృష్ణవేణి, పురుషోత్తం, శ్రీలత, వసంత, హన్మంతు, వినోద, సతీష్, సమ్మూలాల్, లలిత, పవన్, సైదులు, రమ, కుమారి, సుజాత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

లారీలను పంపించడంలో అధికారులు విఫలం

సీపీఐ జిల్లా నాయకులు చిర్ర వెంకన్న గౌడ్



నవతెలంగాణ-నెల్లికుదురు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వహించిన బస్తాలను పిల్లలకు పంపించడంలో అధికారులు లారీలను పంపించడంలో పూర్తిగా విఫలం చెందారని సీపీఐ జిల్లా నాయకులు చిర్రా వెంకన్న గౌడ్, మండల సహాయ కార్యదర్శి బైసా స్వామి అన్నారు. మండలంలోని శ్రీరామగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని మొనగాల వీడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీఐ నాయకులు రైతులతో కలిసి సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకునే కార్యక్రమం నిర్వహించిన అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలంకరించి పండించిన పంట అమ్ముకుందామని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలోకి తీసుకువచ్చి సుమారు 15 రోజులు దాటిందని వాటిని నిర్వహకులు కాంటాలు ప్రారంభించారని కాంటాలు నిర్వహించిన బస్తాలను లారీలలో మిల్లర్లకు పంపియాలని నిబంధన ఉన్నప్పటికీ నిర్వాహకులు లారీలు రాట్లేవని కాంటాలు నిర్వహించిన బస్తాలను కూడా సుమారు 10 రోజుల నుంచి అక్కడే నిల్వ ఉంచారన్నారు. దీంతో రైతులు ఇటీవల కురుస్తున్న వర్షాలకు పండించిన ధాన్యం కాంటాలు పెట్టిన బస్తాలు తడిసి ముద్ద అవుతున్నాయని దీంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని రైతాంగం నష్టపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంటాలు పెట్టిన బస్తాలను పంపించడంలో లారీలు రాకనే పంపిస్తలేరని రైతులు ఆందోళన చెందుతున్నారు. లారీలు పంపించడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇది ఇలా ఉండగా దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తీసుకొచ్చిన ధాన్యాన్ని మ్యాచ్ ఎవరు వచ్చిందా..? రాలేదా..? అని అధికారులు చూస్తున్నారని ధాన్య కొనుగోలు కేంద్రంలో అధికారులు చూసి ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. కానీ అటు ధాన్యం మిల్లర్లకు తరలించగా మిల్లర్లలో ఏ గ్రేడ్‌గా పంపించిన ధాన్యాన్ని సీ గ్రేడ్‌గా మిల్లర్లు రాసి ధాన్యం కట్ చేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కొనుగోలు కేంద్రంలో చూసి అధికారులే కదా అయినప్పటికీ మిల్లర్లో ఎందుకు సీక్రెట్ వేస్తున్నారని అధికారులు ఎందుకు అడగట్లేదు అని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ఇక్కడ కొనుగోలు చేసిన ధాన్యం ఏ గ్రేడ్ అయితే ఉంటుందో అదే గ్రేడులో దిగుమతి కూడా చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే లారీలను ఆయా కొనుగోలు కేంద్రాల్లోకి అధికారులు ప్రభుత్వం పంపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు వెంకట్ రెడ్డి, రైతులు జక్కుల అజయ్, ఎండి అఫ్జల్, బొట్టే మురళి, కమల, బోయిన రాజన్న, దుస్స వీరయ్య, కన్నా లింగయ్య, ఎండి సైదులు తదితరులు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-గార్ల

అకాల వర్షంతో పంటలు నష్ట పోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టం పరిహారాన్ని చెల్లించాలని, ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం 10 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ డిమాండ్ చేశారు. గత నెల రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు వడగండ్ల వానల వలన పంటలు నష్టపోయిన రైతుల పొలాలను ఏఐకేఎంఎస్ బృందం బుధవారం మండలంలోని మద్దివంచ, రాంపురం, కొత్తతండా, గార్ల, గోపాలపురం గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు. యాసంగి పంటలుగా వేసిన వరి, మొక్కజొన్న, వానాకాలం పంటలుగా పండించిన మిర్చి,పత్తి పంటలను రైతులు వేల రూపాయలు అప్పులు తెచ్చి సేద్యం చేయగా పంట చేతికొచ్చే దశలో అకాల వడగండ్ల వానలకు పంటలు దెబ్బతిన్నాయాని ఆవేదన వెలిబుచ్చారు. సీఎం కేసీఆర్ రైతులను ఆదుకుంటామని నష్టపోయిన పంటలకు పరిహారం ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని పంటలకు నష్టం జరిగిందని తేల్చడానికి 33 సర్వేలు చేస్తున్నారని మండిపడ్డారు. నష్ట పరిహారంతో పాటు తీసుకున్న రుణాలు రద్దు చేసి సమగ్ర పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుసిని బాబురావు, నాయకులు జి.శంకర్, గోసు బజారయ్య, డి.రవి, జి.మల్లేష్, శ్రీరాములు, మైబెల్లి పాల్గొన్నారు.

మైనారిటీ సంక్షేమ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలి

కేంద్ర మైనార్టీ సంక్షేమ శాఖ కమిషన్ సభ్యులు సయ్యద్ షహజాది సమీక్ష



నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను పటిష్టంగా అమలు పరచాలని జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ షహజాది అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో మైనార్టీ సంక్షేమంలో భాగంగా కలెక్టర్ శశాంక,ఎస్పీ శరత్ చంద్ర పవర్ అధ్యక్షతన జిల్లాలో అమలుపరుస్తున్న పలు సంక్షేమ పథకాలను 15 అంశాలలో సమగ్రంగా సమీక్షించారు. ముందుగా అంగన్వాడి కార్యకలాపాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. కంకర్ బోర్డులో మైనారిటీ ప్రజల అధికంగా ఉన్నందున రెండు కేంద్రాలను పట్టిష్టంగా నిర్వహించాలన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉర్దూ మీడియంలో మైనారిటీ పాఠశాలలు, వసతుల వివరాలు ఇవ్వాలని డిఈవోను ఆదేశించారు. నిరుపేద మైనారిటీల అభివృద్ధికై ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలన్నారు.మెప్మా ఆధ్వర్యంలో మైనారిటీ మహిళలచే మహబూబాబాద్ డోర్నకల్ మండల కేంద్రాలలో నర్సరీలు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు వివరించగా వ్యాపారాలలో రాణించే విధంగా వారి సాధికారిక దిశలో కొన సాగేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. జిల్లాలో భూగర్భ జలాలు పెరిగేందుకు చేపట్టిన కార్యక్రమంలో నిరుపేద మైనారిటీలు పాల్గొంటున్నారని, 140 కోట్ల పనులు చేపట్టడం జరిగిందని, 8 లక్షల రోజులు పనులు చేపట్టి రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నట్లు చెప్పారు. జిల్లా యువజన క్రీడల అధికారి ఆధ్వర్యంలో నిర్వహించే వివరాలను అడిగి తెలుసుకుంటూ ప్రతీ సంవత్సరం ఇండియా క్రీడలు జరుగుతాయని హర్యానా జబల్పూర్‌లలో నిర్వహించినందున మహబూబాబాద్ జిల్లాలో కూడా క్రీడల నిర్వహణకు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు.కార్మికశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ శ్రమ్ పథకం ప్రతీ ఒక్కరికి అమలు పరచాలన్నారు. స్కాలర్షిప్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఒక కోటి పది లక్షలు 18 మందికి ముద్ర లోన్స్ ఇవ్వడం జరిగిందని వీధి వ్యాపారులకు ఒక్కొక్కరికి పదివేలు చొప్పున 481 మంది మైనార్టీలకు రుణాలు ఇవ్వడం జరిగిందని జిల్లా లీడ్ బ్యాంక్ వివరించగా ప్రతి ఒక్క మైనారిటీ నిరుపేదలకు రుణమందేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో షాదీ ముబారక్ పథకం కింద మహబూబాబాద్ డివిజన్లో 124 మంది తొర్రూరు డివిజన్లో 67 మంది లబ్ధి పొందినట్లు తెలిపారు. రంజాన్ పండుగకు ప్రభుత్వం అందజేసిన గిఫ్ట్‌ప్యాక్‌లు ఇఫ్తార్ నిర్వహణకు మంజూరు చేసిన నిధులతో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. అంతకుముందు జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యురాలుకు కలెక్టర్ ఎస్పీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్‌డివోలు కొమరయ్య, రమేష్, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్లపు సుధాకర్ డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బుధవారం రైతు సంఘం అధ్వర్యంలో నిరసన వ్య క్తం చేశారు. కురవి మండలంలోని కందికొండ గ్రామంలో పిఎసిఎస్ కాంపెల్లి వారు, కందికొండ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత 15 రోజుల నుండి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్లపు సుధాకర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం ఆరబోసే క్రమంలో కోతులు విపరీతంగా వస్తున్నాయని, అవి ధాన్యాన్ని ఎక్కడికి అక్కడ చెల్లాచెదురు చేస్తున్నాయని, దీంతో రైతులు కోతులను తరుమలేక ఓ మహిళ రైతు ఎండలో సొమ్మసిల్లి పడిపోయిందని అన్నారు. కావున రైతుల జీవితాలతో ఆడుకోకుండా సంబంధిత అధికారులు చొరవ చూపి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజాటోత్ ఎంకన్న, ఎవరు నెహ్రూ, నల్లపూ పోచయ్య, వీరమ్మ,నర్సయ్య,వెంకటమ్మ పాల్గొన్నారు.



20 క్వింటాళ్ల నల్ల బెల్లం పట్టివేత

నవతెలంగాణ-నెల్లికుదురు

ఎవరైనా అక్రమ వ్యాపారం చేస్తే సహించేది లేదని నెల్లికుదురు ఎక్సైజ్ సీఐ అశోక్, ఎస్సై క్రాంతి కిరణ్ అన్నారు. మండలంలోని కాచికల్ గ్రామ శివారులోని ఓపాడుబడ్డ ఇండ్లలో 20 క్వింటాల నల్ల బెల్లం నిల్వ చేసి ఉండడంతో పక్కా సమాచారంతో పట్టుకున్నట్లు ఎక్సైజ్, సివిల్ పోలీసులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడిచినట్లైతే ఊరుకునేది లేదని చట్టపైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాకన్న, హెడ్ కానిస్టేబుల్ రాజారాం, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ రబ్బాని, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మహిళలు

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని దీక్షకుంటలో హైస్కూల్‌కు వెళ్లే దారి గతమూడు నెలల క్రితం రోడ్డువెడల్పులో భాగంగా మురికి కాలువలు మూసి రోడ్డు తవ్వడంతో గతుకులమయంగా మారింది. రోడ్డు పోసేది లేదు కానీ ఉన్న మంచి రోడ్డును కాస్త బొందల మాయంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రోడ్డుమీద మురుగునీరు నిల్వఉండి దోమల బెడదఅధికంగా ఉందని రోడ్డు లేక ఇబ్బంది లు పడుతున్నాం ఎమ్మెల్యే, అధికారులు పట్టించుకోవడం లేదంటూ మహిళలు ఆగ్రహంవ్యక్తంచేశారు. ఓట్లప్పుడు కనిపించిన అధికారులు కానీ నాయకులు కానీ ఇప్పుడు ఎవరు కనీసం త మను పట్టించుకోవట్లేదు అంటూ ఆవేదనవ్యక్తం చేశారు. వర్షం వస్తే తమ పరిస్థితి గోరంగా ఉంటుం దంటున్న మహిళలు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మురికి కాలువలను నిర్మించాలని కోరారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ డైరెక్టర్లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని గ్రామ రైతులు తేమ లేకుండా ధాన్యమును కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్ముకోవచ్చని తెలిపారు.దళారులను నమ్మి మోస పోవద్దని..ఈ కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ పరిధిలోని రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రేపూరి జయపాల్ రెడ్డి,బూర రాజేందర్, నోడల్ ఆఫీసర్ సోమశేఖర్,సీఈఓ ఓం ప్రకాష్,శ్యామ్ సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రభంజనం సష్టించారు. మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల విద్యార్థులు 38 మంది పదో తరగతి పరీక్షలు రాయగా, 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పి. యశ్వంత్ 10 జీపీఎ సాధించి మండల స్థాయిలో నిలిచారు. ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాక అల్లం అక్షిత్ 9.2 జీపీఏ సాధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో జరిగింది. ఎస్సై జక్కుల పరమేష్ తెలిపిన వివరాల మేరకు సుమారు 60 ఏళ్ల ఉండే వద్దుడు బస్టాండ్లో చనిపోయి కనిపించాడని స్థానికులు తెలుపగా సంఘటన స్థలానికి ఎస్ఐ చేరుకొని మతదేహాన్ని హుజురాబాద్ పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. తెలిసినవారు ఎవరైనా ఎస్సైగాని, సీఐ గాని సంప్రదించాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ నగర సంకీర్తన

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలో హనుమాన్ మాలధారణ చేసిన భక్తులు ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో హనుమాన్ నగర సంకీర్తన బుధవారం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన హనుమాన్ మాల ధారణ, హనుమాన్ భక్తులు మండల కేంద్రంలోని వివిధ దేవాలయాలలో పూజలు నిర్వహించి మండల కేంద్రంలోని వాడవాడనా నగర సంకీర్తన యాత్రను కొనసాగించారు. అనంతరం రామాలయం ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి కొత్తపల్లి రాంనర్సయ్య, గందె శ్రీనివాస్ గుప్తా, ఉడుత వీరన్న, వందకు పైగా హనుమాన్ మాల ధారణ భక్తులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మహా అన్నదాన వితరణ

నవతెలంగాణ-మట్టెవాడ

కీర్తిశేషులు ముద్దసాని శంకర్ జన్మదినన్ని పురస్కరించుకొని బుధవారం శ్రీ మాత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారుగా 200 మంది పైచిలుకు అన్నార్తులకు మహా అన్నప్రసాద వితరణను ముద్దసాని శంకర్ పేరుమీద ఆయన కుమారుడు ముద్దసాని శ్రీనివాస్ నిర్వహించారు. వరంగల్ నగరంలోని అండర్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో శ్రీ మాత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షురాలు ముద్దసాని మల్లికా, ప్రధాన కార్యదర్శి నన్నపు సంజీవరావు, సుభద్ర, కళా,శారద, కవితలు పాల్గొన్నారు.

నిప్పంటుకుని మొక్కజొన్న పంట దగ్ధం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొత్తగట్టు సింగారం శివారులోని మొక్కజొన్న పంట క్షేత్రంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని నాలుగున్నర ఎకరాల మొక్కజొన్న పంట దహనమైనట్లు రైతులు నీల సురేందర్‌రెడ్డి, పెంబర్తి కుమార్ తెలిపారు. బాధిత రైతుల కథను ప్రకారం మొక్కజొన్న పంట చేతికి రావడంతో బుధవారం పంటను పంట కోతమిషన్ సహాయంతో కోస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మొక్కజొన్న పంటకు నిప్పు అంటుకుంది. అక్కడే ఉన్న రైతులు మంటను చల్లార్చి ప్రయత్నం చేసినప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. పరకాల అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా శకటం వచ్చినప్పటికీ బురదలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రైతులు వ్యవసాయ బావిలోని నీటితో మంటలను చల్లార్చారు. ఈ ఘటనలో నీల సురేందర్‌రెడ్డికి చెందిన మూడు ఎకరాల పంట, పెంబర్తి కుమార్ కు చెందిన ఎకరం 20 గుంటల లో పండించిన పంట, మాడ విజేందర్‌కు చెందిన డ్రిప్ పైపులు అగ్నికి ఆహుతి అయినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న వ్యవసాయ విస్తరణ అధికారి అహ్మద్ రజా, ఉప సర్పంచ్ సుమన్ సందర్శించి పరిశీలించారు. పంట నష్టంపై ఉన్నతాధికాలకు నివేదిక సమర్పించనున్నట్లు ఏఈఓ రజా తెలిపారు. అగ్ని ప్రమాదంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలని ఉప సర్పంచ్ సుమన్ కోరారు.

ఎస్ఎస్‌సి ఫలితాల్లో డిస్నీ ల్యాండ్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-దామెర

దామెర మండలం ఓబులాపూర్ లోని డిస్నీల్యాండ్ ఈ టెక్నో పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభంజనం సష్టించారు 18 సంవత్సరముల నుండి ఈ విద్యా సంవత్సరం వరకు కూడా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ముందంజలో నిలిచారు. పరీక్ష రాసిన మొత్తం విద్యార్థులు 87 మంది వారిలో ఊరుగొండ వర్షిత, బోనాల శ్రీజ ,ఎడ్ల అశ్విత్, 10 జీపీఎ రాష్ట్ర ర్యాంకులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల ముఖ్య సలహాదారులు డి మల్లయ్య ,డి సదయ్య శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి, డైరెక్టర్ రాకేష్ భాను, దినేష్ చందర్ విద్యార్థు లు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు .మంచి ఫలితాలు సాధించడానికి కషి చేసిన ఉపాధ్యాయులను పాఠశాల యజమాన్యం అభినందించారు.

ధాన్యం, మొక్కలు కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-పరకాల

రైతులు రబీ సీజన్లో పండించిన దాన్యం, మక్కలు స్థానిక వ్యవసాయ మార్కెట్లో కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించేలా గన్నిబ్యాగులు ఎలాంటి ఇబ్బందులకు తావు లేకుండా సకాలంలో అందించి న్యాయం చేయాలని అన్నారు. కొలతల్లో తేడా రాకుండా రైతులకు న్యాయం చేసేలా స్థానిక అధికారులు దగ్గర ఉండి ప్రతిరోజు పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పిఎసిఎస్ చైర్మన్లు నాగయ్య, లింగమూర్తి ,జిల్లా వ్యవసాయ కమిటీ అధికారి సురేఖ, ఆర్డిఓ రాము నాయక్, తహశీల్దార్ జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ సూపర్డెంట్ వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా పతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని చింతలపల్లి గ్రామంలో సంఘమేశ్వర మహిళా రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ ఎఫ్ పి సి (సెర్ప్)ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రం, చింతలపల్లి సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం లోహిత గ్రామంలో గ్రామైఖ్య సంఘాల ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఎంపీపీ కందకట్ల కళావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కందకట్ల నరహరి,లోహిత సర్పంచులు నాగినేని జ్యోతిజగన్మోహన్ రావు, మోహన్, గుగులోతు రవి, చింతలపల్లి ఎంపిటిసి బొమ్మ పావని,సొసైటీ చైర్మన్ బొమ్మగాని వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ బండి రాధిక, సొసైటీ చైర్మన్ దొమ్మటి సంపత్,ఏఓ యాకయ్య ఎఫ్‌బిసి అధ్యక్షులు పాలక లక్ష్మీ, ఏపీఎం కిషన్, ఏఈఓ సమత,సీసీ లు రాజయ్య కృష్ణమూర్తి, కుమార స్వామి,సొసైటీ వైస్ ఛైర్మన్ రవి,రైతుబందు అధ్యక్షులు బొమ్మ యుగేందర్, రైతులు శ్రీనివాస్,రాజ్ కుమార్,శ్రీమతి,ఉమాదేవి, ఇతర మండల ప్రజాప్రతినిధులు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పునరుత్పత్తి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏబి తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్టి తండాలో డబ్ల్యుడబ్ల్యు ఎఫ్‌బిసిఐరీ జనరేటివ్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్‌లో భాగంగా నేల పునరుత్పత్తి వ్యవసాయంపై బుధవారం రైతులకు మారి సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటు చేయబడిన ప్రజ్వల్ సంస్థ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులు పచ్చిరొట్ట పైరు, గొర్రెల మందలు, వర్మీ కంపోస్ట్, పత్తి కట్టను భూ మిలో కలియదున్నేయడం, పశువుల పెంట వేసుకోవడం, పంట మార్పిడి చేప ట్టాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి యు మేనేజర్ టి. శ్రీధర్, ఫీల్డ్ కార్యకర్త జాటోత్ భద్రు నాయక్ రైతులు పాల్గొన్నారు.

ముస్లీం మైనార్టీలకు కేసీఆర్ షాదిముబారక్‌తో భరోసా



నవతెలంగాణ-మట్టెవాడ

మైనారిటీలకు కేసీఆర్ బాసటగా నిలిచారని షాది ముబారక్ చెక్కులు అందిస్తుండడంతో మైనారిటీ ఇండ్లలో పండుగ వాతావరణం నెలకొందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన 100మందికి షాధిముబారక్ చెక్కులను 21వ డివిజన్ తాజ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై ఎమ్మెల్యే నన్నపునేని లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి పెద్దన్న కేసీఆర్ అందిస్తున్న సాయం షాధిముబారక్ అని, ఆడబిడ్డ పెళ్లిళ్లు పేదింట్ల భారం కావద్దని పెద్దమనసుతో కేసీఆర్ షాధిముబారక్ అందిస్తున్నారని గుర్తుచేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అభివద్ధిలో ముందుంచడమే తన మొదటి ఎజెండా అని అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌తో చర్చించి నూతన బస్ స్టేషన్, కలెక్టరేట్,మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జిల్లా కేంద్రంతో పాటు మరెన్నో అభివద్ధి పనులు చేస్తున్నామన్నారు. మైనారిటీల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసుకొని ఒక్కో విద్యార్థికి రూ.1.20 లక్షలు వెచ్చించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్పొరేటర్లు మహమ్మద్ ఫురాన్,సురేష్ జోషి,బాలిన సురేష్,ఆకుతోట తేజస్వి శిరీష్, ఓని భాస్కర్,23వ డివిజన్ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ యెలగం సత్యనారాయణ, 22వ డివిజన్ ఇంచార్జ్ మావూరపు గీత విజయ్ భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, ముస్లిం పెద్దలు,మైనారిటీ నాయకులు,ముఖ్య నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తికోసం కన్నతల్లిని హతమార్చిన తనయుడు



నవతెలంగాణ-సంగెం

మండలంలో సంచలనం రేపిన వివాహిత హత్యకేసు విషయంలో సంగెం పోలీసులు అనతి కాలంలో చేణతీంచి నిందితులను బుదవారం అరెస్టు చేసి వివరాలను వెల్లడించారు. ఈనెల ఆరవ తేదీ జరుపుల శౌరిని అతి దారుణంగా హత్య చేసి రోడ్డు మార్గాన పడవేసిన సంఘటన తెలిసిన విషయమే.. ఈ కేసు విషయమై పోలీసులు గత మూడురోజుల్లో దారుణమైన హత్య కేసును చేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వివరాల్లోకి వెళితే పల్లార్ గూడ,వంజరపల్లి గ్రామాల మార్గంలో గుర్తుతెలియ ని వివాహిత హత్య చేసి మృతదేహాన్ని రోడ్డు పక్కన పడవేసి వెళ్లారు.ఈ విషయంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించి అతితక్కువ సమయంలో హత్య కేసును చేధించడం గొప్ప విషయంగా పరిగణిస్తున్నారు. వివరాల్లోకి వెళితే పర్వతగిరి సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం నల్లబెల్లి గ్రామ, జగ్గునాయక్ తండాకు చెందిన జరుపుల సురేష్ తన తల్లి జరుపుల శౌరిని ఆస్తి కోసమై హత్య చేసి రోడ్డు మార్గాన మత దేహాన్ని పడవేసి వెళ్లారు. తన తల్లితో 30 గుంటల భూమి విషయంలో తగాదా జరిగిన ఉదంతం హత్యకు దారి తీసిందని తెలిపారు.మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు మృతురాలి భర్త, రెండవ కుమారుడు గత కొన్నేళ్ల క్రితం మృతి చెందారు. భూ తగాదా విషయంలో పెద్దకొడుకు సురేష్ పెద్దమనుషుల సమక్షంలో తీర్మానం చేసుకోగా,ఆమెను అడ్డు తొలగించే క్రమంలో తల్లినిహతమార్చి భూమిని స్వాధీన పర్చుకోవచ్చని ఒక దుర్మార్గపు ఆలోచనతో తల్లిని హత్య చేశాడు. ఈ హత్య ఉదంతంలో ఆటో డ్రైవర్ నల్లబెల్లి గ్రామానికి చెందిన షేక్ రఫీ సహకరించాడని తెలియజేశారు. తన తల్లిని హతమార్చాలని ఉద్దేశంతో మాయ మాటలు చెప్పి షేక్ రఫీ ఆటోలో మచ్చాపూర్ నుండి వంజరపల్లి గ్రామాల మధ్యలో మాయ మాటలతో నమ్మబలికి ఆమెను ఆటోలో కిందపడేసి తొక్కే క్రమంలో ఆటో డ్రైవర్ అడ్డుపడగా అతనికి నిలువరించి,ఆటో కిస్తీని తనే కడతానని మాయ మాటలు నమ్మబలికి అతని ఒప్పించి అతని సాయంతో వంజరపల్లి గ్రామ శివారులో బండరాయితో కొట్టి చంపారని తెలిపారు.హత్య చేసిన జరుపుల సురేష్ ను బుధవారం అరెస్టు చేయగా అతనికి సహకరించిన షేక్ రఫీ పరారీలో ఉన్నట్లు తెలియజేశారు. పోలీసులకు చిక్కకుండా హత్యకు ఉపయోగించిన బండరాయిని, నిందితుడి రక్తపు బట్టలను ఆటోలో ప్రయాణిస్తూ సమీపంలోని మహారాజా తండాలో ఉన్న ఒక సాగునీటి బావిలో పడవేశారు. అనంతరం ఎవరికి అనుమానం రాకుండా ఎవరి ఇండ్లకు వారు చేరుకున్నారు.

ఈ విషయాన్ని పోలీసులు చేదించి నిందితుడిని అరెస్టు చేశారు. వంజరపల్లె గ్రామ సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి నిందితుడు మతురాలి పెద్ద కుమారుడు జరుపుల సురేష్ అతని సహచరుడు షేక్ రఫీ ఈ హత్య చేశారని పోలీసులు సమక్షంలో ఒప్పుకున్నాడు. సురేష్‌పోలీసుల సమక్షంలో బుధవారం లొంగిపోయాడు.

ఈ కేసును చేదించడంలో పోలీసులు పర్వతగిరి సీఐ శ్రీనివాస్, సంగెం ఎస్సై భరత్,హెడ్ కానిస్టేబుల్ కాసిం,చందర్, కానిస్టేబుళ్లు కుమారస్వామి, శ్రీనివాస్ అరుణ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వం రైతులు పండించిన మొక్కజొన్న పంట లకు గిట్టబాటు ధర కల్పించడం కోసం ప్రత్యామ్నాయంగా మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ దిశలో రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఏ పిడి సంపత్ రావు తెలిపారు.మండలం లోని మాల్య తండాలో సూర్యోదయ మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పి డి సంపత్ రావు మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంచి శుభ్రంగా ఉన్న మక్కలను తీసుకు రావాలన్నారు. 14 శాతం తేమ ఉన్న మక్కలను తీసుకొని రావాలి రావాలి అని కేంద్ర నిర్వాహకులకు సహకరిస్తూ రైతులు లబ్ది పొందాలని సరియైన డాక్యుమెంట్ సమర్పించిన వారం రోజుల లోపు రైతు ఖాతాలో డబ్బులు పడతాయని మద్దతు ధర 1962 రూపాయలు ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ సుజాత ఈర్యా నాయక్, ఎంపీటీసీ భాస్కర్,డి పి ఎం సరిత, ఏపీఎం తోటకూరి కష్ణమూర్తి, సీసీలు రవీందర్ రాజు, సుధాకర్, కాంతయ్య, సూర్యోదయ ఎఫ్ పి సి చైర్మన్ కవిత, వైస్ చైర్మన్ సరిత వి ఓ ఏ లు రమేష్, యాకస్వామి,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని ముస్త్యాలపల్లిలో ఐకేపీ మారుతీ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బొట్ల సంధ్యరవి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులని నమ్మి మోసపోకుండా ధాన్యాన్ని కల్లాల వద్దే అరబోసుకొని తేమ శాతం లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెజ్జంకి రఘునాచారి, వార్డ్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు బొట్ల లావణ్యారాజేందర్, తిప్పారపు వీరేశం, బిఆర్ఎస్ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి దేవనాడి సాంబశివ రావు, కుమారస్వామి, సిఏ విమల, విఓ అధ్యక్షురాలు బొట్ల రజిత, బాధారగాని పద్మ, బిఆర్ఎస్ నాయకులు, మహిళ సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాల్లో 'గౌతమి' విజయభేరి



నవతెలంగాణ-నెక్కొండ

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో గౌతమి విద్యానికేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు10/10జీపిఏతో యు.రితిక.9.8 జీపిఏతో యండి ఆఫ్రిద్.9.7 జీపిఏ ఎస్ విశాల్ .కే వివేక్.9.5 జీపిఏతో ఎం కావ్య100శాతం ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ అనంతుల మురళిధర్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌అనంతుల కల్పన మంచి మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాల వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఉప సర్పంచ్ చేయూత

శాయంపేట : మండల కేంద్రానికి చెందిన జుంగ శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. బాధిత కుటుంబాన్ని బుధవారం స్థానిక ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, శాయంపేట ఎంపిటీసి జమున సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రూ.5వేల విలువగల క్వింటాల్ బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు.

వారి వెంట నాయకులు మారపల్లి మోహన్, ధైనంపల్లి కరణ్ బాబు, పాపయ్య, రాజయ్య, బత్తుల కార్తీక్, మేరగుర్తి కర్ణాకర్, కోల మచ్చయ్య, తట్ల సాయి, అరవింద్, రాజేందర్ పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాల్లో ఎల్లాపూర్ ఎస్‌పీఆర్ స్కూల్ విజయ భేరీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఎల్లాపూర్ ఎస్‌పీఆర్ స్కూల్‌ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల ఉత్తమ శ్రేణి ఫలితాలను సాదించి విజయకేతనం ఎగురవేసిందని పాఠశాల డైరెక్టర్ జగన్ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం భోధన మాత్రమేకాకుండా నిర్దిష్ట నైపుణ్యాల పరిజ్ఞానాన్ని అందిస్తూ విలువలే ప్రధానంగా కొనసాగుతున్న ఎస్ పీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాల అన్నారు. గత 14ఏళ్లుగా ఉత్తమ ఫలితాలతో విజయ ఢంకా మోగిస్తూవస్తుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం పది పరీక్షా ఫలితాలలో 8 మంది విద్యార్థులు జీ.గీతాంజలి, జీ.గనాదిత్యరెడ్డి, టీ.అభిరామ్, టీ.రోహిత్ రావు, డి.సాకేత్, ఎస్‌కే.షారుక్ అలీ,టీ.వరుణ్, సీహెచ్.విప్లవ తేజలు 10 జీపీఏ సాధిం చగా 15 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 12 మంది విద్యార్థులు 9.7 జీపీఏ, 10 మంది 9.5 జీపీఏ సాధించడమే కాకుండా 95 మంది విద్యార్థులు 9 జీపీఏ, అం తకన్నా ఎక్కువ సాధించినట్లు తెలిపారు. 50 శాతం కంటే ఎక్కువ విద్యార్థులు 9 జీపీఏ కంటేఎక్కువ సాధించడం గర్వకారణమన్నారు. సబ్జెక్టుల వారీగా తెలు గులో 79, హిందీలో 51, ఇంగ్లీషులో 49, గణితం 59, సైన్స్ లో 38, సోషల్ లలో 66 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారని తెలిపారు. ఇంతటి ఉత్త మ ఫలితాలను సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బందాన్ని, విద్యార్థులను అభినందించారు.హెచ్ఎం శేషగిరిరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ఫలితంగా ఉత్తమ ఫలితాలను సాధించామని, ము నుముందు కూడా ఉత్తమ ఫలితాలను సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి ప్రతిభకు ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రోత్సాహకం



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకుగాను 467 మార్కు లు తెచ్చుకున్న బక్క కవితను బుధవారం వరంగల్ కృష్ణకాలనీ గవర్నమెంట్ హైస్కూల్ హెచ్ఎం గంప అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి ఆపాఠశాల ఉపాధ్యాయులు రూ.10వేల నగదును ప్రోత్సాహకంగా అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలల హవా

నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షలు నిర్వహించగా బుధవారం వెలువరించిన పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు సత్తా చాటుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని శారద విద్యాలయం,ఎస్సార్ పాఠశాల, లిటిల్ ఫ్లవర్, ఆక్సఫర్డ్, చైతన్య మోడల్ స్కూల్ తోపాటు ప్రభుత్వ పాఠశాలల సైతం ఉత్తమ ఫలితాలు సాధించడంతో విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

మండలంలో ఎస్ఎస్‌సీఓ 83 .11 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-వేలేరు

మండలంలో 2022 -23 విద్యాసంవత్సర పదవతరగతిలో 83 .11 శాతం మంది విద్యార్థులు ఉతీర్ణత సాధించారు. మండలంలో టిఎస్ఆర్ఈఐఎస్ వేలేరు విద్యార్థి ఈ మనోజ్ 9.8 జిపిఏ తో మొదటి స్థానంలో , జెడ్పిహెచెస్ వేలేరు విద్యార్థి బంక అక్షయ్‌కుమార్ 9.5 జిపిఏ రెండవస్థానంలో నిలిచారు. టిఎస్ ఆర్ఈఐఎస్ వేలేరులో 68 మందికి 66 మంది, జెడ్పిహెచెస్ వేలేరులో 44 మందికి 34 మంది జెడ్పీహెచ్ఎస్ ఎర్రబెల్లిలో 22 మందికి 14 మంది, జెడ్పిహెచెస్ మల్లికుదుర్లలో 48 మందికి 34 మంది, జెడ్పిహెచెస్ పీచరలో 29 మందికి 23 మంది, జెడ్పిహెచెస్ కన్నారంలో 13 మందికి 11 మంది, కేజీబీవీ వేలేరులో 41 మందికి 36 మంది, సెంట్ ఫ్రాన్సిస్ వేలేరులో 37 మందికి 33 మంది విద్యార్థులు ఉతీర్ణత సాధించారు. మొత్తం 302 మందికి గాను 251 మంది ఉతీర్ణత సాధించగా 51 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు సమాచారం.

పది ఫలితాల్లో విద్యోదయ హైస్కూల్ ఉత్తమ ఫలితాలు



నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని విద్యోదయ హైస్కూల్ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించినట్లు విద్యా సంస్థ చైర్మన్ చల్ల నాగార్జున రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మంచి మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉత్తమఫలితాల వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక మంలో విద్యాసంస్థల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి ఫలితాల్లో పెద్దకొడపాక విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని జెడ్ పి ఎస్ ఎస్ విద్యార్థులు పదవతరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించి మండలంలోనే అగ్రగామిగా నిలిచారని హెచ్ఎం అనూరాధ తెలిపారు. బుధవారం విడుదలైన ఎస్ ఎస్ సి ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు ఎం రాహుల్ 9.7 జిపిఏ, చల్లా రిత్విక్ రెడ్డి 9.2, పూర్ణచందర్ 9.0 జిపిఏలతో మండలంలోనే టాపర్లుగా నిలిచారని తెలిపారు. మొత్తం 31 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 29 మంది ఉత్తీర్ణత సాధించి 94 శాతం ఫలితాలతో మండలంలో అగ్రగామిగా నిలవడం గర్వంగా ఉందని అన్నారు. గ్రామ సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి విద్యార్థులను ఆనందించారు.

పదవ తరగతిలో మంచి ఫలితాలు

నవతెలంగాణ-నల్లబెల్లి

పదవ తరగతి ఫలితాలు బుధవారం విడుదల కాగా మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలను తీసుకొచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10 జీపీకి ఇద్దరు విద్యార్థులు కే సిరిమల్లి, ఈ నవ్య 9.8 జిపి సాధించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ రామస్వామి ఉపాధ్యాయ బందం అభినందించారు. మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి పాఠశాలలో 10/10 జిపి సాధించిన ఉష, భవ్యశ్రీ, అక్షర విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మరియా దాసు, ప్రిన్సిపాల్ ఉషారాణి, ఉపాధ్యాయులు అభినందించారు. మండలంలోని రుద్రగూడెం కె బి ఎస్ విద్యార్థులు ఎం వరుణ్ సందీప్, బి నితిన్ కుమార్10/10 జిపి సాధించారు. కేజీవిబి విద్యార్థులు, మూడుచెక్కలపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో మంచి విజయాలు సాధించినట్లు ఉపాధ్యాయులు తెలియజేశారు.

ధైర్యసహసాలతో ముందుకెళ్లాలి : ఎస్ఐ శ్రీకాంత్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



విద్యార్థులు ధైర్యసహసాలతో ముందుకెళితే ఉజ్వల భవిష్యత్తు వారిదేనని పాలకుర్తి ఎస్ఐ టి.శ్రీకాంత్ అన్నారు. బుధవారం రోజున స్థానిక మండల కేంద్రంలో వారు 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ విద్యార్థులు 10, 12 తరగతులలో మార్కులు తక్కువ వచ్చాయని,ఫెయిలయ్యామని క్షణికావేషానికిలోను కావద్దన్నారు. పది ఫెయిల్ అయిన సచిన్ టెండూల్కర్ క్రీడల్లో రాణించి గొప్ప పేరు సంపాదించారని తెలిపారు. పది ఫెయిల్ అయిన వారు అనేకమంది ఐఏఎస్, ఐపీఎస్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. అబ్దుల్ కలాం లాంటి వారు రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగినారని,సైన్స్‌లో మంచి పేరు ప్రఖ్యాతలు గడిచారని వివరించారు. అలాగే పరీక్షల్లో తప్పిన విద్యార్థులు ఎవరైనా, రానున్న సప్లమెంటరీ పరీక్షల్లో ఇనుమడించిన ఉత్సాహంతో చదివినట్లయితే రాణిస్తారని తెలిపారు. విద్యార్థులు విద్యను అభ్యసించే దశలో గొప్ప వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రణాళికతో ముందుకెళ్లాలని హితవు పలికారు.

10లో జనగామ జిల్లాకు 10వ స్థానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జనగాం జిల్లా 10వ స్థానం కైవసం చేస్తుందని జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి రాము బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 91.90శాతం ఉత్తీర్ణతతో ఈ ర్యాంకు లభ్యమైనట్లు ఆయన పేర్కొన్నారు. 3262 మంది బాలురు 3479 మంది బాలికలు మొత్తం 6741 మంది పరీక్షలకు హాజరు కాగా 2974 మంది బాలురు 3221 మంది బాలికలు మొత్తం 6195 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, బాలుర విభాగంలో 91.17 శాతం, బాలికల విభాగంలో 92.58 శాతం ఉత్తీర్ణత నమోదయిందని తెలిపారు.

పదవ తరగతి ఫలితాల్లో వివేకవర్ధిని విజయభేరి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్






కేసముద్రం మండల కేంద్రలో పదవ తరగతి ఫలితాలలో శ్రీ వివేక వర్ధిని హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. పాఠశాలకు చెందిన మలిశెట్టి రాహిత్య వర్షిని, మామిడి అవినాష్, బండారు నందన్ గౌడ్, చెరుకు యశ్వంత్‌లు 9.8 సాధించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా మాడ సుప్రీంతేజ్, కొమ్మనబోయిన రాజులు 9.7 సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ యాకాంతం గౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు.

100 శాతంతో జయ్యారం పాఠశాల ఉత్తీర్ణత

నవతెలంగాణ-చిన్నగూడూరు

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 100శాతంతో ఉత్తీర్ణత సాధించారు. మండల టాపర్‌గా ఎల్.సత్య 9.0 జీపీఏ జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అఖిల, సంధ్యారాణి ఇద్దరు 9.0జీపీఏ కేజీబీవీ పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. చిన్నగూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7 మంది విద్యార్థులు, కేజీబీవీ పాఠశాలలో ఒక విద్యార్థిని ఫెయిల్ అయినట్లు విద్యాధికారులు తెలిపారు.

పదవ తరగతి ఫలితాల్లో పీవీఆర్ విజయభేరి

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని వనపర్తి గ్రామ శివారులో ఉన్న పివిఆర్ హై స్కూల్ బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో విజయ బేరి మోగించింది నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి తమ ప్రతిభను చాటింది. పాఠశాలలో 13 మంది విద్యార్థులకు 13 మంది ఉత్తీర్ణత సాధించారని పాఠశాల కరస్పాండెంట్ పప్పు వెంకటరెడ్డి తెలిపారు. వీరిలో ఉప్పునూతల దీపక్ 9.7 సాధించి ప్రథమ స్థానం నిలువగా గుగులోతు నవ్య 9.3 సాధించి ద్వితీయ స్థానంలో, సింగారం అర్చన 9.2 జిపిఏ, చుక్క మనీషా 9.2 జీపీఏ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు.అందరి విద్యార్థులును ఉపాధ్యాయులు అభినందించారు.

మండల టాపర్‌గా జిల్లా పరిషత్ విద్యార్థి ఉషశ్రీ

నవతెలంగాణ-కొత్తగూడ



బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 9.5 సాధించి మండల టాపర్‌గా పోగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చాపల ఉషశ్రీ నిలిచినట్లు ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లక్ష్మీనారాయణ తెలిపారు. అదే పాఠశాల నుండి కల్తి సాత్విక 9.3, ఇమ్మడి ప్రేమ్ కుమార్ 8.8 మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు ప్రథమ స్థానంలో పాసైన విద్యార్థులందరినీ ఎగ్జామ్స్ ఇంచార్జ్ నెల్లుట్ల భాస్కర్, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ దూది కట్ల శ్రీనివాసులు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి 10/10

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలోని జడ్‌పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల ఇందూర్తి సాయి లేఖ్యకు 2023 పదవతరగతి పరీక్షల్లో 10/10 జీపీఏ వచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు యస్.రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సాయి లేఖను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ శ్రీధర్ రెడ్డి, వెంకట్రాంనర్సయ్య, గురునాథరావు, నరేష్ కుమార్, ఉప్పలయ్య సతీష్ కుమార్, తిరుపతి, సోమేశ్వర్, శోభారాణి వెంకటేశ్వర్లు, సంజీవ, శ్రీనువాస్, వనజ, శ్రీధర్, శ్రీనివాస్, స్ఫూర్తి ఎడ్యుకేషన్ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్, ఆకుల శ్రీకాంత్, మేకల కృష్ణయ్య, అగుర్తి సురేష్ అభినందనలు తెలిపారు.

ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహబూబాబాద్

2022-23 విద్యా సంవత్సరంనకు పదవ తరగతి పరీక్షలకు రాసి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు, ఈ విజయంలో పాలుపంచుకున్న అంకిత భావంతో కృషి చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ శశాంక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో విద్యా ప్రగతి మరింతగా ఎదగాలని మనసారా కోరుకుంటున్నానని, విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పునాది వంటిదని కలెక్టర్ శశాంక తెలిపారు.

జనగామలో జంగా జాడేది... డీసీసీ ప్రకటించేరా..?

నవతెలంగణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా కాంగ్రెస్‌లో అంతా అయోమయంగా మారింది. పరిస్థితి గందరగోళంగా తయారయ్యింది. చక్కదిద్దాల్సిన అధిష్టానం ఆ విషయాన్నే మరిచినట్లుంది. జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఉన్న జంగా రాఘవరెడ్డి పూర్తిగా నల్లపూసగా తయ్యారయ్యారని కార్యకర్తలు బహిరంగంగానే చెబుతున్నారు. సిఎల్‌పి లీడర్ భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలో కూడా ఆయన ఆనువాళ్ళు కూడా కనిపించలేదు. పీపుల్ మార్చ్‌లో ఆయన ఎక్కడా పాల్గొనలేదు. కొత్త డిసిసిని ప్రకటిస్తారని చాలా కాలంగా జిల్లాలోని కార్యకర్తలు, నాయకులు భావిస్తున్నారు.

గతంలో టిపిసిసి రాష్ట్రంలోని మిగతా జిల్లాల డిసిసిలను ప్రకటించిన సమయంలో జనగామ జిల్లాలో పార్టీ మూడు వర్గాలుగా విడిపోయింది. ముగ్గురు నాయకుల నేతృత్వంలో కార్యకర్తలు మనుగడ సాగించేవారు. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలతో జిల్లా అధ్యక్షులుగా ఉన్న జంగా రాఘవరెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి తరలివెళ్ళిన విషయం అందరికి తెలిసిందే. దాంతో ఆయన వర్గంగా పేరున్న శ్రేణులు ప్రత్యామ్నాయ నాయకత్వాలను వెతుక్కోవల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

డీసీసీ ప్రకనతోనైనా దారిన పడేనా..?

జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. బహుల నాయకత్వాలు పని చేస్తున్నాయి. ఆయా నియోజకవర్గాల్లో ఏక నాయకత్వం రావాలంటే మొదటగా జిల్లాలో ఆ పరిస్థితి ఏర్పడాలి. ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. ఆ పదవి కోసం గతంలో మూడు వర్గాల నేతలు పోటా పోటీగా ఢీకొన్నారు. ప్రస్తుతం జంగా పశ్చిమ నియోజకవర్గానికి వెళ్ళిపోయిన విషయం తెలిసిందే. చాలా కాలంగా మాజీ శాసన సభ్యులు, టిపిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి డిసిసి వస్తుందనే ప్రచారం జరుగుతోంది.

అధిష్టానం ఎటూ తేల్చకపోవడంతో పార్టీలో ఆయోమయం ఏర్పడింది. భట్టీ పాద యాత్ర సందర్భంగా జరిగిన రాజకీయ రచ్చ అందరికి తెలిసిందే. అధిష్టానం ఏదో ఒక నిర్ణయం తీసుకుంటే తప్ప పార్టీ మనుగడ గాడిన పడే అవకాశం లేదంటున్నారు.



శ్రీ చైతన్యలో విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-మహబూబాబాద్

పదవతరగతి ఫలితాల్లో మానుకోట శ్రీ చైతన్య విద్యార్థులు విజయదుంబీ మోగించినట్లు ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు. బుధవారం ప్రభుత్వం ప్రకటించిన ఫలితాలలో పాఠశాల చెందిన మొత్తం 89 విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌కు చెందిన బొమ్మకంటే సాయి చైతన్య, కళ్లెం నాగతేజ్ రెడ్డి, వెంకటసాయి, గణేష్‌లు టెన్ బై టెన్ జిపిఏ సాధించినట్లు తెలిపారు. ముగ్గురికి 10 జీపీఏ, 9 మందికి 9.8 జీపీఏ, 10 మందికి 9.7 జీపీఏ ఇద్దరు నైన్ జిపిఏ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మధు విద్యార్థులు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎంచేతన్, జెడ్ఎసి నాగేంద్ర, ఆర్‌పి జయప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ భార్గవి, ఏవో సుధాకర్ పాల్గొన్నారు.

సత్తా చాటిన సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు



నవతెలంగాణ-తొర్రూరు

పదవతరగతి ఫలితాల్లో స్థానిక సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించారు. దివిల శ్రీనిధి 9.5 జీపీఏ సాధించగా పదిమంది విద్యార్థులు 9 జీపీఏకి పైగా సాధించారు. అత్యధిక గ్రేడ్ సాధించిన శ్రీనిధిని సిద్ధార్థ సొసైటీ చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ పుష్పగుచ్ఛం అందించి, మిఠాయి తినిపించి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషి, టార్గెట్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్స్ వల్లే ఉత్తమ ఫలితాలు వచ్చాయని సొసైటీ చైర్మన్ సోమేశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ జయప్రకాష్‌లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, భానుచందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో ప్రైవేటు పాఠశాల హవా

నవతెలంగాణ-గార్ల



10వ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో ప్రైవేట్ పాఠశాలల హవా కొనసాగింది.నాలుగు ప్రయివైట్ పాఠశాలలో మొత్తం 120 మందికిగాను 109 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలో ఉన్న నిర్మల హై స్కూల్‌లో 39 మందికిగాను 35 మంది ఉత్తీర్ణత సాధించగా శ్రీ హర్షిణి 9.8 జిపిఎతో మండల ప్రథమ స్థానంలో నిలిచింది.ఇదే పాఠశాలకు చెందిన సిహెచ్. నివేదిత, టి.శ్రీజలు 9.7 జిపిఎతో మండల ద్వితీయ స్థానంలో, యోగిత 9.5 జిపిఎ సాధించగా పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ శాలెట్,ప్రిన్సిపాల్ సిస్టర్ జైస్‌లు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విశ్వశాంతి విద్యాలయంలో 49 మందికి 47 మంది ఉత్తీర్ణత సాధించగా నాగచైతన్య 9.7 జిపిఎతో మండల ద్వితీయ స్థానంలో నిలవగా కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. సమత స్కూల్‌లో 13 మందికి 10 మంది ఉత్తీర్ణత సాధించగా ఎస్.కె హఫిజ్, బోడ మహేష్‌లు 9.5 జిపిఎసాధించగా కరస్పాండెంట్ జవ్వాజి సరోజిని నారసింహరావులు విద్యార్థులను అభినందించారు. బిఎస్ఎస్ పాఠశాలలో 19 మందికి 17 మంది ఉత్తీర్ణత సాధించగా ఈశ్వర్, కావ్యలు 8.8 జిపిఎ సాధించారు.

పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల్లో పాలకుర్తి ఫస్ట్

నవతెలంగాణ-పాలకుర్తి




పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యారినీ, విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలో గల సిద్ధార్థ విద్యాలయానికి చెందిన పి హిమబిందు పదికి పది జీపీఏ సాధించగా, కార్మెల్ పాఠశాలలో చదివిన గంట సహస్ర 10కి 10 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. 1997లో స్థాపించిన సిద్ధార్థ విద్యాలయం వరుస విజయాలతో ముందంజలో ఉంది. సిద్ధార్థ విద్యాలయం ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్, కరస్పాండెంట్ జక్కుల ఊర్మిళ మాట్లాడుతూ 2004 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాలు అందుకోవడంతోపాటు త్రిబుల్ ఐటీ ప్రవేశాలకు విద్యార్థిని, విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పాఠశాల నుండి విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభ కనబరిచారని, పదవతరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయానికి చెందిన గిరగాని శ్రీశాంత్ 9.8 జిపిఏ సాధించాడని పాఠశాల ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి పాలకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రచ్చ ఆకాంక్ష 9.8 జిపిఏ సాధించి మండలానికి ఆదర్శంగా నిలిచారు. పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి తెలిపారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలతో పాటు గూడూరులోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభను కనబరిచారు.పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, విద్యాశాఖ నోడల్ అధికారి యాకయ్య, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్‌లతో పాటు పలువురు అభినందించారు.

పది ఫలితాలలో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-గార్ల




బుధవారం వెల్లడించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ఎఇవో బి.పూల్ చందు తెలిపిన పరీక్ష ఫలితాల వివరాల ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 232 మంది విద్యార్థులకు గాను 157 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. సీతంపేట జడ్పీఎస్ఎస్‌లో 31 మందికి గాను 14 మంది ఉత్తీర్ణత సాధించగా వాసం సందీప్ అనే విద్యార్థి 9.2 జిపిఎ సాధించి ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు.కొత్త పోచారం పాఠశాలలో 16 మందికిగాను 13మంది పాస్‌కాగ వై.వైష్ణవి 8.5 జిపిఎతో ద్వితీయ స్థానంలో నిలిచారు.బాలికల ఉన్నత పాఠశాలలో 38 మందికి గాను 28 మంది ఉత్తీర్ణత సాధించగా హేమలత అనే విద్యార్థిని 8.5 జిపిఎతో ద్వితీయ స్థానంలో నిలిచారు.గోపాలపురం పాఠశాలలో పది మందికి గాను అయిదుగురు, మద్దివంచ పాఠశాలలో ఇద్దరికీ ఇద్దరు,ముల్కనూరు పాఠశాలలో 30 మందికిగాను 21 మంది,గార్ల బాలుర పాఠశాలలో 18 మందికి గాను 12 మంది,పుల్లూరు పాఠశాలలో 13 మందికి గాను 9 మంది ఉత్తీర్ణత సాధించగా కె.సంకీర్తన 8.2 జిపిఎ సాధించారు. కాగ పెద్ద కిష్టాపురం పాఠశాలలో పది మంది విద్యార్థులు ఉండగా ఒక్కరూ కూడా ఉత్తీర్ణత సాధించక పోవడం గమనార్హం.

ఆశ్రమ, కస్తూర్బా విద్యార్థుల ప్రతిభ

మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 42 మందికి గాను 36 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో జి.నవ్య శ్రీ 8.5 జిపిఎతో మండల ద్వితీయ స్థానంలో సాధించగా గాంధీ శ్రీ 8.3 జిపిఎతో, త్రిపుర, నిహారిక అనే విద్యార్థులు 7.7 జిపిఎ సాధించారు. వీరిని పాఠశాల హెచ్‌యం డి. కోటేశ్వరి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. కస్తూర్బా పాఠశాలలో 20 మందికి గాను 15 మంది ఉత్తీర్ణత సాధించగా కళ్యాణి, సంధ్య అనే విద్యార్థులు 8.5 జిపిఎతో ద్వితీయ స్థానంలో నిలిచారు.

పేపర్ ధరకు కొన్నప్పుడు పేపర్ ధరకే అమ్మాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో చికెన్ వ్యాపారులు లైవ్ బర్డ్స్ పేపర్ ధరకు కొన్నప్పుడు చికెన్ కూడా పేపర్ ధరకే విక్రయించాలని వినియోగదారులు అంటున్నారు. మండలంలోని పసర గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చికెన్ విక్రయదారులు లైవ్ బర్డ్స్ ను పేపర్ ధరకే కొంటూ చికెన్ విక్రయాలు మాత్రం ఇష్టారాజ్యంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ములుగు జంగాలపల్లి గోవిందరావుపేట గ్రామాల్లో చికెన్ వ్యాపారులు పేపర్ ధరకే విక్రయిస్తుంటే పసరలో మాత్రం పేపర్ ధర కంటే 50 నుండి 60 రూపాయలు అదనంగా కిలోకు చికెన్ విక్రయిస్తూ వినియోగదారుల జేబుకు చిల్లు పెడుతున్నారు. గత మూడు నెలల ధరలను బేరీజు వేసుకుంటే లైవ్ బర్డ్స్ కిలో 120 రూపాయలు మొదలుకొని 130 రూపాయల



వరకు మధ్యలో నడుస్తోంది. అదేవిధంగా చికెన్ 180 రూపాయల నుండి మొదలుకొని కిలో 210 వరకు కొనసాగింది. కానీ పసర గ్రామంలో మాత్రం 240 నుండి 260 రూపాయలకు విక్రయిస్తూ అక్రమార్జన సాధిస్తున్నారు. ఇదేమిటని అడిగిన వినియోగదారులను తిడుతూ బెదిరిస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయింది. చర్యలు తీసుకుపోవడం పై మతలబ్ ఏంటి అనేది వినియోగదారులు అర్థం చేసుకోవాలి. ఎందుకు పట్టించుకోవడం లేదు అనేది వినియోగదారులకు అర్థం కావడం లేదు. ప్రతి ఆదివారం మంగళవారం సుమారు 12 నుండి 15 క్వింటాళ్ల చికెన్ విక్రయాలు కొనసాగుతున్నాయని వినియోగదారులు తెలుపుతున్నారు. అంటే సుమారు 75 వేల రూపాయల అదనపు అక్రమ అర్జన జరుగుతోందని అంటున్నారు. సాధారణ దినాలలో మూడు నుండి ఐదు గంటల చికెన్ విక్రయాలు కొనసాగుతున్నాయి. పేపరు ధరకు లైవ్ బర్డ్స్ కొన్నప్పుడు పేపర్ ధరకే చికెన్ విగ్రహాలను కొనసాగించాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

సంక్షిప్త వార్తలు............



పేదింటి పెళ్లికి బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ రూ.5116 పెళ్లి కానుక

నవతెలంగాణ-గోవిందరావుపేట

పేదింటి పెళ్లికి బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొబ్బ విజయ్ రెడ్డి 5116 రూపాయలను పెళ్లి కానుకగా అందించారు. బుధవారం మండలంలోని దుంపల్లిగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబం అయిన నల్ల వెంకన్న అరుణ దంపతుల కూతురు వివాహానికి సర్పంచ్ భూక్య వాణి రాజు లు బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ విరాళాన్ని దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బూఖ్య వాణి రాజులు మాట్లాడుతూ ఫిబ్రవరి 16వ తేదీన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల స్కూల్ డే కార్యక్రమానికి బొబ్బా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయ్ రెడ్డి వచ్చిన క్రమంలో నల్ల వెంకన్న అరుణ దంపతులు తమ కూతురు పెళ్లి ఉందని ఆర్థిక సహాయం అందించాలని కోరగా స్పందించిన విజయ రెడ్డి 5116 రూపాయలను సర్పంచ్ వాణి రాజులకు పంపించారు. నేడు అట్టి నగదు ప్రజా వైద్యుడు బొబ్బ మధుసూదన్ రెడ్డితో కలిసి అందజేసినట్లు తెలిపారు. పెళ్ళికానుక అందజేసిన బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొబ్బ విజయ రెడ్డికి వెంకన్న అరుణలు కృతజ్ఞతలు తెలిపారు.



ఏజెన్సీలో బాధిత కుటుంబాలకు శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ - తాడ్వాయి

మండలంలోని దట్టమైన అడవి ప్రాంతంలో ఉన్న లింగాల ఏజెన్సీలో గతంలో పిడుగుపాటుకు పశువులు మతి చెందిన చాపల సుధాకర్, చాపల కాంతారావు, పూసం నారాయణ, పూనెం రామయ్య అనే నాలుగు ఆదివాసి కుటుంబాలకు బుధవారం మంగపేట మండలంకు చెందిన శ్రీరామ కష్ణ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు బాడిషా నాగ రమేష్ వారి కుటుంబాన్ని ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఇటీవల బిఆర్ఎస్ సీనియర్ నేత జోగు వెంకటయ్య మతి చెందగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఆపదలో ఉన్నవారు సమాచారం అందిస్తే ఆదుకోవడం ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని లింగాల ఏజెన్సీ ఆదివాసి ప్రజలు హర్షించారు, కొనియాడారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బాడీషా నాగ రమేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో లింగాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, పెండకట్ల కష్ణ ,ఏజెన్సీ ఆదివాసులు, శ్రీరామ కష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు, బాడీశ నవీన్, బాడిశ ఆదినారాయణ, ఇందారపు రమేష్, బోడ ప్రవీణ్, కర్రీ వెంకట్(డీ జే), జాన పట్ల జయరాజ్, గ్రామ పెద్దలు, ఆదివాసి సంఘాల మహిళా నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు రాజుపై దాడి అమానుషం

సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లా, మొగుళ్లపల్లి మండలంలో ఆంధ్రప్రభ, దినపత్రికలో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ అయిన రాజుపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడం అమానుషమని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్ గౌడ్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు నిజాలను నిర్భయంగా రాస్తూ పాత్రికేయ రంగంలో తనదైన ముద్ర వేసుకున్న రాజు పైన గిట్టని వ్యక్తులు దాడి చేసి గాయపరచడం పత్రికా స్వేచ్ఛకు తీరని కలంకమన్నారు .వారి మీద దాడి చేసిన వారిని, కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులకు పూర్తి రక్షణ కల్పించాల్సిన, బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు.

13న ఓపెన్ ఇంటర్ ఎకనామిక్స్ పరీక్ష

నవతెలంగాణ-గణపురం

ఇటీవల జరిగిన ఓపెన్ ఇంటర్ వార్షిక పరీక్షల్లో భాగంగా తెలుగు మీడియం బదులుగా ఇంగ్లీష్ మీడియం పరీక్ష ప్రశ్నాపత్రం అందించడంతో పరీక్షకు హాజరైన విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో పరీక్ష కేంద్రం నిర్వాహకులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఇంగ్లీష్ మీడియం ప్రశ్నాపత్రం రావడంతో సాంకేతిక తప్పిదంగా భావించి అ పరీక్షలను ఓపెన్ ఇంటర్ బోర్డు రద్దు చేసింది. తిరిగి ఇంటర్మీడియట్ ఎకనామిక్స్ తెలుగు మీడియం కోడ్ నెంబర్ 318 పరీక్షను మే13 శనివారం రోజు నిర్వహించనున్నట్లు మండల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పసునూటి రవి తెలిపారు. గతంలో పరీక్షలకు హాజరై ఉన్నవారు తప్పనిసరిగా మరోసారి పరీక్షకు హాజరు కావాలని వారు సూచించారు.

వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ - మహదేవపూర్

మహాదేవ్‌పూర్ మండల కేంద్రం బీజేపీ అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ మేనఅల్లుడు అరవింద్ రవళిలకు ఇటీవల వివాహం కాగా మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి,బీజేపీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి బుధవారం వధూవరులను ఆశీర్వదించారు. బెగులూరు గ్రామంలో నూతన వధూవరులన్నుఆశీర్వదించి అనంతరంఇటీవల చనిపోయిన మాజీ సర్పంచిఆకుల నారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. మండల ఇంచార్జ్ ఉడుముల విజయ రెడ్డి,కార్యదర్శిలు మంతని రాజేందర్ సూరం మహేష్ రెడ్డి బొల్లం కిషన్ మండల ఉపాధ్యక్షుడు ఆన్ కారి రాజేందర్ బూత్ అధ్యక్షుడు దిగువ నిరంజన్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రామిశెట్టి మనోజ్ సన్నారే శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు

చల్లా ఆశీర్వాదం

మండలంలోని బెగుళూరు గ్రామానికి చెందిన దందరి సుగుణ-శంకర్ కుమారుడు మహేష్-లక్ష్మి వివాహం బుధవారం జరిగింది. నూతన వధూవరులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి ఆశీర్వదించారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

నర్సరీలో మొక్కలను బతికించాలి : ఏపీఓ గరి హరీష్

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా పెంచుతున్న మొక్కలకు ఉదయం సాయంత్రం నీటిని పట్టి బతికించాలని ఉపాది ఏపీవో గిరి హరీష్ సూచించారు. బుధవారం మండలంలోని తాడిచర్లలో ఫిష్ బ్రీడింగ్ పనులను సందర్శించి కూలీలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు అలాగే ఎడ్లపల్లి, కొయ్యూరు, రుద్రారం గ్రామాల్లో నర్సరీలను సందర్శించి ఎండ తీవ్రత ఎక్కువ ఉండటం వలన వన సేవకులకు నర్సరీలోని మొక్కలకు ఉదయం సాయంత్రం వాటరింగ్ చేయాలని ఆదేశించారు. ఎత్తుగా ఉన్న మొక్కల్ని షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్స్ పంతగాని రాజేందర్, మాచర్ల రవిశంకర్, మెడగాని రాజయ్య పాల్గొన్నారు.

అధికారులతో డిప్యూటీ జెడ్పీ సీఈఓ సమీక్ష

నవతెలంగాణ - మహదేవపూర్



మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో బుధవారం మండల స్థాయి అధికారులతో స్వచ్ఛ సర్వేక్షన్ ఎస్ ఎస్ జి- 23, సీఎం కప్, వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు, గొర్రెల పంపిణీ పథకము, ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్, మల్టీ లెవెల్ అవెన్యూ ప్లాంటేషన్ సంబంధించి సంబంధిత అధికారులతో మండల ప్రత్యేక అధికారి జెడ్పీ డిప్యూటీ సీఈవో సమీక్ష నిర్వహించారు. ఇట్టి సమీక్ష సమావేశంలో మండల అధ్యక్షురాలు రాణి బాయి , ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, మండల పంచాయతీ అధికారి ప్రసాద్ , అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రభావతి, ఉపాధి హామీ ఏపీవో రమేష్, ఐకెపి ఎపిఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐఎంకు పులుగుజ్జు వెంకన్నకు సంబంధం లేదు

నవతెలంగాణ-గోవిందరావుపేట



సిపిఐఎం పార్టీకి పులిగుజ్జు వెంకన్నకు ఎలాంటి సంబంధం లేదని సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండల సిపియం మండల కమిటీ సమావేశం మండలంలోని పసర సిపిఐఎం కార్యాలయంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆగిరెడ్డి హాజరై మాట్లాడారు.గతంలో సిపిఎం లో పనిచేసిన పులిగుజ్జు వెంకన్నకు సిపిఎం పార్టీ మండల కమిటీకి ఎలాంటి సంబంధం లేదు అని గత రెండు సంవత్సరాల క్రితం నుండి వెంకన్న పార్టీ క్రమశిక్షణ రహిత్యంగా వ్యవరించడం కారణంగా పార్టీ అనేక మార్లు మందలిం చిందన్నారు. అయినా వెంకన్న తన అలవాటు మార్చుకోలేదు సరి కదా! విచ్చలవిడిగా వ్యవ హరించడం జరిగిందన్నారు. గత రెండు సంవత్సరాల నుండి అతను పార్టీ సభ్యత్వం పునరు ద్ధరణ చేసుకోలేదు. అందుకని పార్టీ అతన్ని దూరం గా ఉంచింది.కనుక పులుగుజ్జు వెంకన్నకు సిపిఎం కి ఎలాంటి సంబంధం లేదని ఆయన అన్నారులి ఈ సమావేశంలో అంబాల పోషాలు,పోద్దిల చిట్టిబాబు, గొంది రాజేష్, అంబాల మురళి, ఐలయ్య, గుండు రామస్వామి, సదానందం, క్యాతం సూర్యనారాయణ, సామ చంద్ర రెడ్డి,సప్పిడి ఆదిరెడ్డి లు పాల్గొన్నారు.



కేటీపీపిలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-గణపురం

మండలం లోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ఇంజనీర్ ముస్కాల సీతః సిద్దయ్య ముఖ్యఅతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 300 మంది ఉద్యోగులు కార్మికులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో, విజిలెన్స్ %డ% సెక్యూరిటీ ఆఫీసర్ మరియు ఇంజనీరింగ్ అసోసియేషన్, నాయకులు మాకుల సంతోష్, చీకటి నరేష్, కందికొప్పుల రాజ్ కుమార్, జెరిపోతుల నర్సయ్య యూనియన్ జెన్ కో అధ్యక్షులు ఎలకంటి రగోత్తం, లింగంపల్లి రాజేశ్వరరావు, తోట మల్లిక్, వంగ సతీష్, కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

పరిసరాల పరిశుభ్రత పాటించండి : సర్పంచ్

నవతెలంగాణ - మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో గ్రామ పరిశుభ్రతపై పరివర్తన ఉద్యమంలో భాగంగా బుధవారం ఏడో రోజు తెనుగు వాడ జాడి గట్టయ్య ఇంటి నుండి గొల్ల వాడ మీదుగా తుపాకీ రామయ్య ఇంటి వరకు డ్రైనేజీలో పేరుకుపోయిన మట్టి వ్యర్థాలు, చెత్తా చెదారం,పిచ్చిమొక్కలు తొలగించడం జరిగింది. వ్యక్తిగత శుభ్రత పాటించినట్లు, పరిసరాల పరిశుభ్రత పాటించడం ప్రతి పౌరుడి కర్తవ్యం కావాలని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. వర్షాకాలంలో వచ్చే అనేక వ్యాధులకు అపరిశుభ్రతనే కారణమని, పరిసరాల విజ్ఞానంపై అవగాహన అవసరమని అన్నారు. చెత్త లేని గ్రామం చేయడానికే నని, ఇంటిల్లిపాది కుటుంభం ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రతలో మహిళలు ప్రధాన భూమిక పోషించాలని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, ఇంచార్జ్ గ్రామ కార్యదర్శి సమ్మయ్య,పారిశుధ్య కార్మికులు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బంద్.. ఉక్కపోతతో ఇబ్బందులు

నవతెలంగాణ-చిట్యాల

చిరు వర్షానికి గాలికి విద్యుత్ స్తంభించు కోవడం పరిపాటిగా మారిందని మండల కేంద్ర ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సంద ర్భంగా వ్యాపారస్తులు ప్రజలు మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రంలో విద్యుత్తు వేళా పాల సమయపాలన లేకుండా విద్యుత్ అధికారులు తమ ఇష్టారాజ్యంగా విద్యుత్ నిలిపివేస్తున్నారని ఆరోపించారు. చిరు వర్షానికి గాలికి విద్యుత్ నిలిపివేస్తున్నారని దీంతో పిల్లలు వృద్ధులు వేసవి కాలం కావడంతో ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలో కరెంటు నిరంతరంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని వ్యాపారస్తులు ప్రజలు వేడుకొంటున్నారు.



తప్పుడు ఆరోపణలు చేయడం సరైనది కాదు

మల్లంపల్లి సర్పంచ్ చందా కుమారస్వామి

నవతెలంగాణ - ములుగు

ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కేటీఆర్, సత్యవతి రాథోడ్, జడ్పీ చైర్మన్ జగదీష్ ల స్ఫూర్తితో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేస్తూ జాతీయస్థాయిలో అవార్డును సైతం గెలుచుకొని పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తూ అహర్నిశలు పార్టీ కోసం కష్టపడుతున్న నామీద అవినీతి ఆరోపణలు చేయడం సరైనవి కాదని మల్లంపల్లి సర్పంచ్ చాందా కుమారస్వామి అన్నారు.బుధవారం మల్లంపల్లి లో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశానుసారంగా పార్టీ ఎదుగుదలకు కషి చేస్తున్నానని, ప్రజల్లో నాకు లభిస్తున్న ఆదరణ చూసి కొంతమంది వ్యక్తులు ఓర్వలేక నాపై జడ్పీ చైర్మన్ తో లేనిపోని అబాండాలు చెప్పి నన్ను రాజకీయంగా దెబ్బతీయాలని కుట్రలు పన్నుతున్నారన్నారు.గ్రామంలో బిఆర్ఎస్ కమిటీ ఆదేశానుసారం నిర్ణయం తప్ప నా సొంత నిర్ణయం ఎప్పుడూ తీసుకోలేదని అన్నారు.ఎర్రమట్టి క్వారీలు, ఇసుక అమ్మే వ్యాపారుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు చేయడం సరైనది కాదని అన్నారు. జేడ్పీ చైర్మన్ కి మల్లంపల్లి మండలం కావాలని వేరే మండలం నుంచి ఎంపిటిసి, నలుగురు సర్పంచులను ఒప్పించి మొత్తం ఆరుగురు ఎంపిటిసిలు, 14 మంది సర్పంచులు తీసుకొని వారి లెటర్ ప్యాడ్లు కొట్టించి వారి సంతకాలు పెట్టించుకొని జడ్పీ చైర్మన్‌కి ఇవ్వడం జరిగిందని, నా మీద ఎవరో చెప్పిన మాటలు విని నాపైన చర్య తీసుకోవడం సరైనది కాదన్నారు.నన్ను పార్టీ నుంచి బహిష్కరించిన నేను మాత్రం బిఆర్ఎస్ పార్టీలోనే కార్యకర్తగా పనిచేస్తానన్నారు.నిరాధారణమైనటువంటి ఇలాంటి ఆరోపణలతో వ్యక్తిగత విభేదాలతో పార్టీని ప్రజల్లో పలుచన చేయవద్దని మనవి చేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డు మెంబర్ చిట్టి రెడ్డి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు, మనోహర స్వామి, పెంట ఐలయ్య,మంద కొమ్మలు, నత్తి మొగిలి, తాళ్లపల్లి అంబేద్కర్, కందుగుల సాంబయ్య, బాబు శ్యాంసుందర్ దితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నియంత పాలన నుంచి విముక్తికి సిద్ధం కావాలి : బిజెపి

నవతెలంగాణ - ములుగు



కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చి అవినీతి సామ్రాజ్యాన్ని దేశానికి విస్తరింపజేసేలా నియంత పాలనతో కన్నీళ్లు పెట్టిస్తున్న సీఎం కేసీఆర్ అవినీతి పాలన నుంచి విముక్తికి సిద్ధం కావాలని బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కేశవాపూర్ గ్రామంలో బీజేపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జవహర్ లాల్ మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమర్థవంతమైన పనితీరుతో రాష్ట్రం ఉత్తమ అవార్డులు అందుకుంటే వారిని పర్మినెంట్ చేయకుండా రోడ్లపాలు చేయడం బీఆర్ఎస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. గతంలో ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి వారి మనోభావాలతో ఆడుకున్న కేసీఆర్‌కు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో సర్పంచుల పరిస్థితి దయనీయంగా తయారైందని , టీఎస్పీఎస్సీ లీకేజీ తో నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక వచ్చే విద్యా సంవత్సరం ఆగమయ్యే పరిస్థితిలో ఉన్నా ఇప్పటివరకు డీఎస్సీ వేయకుండా కేసీఆర్ నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయడంతో పాటు వెంటనే డీఎస్సీ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించుకోవాలంటే రాష్ట్రంలో కాషాయ జెండా ఎగిరితేనే సాధ్యమవుతుందని అన్నారు. సమావేశంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కాసార్ల సురేష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ గొల్లపల్లి రవి, కేశవాపూర్ బూత్ అధ్యక్షుడు పైడాకుల మల్లేష్, పచ్చిమట్ల తిరుపతి , జిల్లా కిసాన్ మోర్చా నాయకుడు పెరుక ధర్మయ్య, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ బొబ్బ ఫణీశ్వర్ రెడ్డి,గ్రామ సీనియర్ నాయకులు సిరంగి చొక్కారావు, అలుగం ఓదెలు, సిరంగి పాపన్న, కావటి సుభాష్,తుమ్మల సతీష్,తుమ్మల శంకర్, జవాజి దేవేందర్, ఎలగందుల మొగిలి, సోనా సింగ్, తంగళ్ళపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ ఉద్యోగిపై దాడి అమానుషం

ఏఎన్ఎస్ వ్యావస్థాపక అధ్యక్షులు నరసింహమూర్తి

నవతెలంగాణ-వెంకటాపురం



శాంతి యుతంగా సమ్మెచేస్తున్న ఆదివాసీ పంచాయితీ జూనియర్ కార్యదర్శి పై అధికార పార్టీ నాయకులు రౌడీల్లా దాడి చేయడం అమానుషం అని దాడికి పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపకులు కొరసా నరసింహ మూర్తి డిమాండ్ చేశారు.బుధవారం ఆయన మాట్లాడుతూ..ములుగు లో ఆదివాసీ ఉద్యోగి అయిన వాసం జనార్ధన్ పై బీ ఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని ఖండించారు. అధికార పార్టీ ఆగడాలు రోజు రోజుకి మితి మీరిపోతున్నాయని అన్నారు.వీధి గుండాల్లగా వ్యవహరించిన వారిపైన ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది యావత్తు ఆదివాసీ సమాజం పైన, రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శుల పైన దాడీగా ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. ప్రభుత్వ నోటిఫికేషన్, నెగిటివ్ మార్క్స్ ద్వారా నియమించ బడ్డ ఉద్యోగులను రెగ్యులర్ చేయకుండా ప్రభుత్వం రాజకీయ చదరంగం ఆడుతున్నదని మండి పడ్డారు. నిరంకుశ విధానాలతో వారి చేత వెట్టి చాకిరీ చేపించడం నీతి మాలిని చర్య అని విమర్శించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలియజేశారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కొరకు కల్యాణ లక్ష్మి సంతకాల కొరకు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పాలకులకు ప్రజల ఓట్లు తప్ప వారి పాట్లు పట్టవా అని ప్రశ్నించారు.

ఇంటర్ ఫలితాల్లో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థులకు సీతక్క శుభాకాంక్షాలు

నవతెలంగాణ - ములుగు



ఇంటర్మీడియట్ ద్వితయ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రం లోనే ములుగు జిల్లాను మొదటి స్థానం లో నిలిపిన విద్యార్థిని,విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క బుదవారం శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం వెలువడిన ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో రాష్ట్రం లోనే ములుగు జిల్లా ను మొదటి స్థానం లో నిలిపిన ప్రతి ఒక్క విద్యార్థిని,విద్యార్థులకు శుభా కాంక్షలు తెలుపుతూ ఫెయిల్ అయిన వారు కంగి పోకుండా ధైర్యంగా ఉండాలని వచ్చే సప్లిమెంటరీ లో పాస్ అవ్వాలని అన్నారు.జిల్లా టాపర్ గా నిలిచిన మంగపేట మండలం నర్సింహ సాగర్ గ్రామం గాంధీ నగర్ బాండారి వెంకట నర్సయ్య కూతురు బండారు మారియా కు ఎమ్మెల్యే సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కోఆర్డినేటర్ గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్,జిల్లా నాయకులు చింత నిప్పుల భిక్ష పతి,ఎంపీటీసీ ఈక కష, గందే శ్రీను,మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జు, బొడ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాన్ని ఎస్ఎఫ్ఐ సందర్శన

నవతెలంగాణ - మహదేవపూర్



భూపాలపల్లి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూపా లపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల ఎస్ఎంఎస్ వసతి గృహాన్ని బుధవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో గల వసతి గృహం లో విద్యార్థులు ప్లాస్టిక్ బియ్యం తినలేక అనారోగ్యం పాలవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దే భవనాల్లో ఇరుకు గదుల్లో విద్యార్థులు కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహం ఉన్నటువంటి అద్దె భవనం కూడా సరిగా లేదన్నారు. వెంటనే నూతన భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . లేదంటే సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్, వసతి గృహం కమిటీ సభ్యులు మల్లీశ్వరి మానస సంతోషి రమ్య భవాని అఖిల సుప్రియ తదితరులు పాల్గొన్నారు

జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు బిజెపి పార్టీ అండగా ఉంటుంది: మాజీ ఎంపీ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట 13 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి, చంద్రుపట్ల సునీల్ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను విధుల్లోకి చేరకపోతే తొలగిస్తామని బెదిరింపులకు గురి చేస్తే ఊరికినే ప్రసక్తే లేదని, బిజెపి పార్టీ వారికి అండగా ఉంటుందని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల విషయంలో ఇచ్చిన మాట రాష్ట్ర ప్రభుత్వం తప్పిందన్నారు. మాట నిలబట్టుకోవాలని కోరుతూ గత 13 రోజులుగా నడి ఎండలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నారని గుర్తు చేశారు. వాళ్ల డిమాండ్ పూర్తిగా న్యాయబద్ధమైనవి అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోమని సమ్మె చేస్తున్న జూనియర్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇస్తారా? మరి మాట తప్పిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ఏం చేయాలి? అని ప్రశ్నించారు. గ్రామాలలో వీరికి వల్ల జాతీయస్థాయిలో 12 అవార్డులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మల భాస్కర్ రెడ్డి, చిలువేరి సతీష్, భీమారపు సంపత్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, శ్రీవాణి, మెరుగు సౌజన్య, బొంతల రవి, కోరబోయిన మల్లికార్జున్, బూడిద తిరుపతి, బొడ్డు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మస్టర్ల సాప్ ఎంట్రీ పై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

కాంట్రాక్టు కార్మికుల మస్టర్లు, నామినేషన్ల సాప్ లో ఎంట్రీపై బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏరియా అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అజ్మీర తుకారం డీజీఎం(పర్సనల్) అధ్యక్షత వహించగా, హరిశంకర్ డిజిఎం(ఐటి) అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరిశంకర్ మాట్లాడుతూ... కాంట్రాక్ట్ కార్మికుల యొక్క, నామినేషన్ల యొక్క వివరాలు మాన్యువల్ గా కాకుండా సాప్ లోనే ఎంట్రీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి. ఎల్. ప్రసాద్ ఏ ఎస్ ఓ, డాక్టర్ పద్మజ డివై సీఎం ఓ, శ్యాం ప్రసాద్ సీనియర్ పిఓ, అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.



వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ముదిరాజ్ సంఘము ఆధ్వర్యంలో ప్రతి ఐదేళ్లకు ఒక్కసారి నిర్వహించే పెద్దమ్మ తల్లి బోనాలు అంగరంగావైభవంగా నిర్వహించారు. ముదిరాజ్ మహిళలు నియమ నిష్ఠలతో బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పుల చప్పులతో భారీగా ఊరేగింపుగా వచ్చి పెద్దమ్మతల్లి,పెద్దిరాజులకు సమర్పించారు. కార్యక్రమానికి ముందుగా పోచమ్మతల్లికి బోనాలు సమర్పించారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన వివేక్

పెద్దమ్మతల్లి ఆలయంలో జాతీయ బిజేపీ కార్యవర్గ సభ్యుడు గడ్డం వివేక్,రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డిలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ,ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు సిహెచ్. శివలింగయ్య సొసైటీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకుగాను ఎన్నికల అధికారిగా జిల్లా సహకార శాఖాధికారి రేపల్లె కిరణ్ కుమార్‌ను నియమించారు. ఈ మేరకు ఎన్నికల నిర్వహణకు ఈ రోజు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ జనగామ రెడ్ క్రాస్ సొసైటీలో 347 మంది సభ్యులున్నారని వారందరూ మేనేజింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడానికి అలాగే ఎన్నిక కావడానికి అర్హులని తెలిపారు. తప్పులుంటే సవరించిన ఓటర్ల జాబితా ఈ నెల 12 విడుదల చేస్తారు. రెడ్ క్రాస్ జనగామ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులుగా 15 మంది సభ్యులను ఎన్నుకొనే ఈ ప్రక్రియలో పోటీ చేయాలనుకునే సభ్యులు ఈ నెల 18న తేదీన ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ పత్రాలను 5000 రూపాయల రుసుము చెల్లించి దాఖలు చేయాలని తెలిపారు. నామినేషన్ రుసుము తిరిగి ఇవ్వబడదు. 19న తేదీన స్క్రూటినీ చేసిన అనంతరం 20న 3 గంటలలోగా ఉపసంహరించుకునే అవకాశం ఉంది. ఉపసంహరణ గడువు తర్వాత 15మంది కంటే ఎక్కువ సభ్యులు పోటీలో ఉన్న ఎడల 25న ఉదయం 10 నుండి 2 గంటల మధ్య పోలింగ్ నిర్వహించి అదే రోజు కౌంటింగ్, ఫలితాలు ప్రకటిస్తారని తెలిపారు. మరుసటి రోజు ఎన్నికైన మేనేజింగ్ కమిటీ సభ్యుల మీటింగ్ నిర్వహించి ఛైర్మెన్, వైస్ ఛైర్మన్, ట్రెజరర్, కార్యదర్శి, స్టేట్ ఎంసి మెంబర్‌ను ఎన్నుకుంటారని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తం వ్యవసాయ మార్కెట్ వద్ద గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ జనగామ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తారని తెలిపారు.

ఎమ్మెల్సీ కడియం కలిసిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని బుధవారం హనుమకొండలోనివారి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా సిరిపురం బిఆర్ఎస్ నాయకులు కలిశారు. అలాగే కొన్ని రోజుల క్రితం గ్రామశాఖ మాజీ అధ్యక్షులుబర్ల మహిపాల్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలోఆపరేషన్ అయి చికిత్స తీసుకోగా అట్టి బిల్లును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇప్పించాలని వారికి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్సీ కడియంను కలిసిన వారిలో లింగాలగణపురం పిఎసిఎస్ డైరెక్టర్ వేముల కృష్ణారెడ్డి, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు బర్ల మహిపాల్, యువ నాయకులు బర్ల ఆంజనేయులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం : సర్పంచ్ లింగన్న గౌడ్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గిరగాని పిచ్చమ్మ కుటుంబానికి సర్పంచ్ చేయూత నందించారు. బుధవారం వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీస్సులతో గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బలగాని శ్రీనివాస్, మొగుళ్ళ వెంకట సోమయ్య పాల్గొన్నారు.

ముసలమ్మ జాతరలో తలనీలాల వేలం పాట



నవతెలంగాణ-కొత్తగూడ

గుంజేడు ముసలమ్మ జాతరలో బుధవారం ఆలయ నిర్వహణ అధికారి బిక్షమాచారి ఆధ్వర్యంలో తలనీలాలు పోగు చేసుకొనుటకు బహిరంగ వేలంపాట, సీల్డ్ టెండర్ నిర్వహించారు. ఈ వేలం పాటలో ముగ్గురు పోటీదారులు పాల్గొనగా గుంటూరుకు చెందిన రాచకొండ కృష్ణ 15 లక్షలతో పాట దక్కించుకున్నారు.గతేడాది 14,50,000 కాగా 50,000 పెరిగిందని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు వెంకట్‌రెడ్డి, బట్టు వెంకన్న, పూజారులు తోలెం చిన్న నరసయ్య, తోలెం వెంకటేశ్వర్లు, తొలెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టుపై నుండి గీతా కార్మికుడు మృతి



నవతెలంగాణ-జనగామ

ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి జారి పడి గురువారం షామీర్‌పేట గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు మార్క సిద్దులు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ మండలం షామీర్‌పేట గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు మార్క సిద్ధులు రోజువారి వృత్తిలో భాగంగా సర్వల నరసింగ రాజు బాయి దగ్గర తాడిచెట్టు ఎక్కికల్లు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన కల్లుగీత కార్మికుని కుటుంబాన్ని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బుడద గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుని కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్‌గ్రేషియా నెల రోజులలోపే ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి మార్క ఉపేందర్, ఎంపీపీ మేకల కళింగ రాజు, టిసిఎస్ ఉపాధ్యక్షులు మార్క సత్యనారాయణ కార్యదర్శి బైరగోని వెంకటేష్, బండిగారి శివరాజు మార్క శివకుమార్ అంబాల వీరయ్య, మార్క రఘు, సాదం శ్రీనివాస్, మేకల రామకృష్ణ, గనిపాక మహేందర్, సర్వల నర్సింగారాజు, బానక బిక్షపతి, మార్క మహేష్, మార్క ఉదయ్, బైరగోని శివశంకర్, తదితరులు ఉన్నారు.

పదవ తరగతి ఉత్తీర్ణత 42.63 శాతం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణత 42.63 శాతం పొందినట్లు మండల విద్యాశాఖ అధికారి పూల్‌చంద్ తెలిపారు. మండలంలోని జెడ్పీఎస్ఎస్ బయ్యారం బాలురు 43 మందికి 17 మంది పాస్‌తో 39 శాతం, జడ్పీఎస్ఎస్ బయ్యారం బాలికలు 19 విద్యార్థినులకు 15 మంది పాస్‌తో 79 శాతం, జడ్పీఎస్ఎస్ వెంకట్రాంపురం 8 మందికి 3 పాస్‌తో 37 శాతం, జడ్పీఎస్ఎస్ జీకే పేట 40 మందికి 13 మంది పాసై 32 శాతం, జెడ్పీఎస్ఎస్ ఉప్పలపాడు 16 మందికి 5 పాసై 31 శాతం, ఏహెచ్ఎస్ ఇస్సలాపురం 21 మందికి 7 పాసై 19 శాతం, కేజీబీవీ బయ్యారం 43 మందికి 21 మంది పాసై 49 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండలంలోని మొత్తం ప్రభుత్వ పాఠశాలలో 190 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 81 మంది విద్యార్థులు పాసై 42.63 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

ఎస్ఎస్‌సీలో 91శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-నెల్లికుదురు

పదోతరగతి ఫలితాల్లో మండలం 91 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు డీఈవో గుగులోతు రాము తెలిపారు. మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 9 ప్రభుత్వ పాఠశాలల్లో 377 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా 349 మంది ఉత్తీర్ణత సాధించినట్లు 27 మంది ఫెయిల్ అయ్యారని తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలు 92 శాతం సాధించినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ చిన్నముప్పారం 100 శాతం, ఆలేరు పాఠశాలలో 95శాతం, జడ్పీఎస్ఎస్ నెల్లికుదురు 90శాతం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెల్లికుదురు90శాతం, నేచరాజుపల్లి ఉన్నత పాఠశాల 83%జడ్పిహెచ్ఎస్ రాజుల కొత్తపల్లి 89% కేజీబీవీ 82% మోడల్ స్కూల్ 95% మునగలవీడు 95% ఉత్తీర్ణత సాధించినట్లుగా తెలిపారు. కాగా మండలంలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలకు చెందిన సిహెచ్ సాత్విక 10/10 గ్రేడ్‌ను సాధించిందని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించినందుకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.

మండల టాపర్‌గా శివానీ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పదవ తరగతి ఫలితాలలో గుర్తురు మోడల్ స్కూల్ విద్యార్థిని పోతుగంటి శివాని అత్యధికంగా 9.8 సాధించి తొర్రూర్ మండలంలో అత్యధిక మార్కులుసాధించినట్లు గుర్తురు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. గుర్తుర్ మోడల్ స్కూల్లో 96 మందికి 92 మంది విద్యార్థులు పాస్ అయినట్లు తెలిపారు. ఇద్దరు విద్యార్థులు 9.5, 11 మంది 9 జిపిఏ, 42 మంది 8.9 వచ్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

మండల టాపర్‌గా జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థినీ

నవతెలంగాణ-గూడూరు

తరగతి పరీక్ష ఫలితాలలో గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్న జ్యోతిరావు పూలే గాంధీ పాఠశాల విద్యార్థిని ధరావత్ చందన 9.7తో మండల టాపర్‌గా నిలిచారు. ప్రైవేట్ పాఠశాలలో అరవింద పాఠశాల విద్యార్థినీలు ఎం.రక్షిత, సిహెచ్.అఖిల్, కె.రాజు విద్యార్థిలకు 9.8తో ప్రథమ స్థానంలో నిలిచారు. ఏలూరు మండలంలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో 506 మంది విద్యార్థి విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 386 మంది విద్యార్థులు పాస్ కాగా 120మంది విద్యార్థులు ఫేయిలయ్యారు. గూడూరు జడ్పిటిఎస్ బాలికల పాఠశాలలో 28 మంది విద్యార్థులకు 20 మంది ఉత్తీర్ణత సాధించగా 8 మంది ఫెయిలయ్యారు. జెడ్పిటిఎస్ తీగలవేణి పాఠశాలలో 25 మందికి 14 మంది ఉత్తీర్ణత సాధించగా 11 మంది ఫెయిలయ్యారు. జెడ్పిపిఎస్ అయోధ్యపురం పాఠశాలలో 38 మంది విద్యార్థులకు 27 మంది విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించగా 11మంది ఫెయిలయ్యారు. గూడూరు జెడ్పిపిఎస్ బాలుర పాఠశాలలో 33 మందికి 9 మంది ఫెయిలయ్యారు. జెడ్పిటిఎస్ పోనుగోడు పాఠశాలలో 38 మందికి 33 మంది ఉత్తీర్ణత 5 విద్యార్థులు ఫెయిల్, జడ్పిటిఎస్ మచ్చర్ల పాఠశాలలో ఐదుగురుకి 2 ఉత్తీర్ణత 3 ఫెయిల్, కేజీబీవీ పాఠశాలలో 40 మందికి 26 ఉత్తీర్ణత 14 ఫెయిల్, గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో 40 మందికి 24 మంది ఉత్తీర్ణత 16వ ఫెయిల్, ట్రైబల్ వెల్ఫేర్ సీతానగరం పాఠశాలలో 52 మందికి 33 మంది ఉత్తీర్ణత 19 మంది ఫెయిల్, ట్రైబల్ వెల్ఫేర్ ఉట్ల మట్టేవాడా పాఠశాలలో 13 మందికి 7 ఉత్తీర్ణత 6 ఫెయిల్, ట్రైబల్ వెల్ఫేర్ బాలుర పాఠశాలలో 5 మందికి 2 ఉత్తీర్ణత 3 ఫెయిల్, ట్రైబల్ వెల్ఫేర్ దామరవెంచ ఆశ్రమ పాఠశాలలో 77 మందికి 68 ఉత్తీర్ణత 9 ఫెయిల్, మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలలో 77 మందికి 72 మంది ఉత్తీర్ణత, 5 ఫెయిల్, అరవిందహైస్కూల్ పాఠశాలల్లో 26 మందికి 25 మంది ఉత్తీర్ణత సాధించారు.

సత్తుపల్లి కో-ఆర్డినేటర్‌గా వడ్లమూడి సురేష్ ఎన్నిక



నవతెలంగాణ-బయ్యారం

కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి సూచనలతో గతంలో ఖమ్మం జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలకు వేసిన కోఆర్డినేటర్‌ల జాబితాను రద్దు చేసి కొత్త జాబితాను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ విడుదల చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, నియోజకవర్గ నాయకులు వడ్లమూడి సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలకు కోఆర్డినేటర్స్ జాబితాను గత నెలలో ఏఐసీసీ నుంచి జాబితాను విడుదల చేయటం జరిగిందని, కేంద్ర మాజీ మంత్రి ఏఐసీసీ సీనియర్ నాకురాలు రేణుకాచౌదరి సూచన మేరకు గతంలో ప్రకటించిన జాబితాను రద్దు చేసి ఏఐసీసీ కొత్త జాబితాను విడుదల చేయటం జరిగిందని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా గతంలో నియమించిన బెల్లం శ్రీనివాసరావు స్థానంలో మండలానికి చెందిన వడ్లమూడి సురేష్‌ను నియమించారని ఆయన తెలిపారు. సురేష్ సేవలను గుర్తించి తమను కో-ఆర్డినేటర్‌లుగా నియమించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ జనరల్ సెక్రెటరీ మాణిక్ రావు ఠాక్రె, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి కృతజ్ఞతలు తెలిపారు.వారి మీద నమ్మకంతో ఏఐసీసీకి తన పేరు సిఫారసు చేసిన రేణుకా చౌదరి నాయకత్వంలో పార్టీ పటిష్టతకు కష్టపడి పని చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గోగినేని సీతారామయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గంగావతి రవి, తీగల వెంకటయ్య, గ్రామ కార్యదర్శి రామ్మూర్తి, వీసం భద్రయ్య, లక్ష్మ, జార సాగర్ పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

స్థానికులు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాటేడు సర్పంచ్ వల్లపు శోభ యాకయ్య తెలిపారు. బుధవారం మండలంలోని మాటేడు గ్రామంలో నోద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నోద ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ ఇజ్జగాని రాంబాబు పర్య వేక్షణలో స్థానికులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. బలహీనంగా ఉన్న వారికి శక్తినిచ్చే ఔషధాలు అందజేశారు. అనంతరం డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పై దృష్టి సారించాలని, ఉరుకుల పరుగుల జీవితంలో ప్రజలు ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోద ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ మహేష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

కార్యకర్తల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని బొమ్మెర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకులు జుట్టబోయిన మధు ప్రమాదవశాత్తు మరణించగా అతని భార్య జిట్టబోయిన అఖిలకు క్రియాశీల సభ్యత్వం ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయలను చెక్కును మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హైదరాబాదులో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న ప్రతీ ఒక్కరికి సీఎం కేసీఆర్ బీమా పాలసీ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలోబత్తిని గోపాల్‌గౌడ్, దార శంకరయ్య, జోగు గోపి, యెన్నపూస యాకయ్య, శివరాత్రి సుధాకర్, శివరాత్రి సోమయ్య, జిట్టబోయిన కొమురెల్లి, శివరాత్రి (కాజీపేట) సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధును అవినీతి బంధుగా మార్చారు : ఎంఎస్ఎఫ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రైతు బంధువును అవినీతి బంధుగా మార్చారని, దళితులను దోపిడీ చేసిన ఎమ్మెల్యేలను కాపాడడమంటే అవినీతి ప్రోత్సహించడమేనని, రాజకీయ జోక్యాలు లేకుండా పారదర్శకంగా దళితులందరికీ దళితుల బందు ఇవ్వాలని ఎమ్మెస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో బుధవారం జనగామ కలెక్టరేట్ కార్యాలయం ముట్టడించి నిరసన చేపట్టారు. దళితుల అభ్యున్నతి కోసం తెచ్చిన పథకం అంటూ దళితులను దగా చేస్తే చూస్తూ ఊరుకోమని దళిత వర్గాలను ఏకం చేసి ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి యుద్ధాన్ని తీవ్రతను చేస్తామని, ఓటు తోటే అవినీతి రాజ్యాన్ని కొలుస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో మన్సురికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు గుర్రం శాంసంగ్, గువ్వల రవి మాదిగ, కుమార్ మాదిగ, చెడిపల్లి యాదగిరి స్వామి మాదిగ, అల్వాల నర్సింగరావు మాదిగ, సందెల రవీందర్ మాదిగ, మచ్చ అబ్బయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కవులకు, రచయితలకు పుట్టినిల్లు పాలకుర్తి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి ప్రాంతంలో అద్భుతమైన సాహిత్యాన్ని సృష్టించిన కవులు రచయితలు ఉన్నారని, వారికి పాలకుర్తి పుట్టినిల్లుగా మారిందని పా కుర్తి ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల ఆలయ ప్రాంగణంలోముదిగొండ విరూపాక్షయ్య రచించిన శ్రీసోమశేఖర శతకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నల్ల నాగిరెడ్డితో కలిసి ఆయన మాట్లా డుతూ వందేళ్ళ క్రితం నాటి శతకాన్ని వెలికితీసి సంపాదకులుగా వ్యవహరించిన డాక్టర్ శంకర మంచి శ్యాంప్రసాద్ కృషి అపూర్వమైనదన్నారు. పాలకుర్తి, బొమ్మెర వల్మిడి క్షేత్రాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్రస్థాయి సాహిత్య సదస్సు నిర్వహించడంలో శ్యాంప్రసాద్ సహకరించాలన్నారు. పాలకుర్తి చైతన్యాన్ని చాటడంలో కవులు, కళాకారులు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరినవీన్, జక్కుల రవీం దర్, విరమనేని వెంకటేశ్వరరావు, మామిండ్ల రమేష్ రాజా, జిలకర వెంకన్న, సాయి సందీప్, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గులాబీ లీడర్ల కుస్తీ...

నవతెలంగాణ-జనగామ

అధికార పార్టీకి చెందిన గులాబీ లీడర్ల మధ్య గొడవ జరిగింది. బుధవారం జిల్లా కేంద్రంలోని బుంగి ఫంక్షన్ హాల్‌లో టిఆర్ఎస్ పార్టీకి చెందిన తరిగొప్పుల జెడ్పిటిసి కుమారుని పెళ్లి ఫంక్షన్‌కు హాజరైన టీఆర్ఎస్ లీడర్లు స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద ఒకరి పై ఒకరు చేయి చేసుకున్నారు. వీరిలో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ భర్త, పిఎసిఎస్ మాజీ చైర్మన్‌తో పాటు మరో జిల్లా స్థాయి గులాబీ లీడర్లు ఉన్నారు. ఒకే పార్టీకి చెందిన నాయకులు కొట్టుకోవడంతో అధికార పార్టీ వర్గంలో తీవ్రచర్చనీయాంశంగా మారింది.

డిపీఈ గైడ్ లైన్స్ లోప భూయిష్టం

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ)

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన డిపి ఈ గైడ్ లైన్స్ లోప భూయిష్టంగా ఉన్నాయని తద్వారా వేతన ఒప్పందం ఆలస్యం అవుతున్నదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య అన్నారు. బుధవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-5 ఇంక్లైన్ లో మొదటి షిఫ్ట్ లో నిర్వహించిన గేట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిపిఈ గైడ్ లైన్స్ తో అధికారులకు, కార్మికులకు మధ్య వేతనాల వ్యత్యాసం వస్తున్నదని అధికారులు లేఖ రాయడం మూలంగా ఇప్పటికే పరిష్కారం కావలసిన వేజ్ బోర్డు ఆలస్యం అవుతున్నదని, తాజాగా అధికారుల సంఘంతో కోల్ ఇండియా చైర్మన్ సమావేశం ఏర్పాటు చేసి వారి వేతనాల గురించి కొన్ని ప్రతిపాదనలు ఒప్పుకున్నందున, కోల్ ఇండియా చైర్మన్ రిటైర్ అవుతున్నందున ఈసారి జరిగే సమావేశంలో వేతన ఒప్పందం పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఇప్పటికే కొన్నిసార్లు కేంద్ర ప్రభుత్వ కాన్ఫరెన్స్ లో కోలిండియా యాజమాన్యం ఒక పూట సమావేశాలు ఏర్పాటు చేస్తూ కాలయాపన చేయడం వల్ల



కార్మికుల్లో అసంతృప్తి పెరుగుతున్నదని, ఇప్పటికైనా పూర్తిస్థాయి సమావేశాలు జరిగితేనే వేతన ఒప్పందం పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. మరోవైపు బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని నిర్వీర్యం చేసే విధంగా కొత్త బొగ్గు గనులను ఇవ్వకుండా వేలం పాటలు వేస్తూ, కోల్ ఇండియా పరిధిలో నడుస్తున్న గనులను కూడా వేలం పాటలు వేస్తూ నిర్వీర్యం చేస్తున్నారని, కార్పొరేట్లకు , విదేశీ పెట్టుబడిదారులకు అనుగుణంగా కార్మిక చట్టాలను మార్చి, చట్టబద్ధతలేని లేబర్ కోడ్స్ ను తయారుచేసి అమలు చేసే ముందుకు ప్రయత్నిస్తున్నారని కార్మికులు కేంద్ర ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకోవాలని అన్నారు. మరోవైపు పార్లమెంటులో బొగ్గు గని కార్మికులకు ఆదాయ పన్ను మార్చే ఉద్దేశం లేదని చెప్పారని, రాష్ట్ర ప్రభుత్వం కూడా తన పరిధిలో ఉన్న సింగరేణిలో కోల్ ఇండియా లో అలవెన్స్ లపై ఆదాయపన్ను రద్దు చేసిన విధంగా ఒప్పందాన్ని అమలు చేయమని ఆదేశించకుండా కార్మికులను ఆర్థికంగా నష్టం చేస్తున్న తీరును కూడా కార్మికులు గమనించాలని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం కాల పరిమితి ముగిసినందున అన్ని యూనియన్లను సమానంగా చూడాలని, అన్ని యూనియన్లతో సేఫ్టీ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలని లేదా అన్ని యూనియన్ల ను పిలవడం ఇష్టం లేకపోతే సమావేశాలు నిర్వహించి కార్మిక సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే అన్ని సంఘాలతో ఏర్పాటు చేసుకున్న మారు పేర్లు, సూటబుల్ జాబ్ ల విషయంపై యాజమాన్యం సర్క్యులర్లు ఇవ్వకుంటే రాష్ట్ర ప్రభుత్వ ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని రేపు ఎన్నికల సమయంలో ఏ ఏ ముఖం పెట్టుకొని కార్మికులను కలుస్తారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నారాయణ, శ్రీనివాస్ బాబు, చంద్రయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు............

పదో తరగతి పరీక్షల్లో కస్తూర్బా గాంధీ విద్యార్థుల ప్రతిభ

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి ని

నవతెలంగాణ - ములుగు

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో ములుగు జిల్లా వ్యాప్తంగా 89 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 9.5 జిపిఏతో అత్యధికంగా కేజీబీవీ కన్నాయిగూడెం విద్యార్థిని డి శైలజ అత్యున్నత జిపిఏ సాధించడం జరిగిందనీ జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి నీ బుదవారం తెలిపారు. జిల్లాలో కేజీబీవీ ములుగు, కన్నాయిగూడెం పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేసినటువంటి ఎస్ఓ లు, ఉపాధ్యాయ బందాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ రమాదేవి అభినందించారు. ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థినులకు అభినందనలు తెలిపారు.



మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ కన్నాయిగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎడం సంజీవ తల్లి ఎడం నీలమ్మ ఇటీవల మతి చెందగా వారి కుటుంబాన్ని బుదవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి పరామర్శించి 25 కేజీల బియ్యం, నగదు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆమె వెంట మండలం మహిళా ప్రచార కార్యదర్శి ఈసం సరిత, వాగొడ్డుగూడెం మహిళా అధ్యక్షురాలు కొమరం సుశీల, కొరస వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు బొగ్గుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొరసా నరసింహారావు, చౌలం రాంబాబు, చౌలం వీరస్వామి, నల్లబోయిన నరేందర్ పాల్గొన్నారు



పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా హాస్పిటల్ లో పనిచేస్తున్న జి రఘు జన్మదిన సందర్భంగా బుధవారం భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ మెడికల్ విభాగం ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగుల విషయంలో అట్లాగే, చిరు ఉద్యోగుల పట్లా ఇప్పటిలాగె సేవ భావం ఉండాలని వారికి ఆదేవుడు ఆయురారోగ్యాలు సిరి సంపాదలతో ఇల్లాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరారు.అదేవిధంగా ములుగు, ఏటూరునాగారం, వెంకటాపురం భూపాలపల్లి, హాస్పిటల్ లో కూడ రోగులకు పండ్ల పంపిన చేశారు. వారికీ పెద్దలు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ గోపాల్, డాక్టర్ జేడీతిరుపతి, డాక్టర్ సురేష్ ల ఆశీస్సులు ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గాదె రమేష్, ఎండి ఫజల్, నర్సింగం, షాలిని, నారాయణసింగ్, సురేష్ రవి, కుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఉరేసుకొని రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-రేగొండ

అప్పుల బాధ తాళలేక ఉరేసుకుని రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘ టన మండలంలోని తిరుమలగిరి లో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యుల కథల మేరకు వివరాలు తిరుమలగిరి గ్రామా నికి చెందిన సుంకరి రాజు 37 సంవత్సరాలు తనకున్న వ్యవసాయ భూమిలో మిర్చి, పత్తి సాగు చేస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. క్రమం లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి పంట నష్టం వాటిల్ల డంతో తీసుకువచ్చిన అప్పులు పెరిగిపోవడంతో ఎలా తీర్చాలని మనస్థాపానికి గురై మంగళవారం రాత్రి కుటుంబ సభ్యుల ముందే ఇంట్లోకి వెళ్లి తలుపులు పెట్టుకొని చీరతో ఉరేసుకున్నారు. దీంతో తన భార్య భాగ్య గమనించి కేకలు వేస్తూ తలుపులు తీయడంతో అప్పటికే రాజు మతి చెంది ఉన్నాడు. కాగా మతునికి భార్య భాగ్య ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు, భాగ్య ఫిర్యాదు మేరకు రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నాడు.

అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా బయట పెట్టాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్

బట్టు విజయ్ కుమార్

కలెక్టరేట్ ముందు ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి

దళిత బందులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా బయటపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకష్ణ మాదిగ ఆదేశం మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ... దళిత బంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను బర్తరఫ్ చేయాలని కోరుతూ గత కొన్ని రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగించడం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో రిలే నిరాహార దీక్షలు ముగించి అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. దళిత పథకంలో లబ్దిదారులను ప్రలోభాలు పెట్టి రెండు నుంచి మూడు లక్షల రూపాయలకు అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా ఉన్నదని మీడియాతో చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఆ



ఎమ్మెల్యేల మీద ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణలో అవినీతి లేని పాలనను అందిస్తామని కన్న కొడుకు తప్పు చేసిన సహించేది లేదని మాట్లాడిన కేసీఆర్ మీ ఎమ్మెల్యేలు దళితుల దగ్గర రెండు నుండి మూడు లక్షలు లంచం తీసుకుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సమస్య పైన హైకోర్టు ఇంకా స్పందించకపోవడం మానవ హక్కుల కమిషన్ కూడా స్పందించకపోవడం బాధాకర మన్నారు. తక్షణమే అవినీతికి సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టరేట్ తెలంగాణ చీఫ్ సెక్రటరీ కి పంపించాల్సిందిగా డిమాండ్ చేశారు. అవినీతిపరుల చిట్టా బయట పెట్టకపోతే ఇందులో అందరూ భాగస్వాములుగా పరిగణించాల్సి వస్తుందని అన్నారు. అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేల్ని టిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని రాజకీయంగా వారికి అవకాశం ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయ ఏవో మహేష్ బాబుకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బెల్లంపల్లి సురేష్, దోర్నాల భరత్, రవితేజ, చింతకుంట్ల కుమార్, కొలువురు శ్రీకాంత్, అంబాల వెంకటేష్, పూర్ణచందర్, గణపతి ,చకినారపు రాజు, బెల్లంపల్లి ప్రవీణ్, శ్రీకాంత్ ,రాజకుమార్, అనిల్ ,లడ్డు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఆదివాసి నాయక్‌పోడ్ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్ది రామచందర్ వర్ధంతి

నవతెలంగాణ - ములుగు

ఆదివాసి నాయకుడు సేవా సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో బుదవారం ఆదివాసీ నాయకుడు వ్యవస్థాపక అధ్యక్షులు మద్ది రామచందర్ వర్ధంతి సందర్భంగా గట్టమ్మ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకపొడు ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ మాట్లాడుతూ ఆదివాసీ నాయకుడుల అందరిని ఏకం చేసి ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘాన్ని మద్ది రామచంద్ర స్థాపించారాని అన్నారు. అలాగే ఆదివాసి నాయకుడు సంస్కృతి సంప్రదాయాలను ఊరూరు ప్రచారం చేసి ఆదివాసుల యొక్క సంస్కృతులను ఆదివాసి జాతులకు తెలియపరచాడని అన్నారు.మద్ది రామచందర్ అశేష కషిని తన జీవితాన్ని జాతికి అంకితం చేసినందుకు ఆదివాసి నాయకులు అతనికి శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తుందని అన్నారు. మద్ది రామచందర్ ఆశయాలు జాతికి అందించిన ఆలోచన విధానాలను కొనసాగిస్తామని అన్నారు. ఆదివాసీలు అనగా సమాజానికి నాగరికత తెలియపరిచినరని అర్థం సమాజానికి నాగరికత నేర్పిన ఆదివాసీ నాయకుడు జాతి ఈరోజు వెనుకబాటుకు గురైందని అన్నారు. మా సంస్కృతిని సంప్రదాయాలను కాపాడుకోవడానికి మాకంటూ ఒక వేదిక ఏర్పాటు చేసిన మద్ది రామచందర్ కి ఆదివాసి నాయక పోడు సేవ సంఘం రుణపడి ఉంటుందని అన్నారు. మద్ది రాంచందర్ ఆశయాలను కొనసాగిస్తూ జాతి అభివద్ధి దిశలో పయనిస్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో ములుగు గట్టమ్మ ప్రధాన పూజారి కొత్త సదయ్య, ఆకుల రాజు, అరిగెల పూర్ణచందర్, చిర్ర కష్ణ, అచ్చ లక్ష్మణ్, అరిగేన శంకర్, మోట్లపల్లి వినోద్, కొత్త మంజుల తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాల్లో బ్రాహ్మణి హైస్కూల్ అగ్రస్థానం

పాఠశాల ప్రిన్సిపాల్ కర్ర రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లా పరిధిలో ని ఇంచేర్ల గ్రామంలో ఉన్నటువంటి బ్రాహ్మణి స్కూల్ బుధవారం రోజున ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో జిల్లాలో నే మొదటి స్థానం లో నిలిచిందని ప్రిన్సిపల్ కర్ర రాజేందర్ రెడ్డి తెలిపారు.బ్రాహ్మణి పాఠశాల నుండి గుండబోయిన అశ్విత 10/10 గ్రేడింగ్ సాధించిందని, 9.7 ఇద్దరికీ, 9.5 ఒకరికి,9.3 నలుగురికి,9.2 నలుగురికి ,9.0 ఇద్దరికీ, మొత్తం 31 మందిలో 14 మంది 9.0 పైన గ్రేడింగ్ సాధించి ములుగు జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించిందని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో నే కాకుండా పాఠశాలలో కార్పొరేట్ విద్యాసంస్థలకు పోటీగా ఐఐటీ,నీట్, అబాకస్ బోధిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ పొందేలా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మండల టాపర్‌గా గునిగంటి సిరివల్లి

నవతెలంగాణ-టేకుమట్ల

బుధవారం రాష్ట్రవ్యాప్తంగా వెలువడిన 2023 విద్యా సంవత్సరం గాను పదవ తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని గునిగంటి సిరివల్లి 9.5 జిపిఏతో మండల్ టాపర్ గా వచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి తెలిపారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొత్తం 150 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 145 మంది ఉత్తీర్ణత పొంది 96 శాతం రిజల్ట్ సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో భాగస్వాములైన ఉపాధ్యాయ బందానికి, తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై దాడి సిగ్గుచేటు

బిజెపి జిల్లా అధ్యక్షులు

చింతలపూడి భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ- ములుగు

తమ సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై బిఆర్ఎస్ నాయకులు మంగళవారం దాడి చేయడం సిగ్గుచేటు అని బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు.ములుగులో జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై బిఆర్ఎస్ గుండాల దాడికి నిరసనగా బుధవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన 13 వ రోజు ధర్నాలో బిజెపి నాయకులు పాల్గొని వారికీ సంఘీభావం తెలిపారు. అనంతరం జిల్లా బిజెపి కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో బీజేపీ జిల్లా జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత 13 రోజులనుండి శాంతియుతంగా నిరసన చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై నిన్న బిఆర్ఎస్ గుండాలు జూనియర్ పంచాయితీ కార్యదర్శులపై దాడీ చేయటం సిగ్గుచేటు అని అన్నారు. అధికారం ఉంది కదా




అని వారి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే ఊరుకునేది లేదని అన్నారు. వారి అధికారం ఇంకా 5నెలలే అని ప్రజలు వారికీ బుద్ధి చెప్పే సమయం వచ్చిందని అన్నారు. నిన్న దాడి చేసిన వారిపై హత్యయత్నం కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వారి వెన్నంటి ఉంటామని అన్నారు.ఇప్పటికయిన వారి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారీ, మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్, భూక్య జవహర్ లాల్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, సీనియర్ నాయకులు అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, సిధార్థ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాలను డిప్యూటీ జెడ్పీ సీఈఓ సందర్శన

నవతెలంగాణ మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలో మహాదేవపూర్, సూరారం బెగుళూరువరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం డిప్యూటీ జెడ్పీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి రఘువరన్ సందర్శించారు. రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట సహకార బ్యాంకు చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, సీఓ రాజబాబు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక


10 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
గురువారం 11 మే 2023

ఎస్ఐ కృష్ణ ప్రసాద్‌కు అంత్రిక్ సురక్ష సేవా పథకం



నవతెలంగాణ-చిట్యాల

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రకటించిన అవార్డులను హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో హోం మంత్రి మహమ్మద్ అలీ, డిజిపి అంజనీ కుమార్ చేతుల మీదుగా బుధవారం అందజేశారు. చిట్యాల ఎస్ఐ కృష్ణ ప్రసాద్ అంత్రిక్ సురక్ష సేవా పథకం కింద ఎంపిక కాగా మంత్రి మహమ్మద్ అలీ, బిజెపి అంజన్ కుమార్, పోలీసు ఉన్నతాధికారుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అవార్డుకు ఎంపికకు కృషి చేసిన ఎస్పీ, డిఎస్‌పి, ఉన్నతాధికారులకు ఎస్సై కృష్ణ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.



బీఆర్ఎస్ నాయకుల దాడి అమానుషం

- కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

పంచాయితీ కార్యదర్శి లపై బీఆర్ఎస్ నాయకుల దాడి అమానుషమని,నిన్న ములుగు జిల్లా కేంద్రములో పంచాయితీ కార్యదర్శిలపై బిఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క పిలుపు నిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో పంచాయితీ కార్యదర్శిలకు నిరసన దీక్షకు సీతక్క మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రశ్నించే గొంతును నొక్కడమే బీఆర్ఎస్ పని అని, అవార్డులు మీకు దెబ్బలు మకా అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన అవార్డుల వెనుక పంచాయితీ కార్యదర్శిల శ్రమ లేదా అని ప్రశ్నించారు. ఈ సంఘటన పై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్పందించి బీఆర్ఎస్ నాయకుల దాడిని సుమోటోగా స్వీకరించి వారి పై కేసులు నమోదు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం మన హక్కు అని,అసెంబ్లీ సాక్షిగా కెసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేయాలన్నారు. లేదంటే ప్రజలే బుద్ధి చెపుతారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ కార్యదర్శి లు చేస్తున్న నిరువదిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, చింత నిప్పుల భిక్ష పతి,పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆజ్జు, శంకర్ మేస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో...

భూపాలపల్లికి 5, ములుగుకు 8వ స్థానం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాష్ట్రంలోనే 5వ స్థానంలో, ములుగు జిల్లా 8వ స్థానంలో నిలిచాయి. మహబూబాబాద్ జిల్లా 22వ స్థానంలో నిలిచింది. హన్మకొండ, వరంగల్ జిల్లాలు 11, 16వ స్థానాలకే పరిమితమయ్యాయి. ఎడ్యుకేషన్ హబ్‌గా పేర్కొంటున్నా హన్మకొండ జిల్లా పదో తరగతి ఫలితాల్లో 11వ స్థానానికి పరిమితం కావడం గమనార్హం. జనగామ జిల్లా 10వ స్థానాన్ని దక్కించుకుంది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పదో తరగతి ఫలితాలలో రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా 94.63 శాతం ఉత్తీర్ణతతో 5వ స్థానంలో వుండగా, ములుగు జిల్లా 92.98 శాతంతో 8వ స్థానం, 91.90 శాతంతో జనగామ జిల్లా 10వ స్థానంలో, 91.05 శాతంతో హన్మకొండ జిల్లా 11వ స్థానంలో, 89.61 శాతంతో వరంగల్ జిల్లా 16వ స్థానంలో 85.54 శాతంతో మహబూబాబాద్ జిల్లా 22వ స్థానంలో వున్నాయి. పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా 5వ స్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తమవుతుంది. జిల్లాలో 3,647 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. ఇందులో బాలురు 1,724 మంది, బాలికలు 1,727 మంది మొత్తంగా 3,451 మంది (94.63 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ములుగు జిల్లా 92.98 శాతంతో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచింది. జిల్లాలో 3,163 మంది విద్యార్థినీ విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. ఇందులో 1,517 మంది బాలురు, 1,424 మంది బాలికలు మొత్తంగా 2,941 మంది (92.98 శాతం) ఉత్తీర్ణులయ్యారు. జనగామ జిల్లా 91.90 ఉత్తీర్ణతా శాతంతో 10వ స్థానాన్ని దక్కించుకుంది. జిల్లాలో 6,741 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. ఇందులో 2,974 మంది బాలురు, 3,221 మంది బాలికలు మొత్తంగా 6,195 మంది (91.90 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

11, 16 స్థానాల్లో హన్మకొండ, వరంగల్



పదో స్థానానికి హన్మకొండ పరిమితం

ఎడ్యుకేషన్ హబ్‌గా పేర్కొంటున్న హన్మకొండ జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణతా శాతం తగ్గడం గమనార్హం. గతంలో అధిక ఉత్తీర్ణతా శాతాన్ని సాధించే జిల్లాలో ఈసారి ఉత్తీర్ణతా శాతం తగ్గడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హన్మకొండ జిల్లా పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో 11వ స్థానానికే పరిమితమైంది. జిల్లాలో 11 వేల 720 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ఇందులో 10 వేల 671 మంది (91.05 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 5,418 మంది బాలురు, 5,253 మంది బాలికలు, మొత్తంగా 10 వేల 671 మంది పాసయ్యారు.

వరంగల్‌లో 61మందికి 10/10 జీపీఏ

వరంగల్ జిల్లాలో గత సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో 92.22 శాతాన్ని సాధించిన విషయం విదితమే. వరంగల్ జిల్లా రాష్ట్రంలో 16వ స్థానానికే పరిమితమైంది. జిల్లాలో 9710మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ఇందులో 4,447మంది బాలురు, 4,254 మంది బాలికలు, మొత్తంగా 8,701మంది (89.61శాతం) పరీక్షల్లో పాసయ్యారు. వరంగల్ జిల్లాలో 69 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలు రెండు, జిల్లా పరిషత్ పాఠశాలలు 21, ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్ఎస్ 1, తెలంగాణ రెసిడెన్షియల్ 1, టిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ 2, 43 ప్రైవేటు పాఠశాలలున్నాయి. మహబూబాబాద్ జిల్లా 8,449 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ఇందులో 3,582 మంది బాలురు, 3,645 మంది బాలికలు మొత్తంగా 8,449మంది (85.54శాతం) ఉత్తీర్ణులయ్యారు.

జిల్లాలోని పాఠశాలల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ - ములుగు

జిల్లాలో జరుగుతున్న మన ఊరు మన మనబడి పాఠశాలల అభివద్ధి పనులను రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి బుధవారం జిల్లాలో సందర్శించి జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో జరుగుచున్న మన ఊరు మనబడి పనులను తనిఖీ చేశారు.పర్యటనలో భాగంగా మల్లంపల్లి, జాకారం, జవహర్ నగర్, గోవిం దరావుపేట, తాడువాయి, గ్రామాలలోని పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను పరిశీలించి జిల్లా కలెక్టర్ ఎస్ కష్ణ ఆదిత్య సమక్షంలో సంబం ధిత ఇంజనీరింగ్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్‌లతో, విద్యాశాఖ ములుగు జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న మన ఊరు మన బడి పనుల పై జిల్లాలో జరుగుతున్న మన ఊరు మన బడి పనుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. తదుపరి విద్యా సంవత్సరం ప్రారంభించే లోగా అన్ని పనులు పూర్తి కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈడబ్ల్యుఐ డిసి ఈటీఎస్ ఈడబ్ల్యుఐడీసీ ఈఈ నరేందర్ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత, డిఈలు, ఏఈలు జిల్లా విద్యాశాఖ నుండి జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



సెల్‌ఫోన్ పోతే ఖంగారొద్దు : సీపీ రంగనాథ్




నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఎవరైనా తమ సెల్‌ఫోన్‌ను పోగొట్టుకుంటే తక్షణమే సెంట్ర్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిష్టర్ వెబ్‌సైట్లో వివరాలు నమోదు చేస్తే పోయిన సెల్ ఫోన్‌ను తిరిగి పొందే అవకాశముందని వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి. రంగనాథ్ తెలిపారు. నూతనంగా వినియోగంలోకి వచ్చిన సిఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా పోయిన సెల్‌ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకొని సంబంధికులకు బుధవారం పోలీసులు అందచేశారు. కమిషనరేట్ పరిధిలో 24 పోలీసు స్టేషన్‌ల పరిధిలో పోగొట్టుకున్న 78 సెల్‌ఫోన్‌లను గుర్తించి స్వాధీనం చేసుకొని సంబంధికులకు పోలీసు కమిషనర్ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా టెలికాం మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ (సిఈఐఆర్) వెబ్‌సైట్‌లో ఎంతగానో ఉపయోగకరంగా వుందని, ఎవరైతే తమ మొబైల్‌ను పోగొట్టుకుంటారో వారు మొదట అదే నెంబర్‌తో నూతన సిమ్ తీసుకొని, మీ సేవలో మొబైల్ లాస్ట్ అప్లికేషన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. తదుపరి www.ceir.gov.in వెబ్ సైట్‌లో లాగిన్ చేసి పోయిన సెల్‌ఫోన్ ఐఎంఇఐ నెంబర్, కంపెనీ పేరు, మోడల్, కొనుగోలు చేసిన రశీదు, మీ సేవ దరఖాస్తు రశీదు నెంబరును అప్‌లోడ్ చేసి మొబైల్ ఏ రోజు, ఎక్కడ పోయిందో పేర్కొనాలన్నారు. రాష్ట్రం, జిల్లా, పోలీసు స్టేషన్ వివరాలు, చివరగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈ మెయిల్ ఐడిని నమోదు చేయాల్సి వుంటుందన్నారు. తద్వారా మొబైల్ బ్లాక్ అవుతుందన్నారు. ఇదంతా పూర్తయిన తర్వాత తమ పరిధిలోని పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా సెల్‌ఫోన్‌లు పోగొట్టుకుని పోలీసు కమిషనర్ ద్వారా స్వీకరించిన వారు పోలీసు కమిషనర్‌కు పుష్పగుచ్చాలు అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డిసిపి మురళీధర్, పరిపాలన విభాగం అదనపు డిసిపి పుష్పా, ఐటి కోర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎఓ సల్మాన్ పాషాతో పాటు ఐటీ కోర్ విభాగం, పోలీసు స్టేషన్‌లకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

'ముత్తిరెడ్డి'పై కూతురి ఆరోపణలు

- జనగామ బీఆర్ఎస్‌లో ఆసక్తికర చర్చ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జనగామ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కుటుంబంలో జరుగుతున్న పరిణామాలపై ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 'ముత్తిరెడ్డి'కి పార్టీ టికెట్ దక్కేది అనుమానమనే ప్రచారం ఒకవైపు జరుగుతుండగానే 'ముత్తిరెడ్డి'పై సొంత కూతురు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ఆసక్తికరంగా మారింది. ఫోర్జరీ సంతకాలతో భూమిని కాజేశాడని సొంత కూతురే 'ముత్తిరెడ్డి'పై ఫిర్యాదు చేయడంతో పార్టీ వర్గాల్లో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు నియోజకవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ టికెట్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి దక్కే అవకాశముందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో 'ముత్తిరెడ్డి'పై సొంత కుటుంబసభ్యులే ఫిర్యాదు చేయడంతో ఇక ఆయనకు భంగపాటు తప్పదన్న ప్రచారం జరుగుతుంది.

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై సొంత కూతురు ఫోర్జరీ చేసి భూమిని కాజేశాడని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గతంలో 'ముత్తిరెడ్డి'పై భూకబ్జా ఆరోపణలున్న విషయం విదితమే. ఈ క్రమంలో ఆయన ప్రవర్తనపై తీవ్ర విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా సొంత కూతురే ఫిర్యాదు చేయడం 'ముత్తిరెడ్డి'కి మింగుడు పడడం లేదు. ఒకవైపు నియోజకవర్గంలో మరో కీలక నేత పార్టీ టికెట్ కోసం సర్వశక్తులు ఒడ్డి కసరత్తు చేస్తుంటే, సిట్టింగ్ ఎమ్మెల్యే 'ముత్తిరెడ్డి'కి సొంత కుటుంబం నుండే దాడి ప్రారంభం కావడం ఆయన జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన వర్గీయులు వాపోతున్నారు. ఈ క్రమంలోనే 'ముత్తిరెడ్డి' ఒక సందర్భంలో కన్నీళ్లపర్యంతమవడం గమనార్హం. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేయడం, పలు భూముల విషయంలో వివాదాలు ఉత్పన్నమవడంతోపాటు 'ముత్తిరెడ్డి' అధికారులతో ప్రవర్తించే తీరుపై విమర్శలున్న విషయం విదితమే.

అసమ్మతీయులకు ఊతం..

సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై సొంత కూతురే ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఇప్పటి వరకు ఆయనకు వ్యతిరేకంగా వున్న నేతలంతా మరింత బహిరంగంగా చురుగ్గా కార్యక్రమాలను నిర్వహించే అవకాశముంది. 'ముత్తిరెడ్డి' వ్యతిరేకులనంతా ఇప్పటికే ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఏకతాటిపైకి తీసుకురావడంలో సఫలీకృతుడయ్యాడు. సొంత కుటుంబంలో ఉత్పన్నమైన వివాదాలతో 'ముత్తిరెడ్డి' సతమతమవుతుండడంతో ఇక 'పోచంపల్లి' మరింత వేగంగా పావులు కదిపే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే నియోజకవర్గంలోని వివిధ మండలాలు తనకంటూ ప్రత్యేకమైన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకొని 'సేవా' కార్యక్రమాలను ప్రారంభించిన 'పోచంపల్లి' మున్ముందు తన కార్యకలాపాల్లో వేగాన్ని పెంచనున్నారు.

పెరుగనున్న వ్యతిరేకవర్గం

'ముత్తిరెడ్డి'కి, క్యాడర్‌కు గ్యాప్ వస్తున్న క్రమంలో ఆయనకు దూరమవుతున్న క్యాడర్‌ను దగ్గరతీస్తూ తనదైన శైలిలో 'పోచంపల్లి' పావులు కదుపుతున్నట్లు సమాచారం. 'ముత్తిరెడ్డి' నోటి దురుసుతనంతో ఇప్పటికే దూరమైన పలువురు సీనియర్ నేతలు ప్రత్యక్షంగానే 'పోచంపల్లి'కి మద్దతు ఇస్తున్నట్లు తెలిసింది. తాజా పరిణామాలతో జనగామ నియోజకవర్గం బిఆర్ఎస్‌లో వేగంగా సమీకరణలు మారనున్నాయి. ఇవి భవిష్యత్ రాజకీయాల మార్పుకు సూచకంగా కనిపిస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

గిరిజనులు ఆర్థికంగా ఎదగాలి

- నాబార్డు తెలంగాణ రాజనల్ మేనేజర్

నవతెలంగాణ -మహాముత్తారం

గిరిజనులు నాబార్డు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని నాబార్డు తెలంగాణ రీజనల్ జనరల్ మేనేజర్ ఉషా పీటీ అన్నారు. బుధవారం మహముత్తారం మండలం లోని బోర్లగూడెంలో సమగ్ర గిరిజన అభివృద్ధి పథకం (మా తోట) పథకాన్ని నాబార్డు ఆర్థిక సహకారంతో షార్ప్ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవనోపాధి కింద ఒకరికి కిరాణ షాప్, మరొకరికి మేకలు అందజేశారు. అనంతరం రైతు వేదికలో నిర్వహించిన సమావేశం లో ఆమె మాట్లాడుతూ.. ఈ పథకాన్ని విజయవంత గా ముందుకు తీసుకెళ్లాలని, దీనికి మీ అందరి సహకారం ఉండాలని రైతులకు సూచించారు. మీ అందరికి షార్ప్ సంస్థ ఎల్లవేళలా సహకారం అందిస్తుందిని తెలిపారు. అంతకముందు జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్,జిలా ఉద్యానవన అధికారి సంజీవ రావు మాట్లాడుతూ.. పండ్ల తోటలతో పాటు పామాయిల్ తోటల పెంచుకోవాలని సూచించారు. అలాగే వాతావరణ నిర్ధారణ పథకంలో భాగంగా పండిస్తున్న కూరగాయల ప్రదర్శనను సందర్శించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ఎజీఎం ఎల్ చంద్రశేఖర్, డిడిఎం రవి చైతన్య, ఎల్డ్ డి ఎం తిరుపతి, జెడ్పీటీసీ శా రాధ, రేగులగూడెం సర్పంచ్ దేవేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సతీష్, ఏఈఓ ఆస్మా, డీహెచ్ఓ రమేశ్, తహశీల్దార్ శ్రీనివాస్, షార్ప్ సీఈఓ కూరెళ్ల నర్సింహా చారి, సిబ్బంది పోలోజు నర్సింహా చారి, పల్ల గొర్ల యాదగిరి, రాజేశ్, వన సమాఖ్య ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, టిడిఎఫ్ అధ్యక్షుడు మహేశ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





మల్హార్‌లో భారీ గాలివాన బీభత్సం

- చేలల్లో నీరు కల్లాల్లో తడిసిన ధాన్యం
- నేల మట్టమైన ఇండ్లు
- వరదల్లో కొట్టుకుపోయిన వడ్లు,మిర్చి

నవతెలంగాణ-మల్హర్‌రావు

అకాల వర్షాలు రైతులతో చెలగాటం ఆడుతున్నాయి. కోతకొచ్చిన పంటలను చేతికందకుండా చేస్తున్నాయి. పొద్దంతా వాతావరణం మామూలుగానే ఉంటూ రాత్రి అయ్యే భారీ వడగండ్ల వాన కురుస్తోంది. వాన దేవుని ప్రతాపం మంగళవారం అర్ధ రాత్రి చూపడంతో మండలంలోని కొయ్యూర్, రుద్రారం, కొండంపేట, ఎడ్లపల్లి, తాడిచెర్ల, మల్లారం, పెద్దతూండ్ల గ్రామాల్లో వరి, మామిడి, మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు.రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి పోసిన ధాన్యం కుప్పలు, అరబోసిన మిర్చి తడిసి ముద్దయ్యాయి. పొలాల్లో కోతకు వచ్చిన వరి గింజలు రాలడమే కాక పొలాలు నెలవాలాయి. మామిడి కాయలు రాలాయి. వరద తాకిడికి మిర్చి, వరి ధాన్యం కొట్టుకపోయాయి. గాలి బీభత్సంతో ఇంటి గోడలు కూలిపోయి, రేకుల ఇండ్ల పై కప్పులు లేచిపోయాయి.పెద్దతూండ్ల గ్రామంలో కుర్రె రమేష్ అనే రైతుకు చెందిన రూ.10వేలు విలువగల దుడ్డే పిడుగు పాటుకు మృతిచెందింది. ఎక్కువగా పెద్దతూండ్ల, అడ్వాలపల్లి, గాదంపల్లి గ్రామాల్లో మిర్చి,వరి ధాన్యం పంటలు చేతికొచ్చే సమయంలో తడిసి వరదల్లో కొట్టుకపోవడంతో రైతులు కన్నీరుమున్నీరైయ్యారు.ఆర్థికంగా పంటలు నష్టపోయిన రైతులను, ఇంటి పైకప్పులు ధ్వంసమై నష్టపోయిన ఇంటి బాధితులను ప్రభుత్వం సంబంధించిన అధికారులచే సర్వేలు నిర్వహించి ఆర్థికంగా ఆదుకోవాలని ఎంపీపీ మల్హర్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- మహాదేవపూర్

మండలం ఎడపల్లి గ్రామంలో శ్రీనివాస మాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో బుధ వారం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కాటారం మార్కెట్ కమిటీ చేర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పెండ్యాల మమత మనోహర్ మాట్లాడుతూ ప్రకతి వైపరీత్యాల వలన, రైతులు నిండా మునుగుతుంటే, అకాల వర్షాలు రైతాంగాన్ని అతలాకుతలం చేస్తుంటే, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎకరాకు రైతు బంధు రూ.10వేల పరిహారాన్ని ఇస్తున్నారు అని తెలిపారు. చివరకు ధాన్యం తడిసిపోయి మొలకెత్తుతుంటే, దాన్ని కూడా కొనుగోలు చేసే విధంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లు పుట్ట మధుకర్, జక్కు శ్రీహర్షినీరాకేష్ దృష్టికి తీసుకువెళ్లి రైతులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి చిన్న మల్లయ్య, రైతులు మోతే సాంబయ్య, చెకుర్తి శంకర్, శ్రీనివాస్,ఆకుతోట నారాయణ, నిర్వాహకులు రెహమాన్ ఉన్నారు.



పనులు సకాలంలో పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన పలు అభివద్ధి కార్యక్రమాలు, భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. బుధవారం భూపాలపల్లి జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలైన ఈవీఎంల ఎఫ్ఎల్సి , కమిషన్ చేయు భవనం, సఖి సెంటర్ , బిసి వెల్ఫేర్ హాస్టల్ భవనాల నిర్మాణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ప్రధాన ఆస్పత్రి ఆవరణలోరి ఈవీఎం గోదాం పక్కన 26 లక్షల నిధులతో నూతనంగా చేపట్టిన ఈవీఎం మిషన్‌ల ఎఫ్ఎల్సి భవనం చివరి దశ పనులు ఫ్లోరింగ్ ఎలక్ట్రిసిటీ తదితర పనులు జూన్ ఒకటో తారీకు లోగా పూర్తి వినియోగం లోకి తేవాలని పిఆర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సుభాష్ నగర్ కాలనీలో 66 లక్షల రూపాయల నిధులతో నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న సఖి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, త్వరలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్‌తో ప్రారంభోత్సవం ఉంటుందనిచ మిగిలిపోయిన చివరి దశ పనులు తోరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సఖీ భవనం నాణ్యత లోపాలు పరిశీలించి వాటిని వెంటనే సరిచేయాలని ఆదేశించారు. అనంతరం ప్రగతి భవన్ పక్కన 3కోట్ల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న బీసీ వెల్ఫేర్ బాయ్స్ 100 గర్ల్స్ 100 మొత్తం 200 కెపాసిటీ గల జి౦1 భవన నిర్మాణ పనులు పరిశీలించారు. పనులు స్టార్ట్ అయి ఏడాది కావస్తున్నా పూర్తి కాకపోవడం బాధాకరం అన్నారు. జులై చివరి వరకు మొత్తం 2 బ్లాక్ లలో 1 బ్లాక్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇన్‌చార్జీ డీడబ్ల్యూఓ శైలజ, పీఆర్ ఇంజనీరింగ్ డీఈ వెంకటేశ్వర్లు, ఏఈలుచ అధికారులు గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ప్రతిపాదనలు తయారు చేయాలి

జిల్లాలో సింగరేణి సంస్థ భూ సేకరణలో భాగంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రతిపాదనల ఎంక్వయిరీ నిబంధనల మేరకు పకడ్బందీగా తయారు చేయాలని, ఎలాంటి అవకతవకలు ఉండవద్దని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయము లో భూపాలపల్లి మండలంలోని గడ్డిగానిపల్లి సింగరేణి భూ సేకరణ, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ప్రతిపాదనల ఎంక్వయిరీ అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి నివేదికలు, రికార్డులు, ఫోటోలు తనిఖీ చేశారు. గడ్డిగానిపల్లి లో 551 ఇండ్లు ముంపుకు గురవుతున్నాయని, అధికారులు రూపొందించిన ప్యాకేజీలో నిర్ణీత ప్రోఫార్మాలో తయారు చేసిన నివేదికకు సిస్టమ్ లో ఎంట్రీ చేసిన డేటాకు, అప్లోడ్ చేసిన ఫోటోలకు తేడాలు ఉన్నట్లు కలెక్టర్ గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా రిపోర్టులను పొరపాట్లతో తయారు చేయడం పట్ల అసంతప్తి వ్యక్తం చేశారు.గడ్డిగానిపల్లిలో మరోసారి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని, మరో 3 రోజుల వ్యవధిలో పొరపాట్లు లేకుండా సక్రమంగా నివేదిక తయారు చేయాలని లేని యెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి తాసీల్దార్ ఏండి ఇక్బాల్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తేదారు తీరుతో పంట భూములకు నష్టం



నవతెలంగాణ-గోవిందరావుపేట

రహదారి తీర్మాన పనుల పేరుతో గుత్తేదారు ఇష్టారా జ్యంగా జెసిబితో తమ పంట భూములను ధ్వంసం చేస్తున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు. మండలం లోని దుంపలగూడెం పాపయ్యపల్లి గ్రామాల మధ్య బీటీ రహదారి ఐటీడీఏ నిధుల ద్వారా మంజూరు అయింది. బుధవారం సంబంధిత గుత్తేదారు రమేష్ జెసిబి సహా యంతో సైడ్ బరం పనుల కోసం రైతుల వ్యవసాయ పంట భూములు మనిషి లోతుకుపైగా మట్టిని తీస్తూ రహదారి నిర్మాణం వేస్తున్నారు. దీనిని చూసిన రైతులు అమ్మో అయ్యో అంటూ నెత్తినోరు మొత్తుకుంటున్నారు. రహదారి పనులకు కొద్దికొద్దిగా మట్టిని తీసుకుంటారు తప్ప మనిషి లోతు పైబడి గొయ్యి తీస్తే రేపు సాగు చేసేది ఎలా అని అంటున్నారు. సైడ్ నిర్మాణ పనులకు బీడు భూముల నుండి మట్టిని తెచ్చుకొని రహదారి నిర్మాణం చేయాలి కానీ రైతుల పంట పొలాలను నాశనం చేయడం ఎంతవరకు న్యాయమని రైతులు అంటున్నారు. ఇలా అయితే తాము పనులు అడ్డుకుంటామని రైతులు తెలుపు తున్నారు. రోడ్డు పొడవునా ఎకరం అరెకరం పొలం ఉన్న చిన్న సన్న కారు రైతులే ఉన్నారు. ఉన్న కొద్దిగా భూమిలో ఇంతలో గొయ్యి పెడితే దాన్ని పూడ్చుకోవడం సాధ్యం కాదని వర్షాకాలంలో ట్రాక్టర్లు దిగబడి పోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ రమేష్‌ను వివరణ కోరగా ఈ వర్క్ నేను చేయనని ఊరుకున్నప్పటికీ కలెక్టర్ అధికారులు బతిమి లాడితేనే చేస్తున్నానని రైతులు ఇలా అభ్యంతరం చెబితే తన వల్ల కాదని అన్నారు. రహదారికి సంబంధించిన ప్రొసీడింగ్ ఆర్డర్స్ చూపించమని రైతులు అడిగితే తన వద్ద లేదని చెబుతున్నాడని రైతులు అంటున్నారు. ఈ రహదారి నిర్మాణ పనుల్లో తమ భూమిని కాపాడాలని వేడుకుంటున్నట్లు రైతులు తెలిపారు. స్థానిక సర్పంచ్ భూక్య వాణి రాజు నాయక్ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

వసంతోత్సవంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-మంగపేట

ఈ నెల 1 నుండి ప్రారంభమైన శ్రీహేమాచల లక్ష్మీనర్సింహాస్వామి బ్రహ్మోత్సవాలు బుదవారం వసంతోత్సవంతో ముగిసినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి శ్రావణం సత్యనారాయణ, అర్చకులు తెలిపారు. వసంతోత్సవంలో బాగంగా శ్రీహేమాచల లక్ష్మీనసింహాస్వామి, ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేతుడై సుదరంగా అలంకరించిన గజవాహనంపై జాతర తిరు మాడవీధులు సంచరిస్తుండగా అర్చకులు నూతన దంపతులైన స్వామి అమ్మవార్లపై వసంతం చల్లే కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. హేమాచలంలోని గర్భాలయం పుట్టుస్వామి, ఆలయ పరిసరాల్లోని ఉప ఆలయాల్లో కొలువై ఉన్న పంచ ముఖ ఆంజనేయస్వామి, వేణుగోపాలస్వామి, రమా సత్యనారాయణస్వామి, అష్టాభుజి దైత అమ్మవారు, చింతామణి ఆంజనేయస్వామిలపై వసంతోత్సవం చల్లి కార్యక్రమాల సమాప్తి పలికారు.


ఆలయ పునర్ని ర్మాణ కమిటీ చైర్మన్ నూతులకంటి ముకుందం, ఈవో శ్రవణం సత్యనారాయణ, అర్చకులు, రుత్వి కులు, సిబ్బంది స్వామి పల్లకీని మోస్తూ మాడ వీధు లలో సంచరిస్తూ వసంతోత్సవానికి హాజరైన భక్తు లపై వసంతం చల్లుతూ సంబరాలు జరిపారు. కార్యక్రమంలో భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు అమరవాది మురళీ కష్ణమాచా ర్యుల బంధం, ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖరశర్మ, వెంకటనారాయణ శర్మ పవన్ కుమారాచార్యులు, మురళీ శర్మ, ఈశ్వర్‌కుమార్ రామానుజ దాసు, సిబ్బంది సీతారాములు, సుధీర్, నర్సింహారావు, పుల్లయ్య, వాహనకారులు సెగ్గెం నాగేశ్వరరావు, గోనె నరేష్, సుంకరి రాము, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మహా అన్నదానం

జాతర చివరి రోజు మండల కేంద్రం, చెరుపల్లి గ్రామస్తులు మహాఅన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. వసంతోత్సవం బ్రహ్మోత్సవాల చివరి రోజు కావడంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. జాతరకు హాజరై ప్రతి ఒక్కరు అన్నదానంలో పాల్గొని మహా అన్నదానం కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు నిర్వాహక కమిటీ సభ్యులు యర్రా శ్రీధర్ బాబు, పూజరి శ్రీనివాస్, నారాయణ, అల్లె జనార్ధన్ లు తెలిపారు. బ్రహ్మోత్సవాల పది రోజుల పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రతి రోజు వేలాది మందికి మహా అన్నదానం చేసినట్లు వారు తెలిపారు. స్వామి వారి కపతో ముందు ముందు ఇదే సాంప్రదాయాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు.

ఎస్ఆర్ యూనివర్సిటీలో ఎన్ఈపీ-2020 ద్వారా నూతన కోర్సులు ప్రారంభం

కోర్సు వివరాలను విడుదల చేసిన ఎస్సార్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జీఆర్సీ రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వ విద్యాలయంలో ఎన్ఈపీ-2020 విధానం ద్వారా నిర్వహించే డ్యూయల్ డిగ్రీ నూతన కోర్సులను ప్రారంభిస్తున్నట్లు ఎస్సార్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జీఆర్ సీ.రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో కోర్సు వివరాలను ఆవిష్కరించి మాట్లాడారు. వివిధ సవాళ్ళను విద్యార్థులు పరిష్కరించే విధంగా డ్యూయల్ డిగ్రీ, ఐఈపీ విధానాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఐఈపీ విధానంలో బీటెక్, బీబీఏ విద్యార్థులు ఎస్సార్ యూనివర్సిటీలో చదువుకుంటూ ఎంబీఏ, ఎంఎస్సీ (ఫైనాన్స్), ఎమ్మెస్ (బిజినెస్ అనలిటిక్స్) చదవగలిగారని తెలిపారు. ఇందులో భాగంగా విదేశాలలో చివరి సంవత్సరం చదువుకుంటు తక్కువ ఖర్చుతో ఎంఎస్ ప్రోగ్రాం కొలబరేట్ యూనివర్సిటీలలో గ్రే స్కోర్ లేకుండా చేయొచ్చని తెలిపారు. బైపీసీ విద్యార్థులకు ఎస్సార్ యూనివర్సిటీ బ్రిడ్జి కోర్సు అందించి బిటెక్ విద్యను అభ్యసించే వెసులుబాటు కల్పించనున్నట్లు తెలిపారు. ఎంటెక్ లో కొత్తగా డేటాసైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మేషన్ లెర్నింగ్ ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎస్సార్ యూనివర్సిటీలో డ్యూయల్ డిగ్రీలు, వినూత్న కోర్సులు (యూజీ, పేజీ), మేనేజ్ మెంట్, అగ్రికల్చర్, అప్లైడ్ హెల్త్ సైన్సెస్ కోర్సులు ఇంటర్ నేషనల్ ఇంజనీరింగ్ ప్రోగ్రాంల ద్వారా నూతన ఆలోచనలతో ఎంతో ఉన్నత స్థాయికి వెళ్లనున్నదని తెలిపారు. ఈ డ్యూయల్ డిగ్రీ విధానం ద్వారా బీ.టెక్, బీబీఏ ఏకకాలంలో చేసే వీలుంటుందని తెలిపారు. బహుళ విషయ పరిజ్ఞానం కలిగిన ఈ కోర్సు ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. బీటెక్ ప్లస్ ఎంబిఏ, బీఎస్సీ అగ్రికల్చర్ ప్లస్ బీబీఏ, బీఎస్ ప్లస్ ఎంబీఏ, బీఎస్ ప్లస్ ఎంఎస్, కంప్యూటర్ సైన్స్ ప్లస్ బయో టెక్నాలజీలో డ్యూయల్ డిగ్రీలు సాధ్యమన్నారు. ఎస్సార్ యూనివర్సిటీ ఇంటర్ నేషనల్ ఇంజనీరింగ్ ప్రోగ్రాం అనగా వివిధ విదేశీ యూనివర్సిటీల ఏంఓయూలో భాగంగా ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసెందుకు ఈ కార్యక్రమాన్ని అందిస్తుందన్నారు. ఇందులో భాగంగా వివిధ యుఎస్ యూనివర్సిటీలైన సెంట్రల్ మిస్సోరి, యూనివర్సిటీ ఆఫ్ మిస్సోరి, మేసాచ్యు సెట్స్ లోవెల్ యూనివర్సిటీ తో పాటు ఇతర యూనివర్సిటీలతో భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని అందిస్తుందన్నారు.

ఎస్సార్ యూనివర్సిటీ విద్యార్థులకు మైనర్ డిగ్రీలు, హానర్స్, స్పెషలైజేషన్, సెమిస్టర్ విదేశాలలో చదివే అవకాశమున్న కోర్సులు అందించే వెసులుబాటు ఉన్న కరికులం అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీటీఈ మాజీ చైర్మెన్ ఎస్ ఎస్.మమత, బెంగుళూర్ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ రవి కుమార్, రిజిష్టర్ లు, డీన్లు, హెడ్లు, అధ్యాపక, అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

తొమ్మిదేళ్లు గడుస్తున్న ఉద్యోగాలు భర్తీ చేయలేదు

నిరుద్యోగ భృతి మాట మరిచారు : డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

నవతెలంగాణ-కాజీపేట



తెలంగాణ ఆవిర్భవించి తొమ్మిది గడుస్తున్న ఉద్యోగాలు భర్తీ చేయలకుండ నిరుద్యోగ భతి మాట మరిచి విద్యార్థులను నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని మాజీ డీసీసీబీచైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. కాజీపేట టేకులగూడెం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలు ఏర్పాటు చేయకుండా టిఆర్ఎస్ నాయకుల ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇచ్చి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులరక్తాన్ని పీడిస్తున్నారు, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు కాలేజీలకు చెల్లించటం లేదు, విద్యార్థులు పడుతున్నా బాధలను తీర్చడం కోసం రానున్న పది నెలల తర్వాత ఏర్పడనున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేయనున్న కార్యక్రమాలను ప్రియాంక గాంధీ ఇటీవల జరిగిన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ సభలో హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పేరిట ప్రకటించడం జరిగిందన్నారు. అమరవీరుల కుటుంబాలను గుర్తించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం, నెలకు 25 వేల రూపాయల పింఛన్,యూపీఎస్సీ తరహాలో టిపిఎస్సిని ప్రక్షాళన చేసి పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు, ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేయడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు ప్రతినెల 4000 రూపాయల నిరుద్యోగ భతి, ప్రభుత్వ రాయితీ పొందిన పరిశ్రమంలో 75 శాతం స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు, ప్రతి జిల్లాలో యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు, గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావడం, యూత్ కమిషన్ ఏర్పాటు చేసి యువతకు లక్ష రూపాయల వరకు వడ్డీ లేని రుణం అందిస్తామన్నారు.ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీ యువత కోసం ఫీజు రియంబర్స్మెంట్, 4 ఐటీలు ఏర్పాటు చేస్తామన్నారు.పోలీస్, ఆర్టీసీ సిబ్బంది పిల్లల కోసం కేజీ టు పీజీ ఉచిత, క్రీడాకారుల కోసం క్రీడా విశ్వవిద్యాలయల ఏర్పాటు,18 ఏళ్ల పైబడి చదువుకున్న ప్రతి అమ్మాయికి ఎలక్ట్రిక్ స్కూటర్ అందించనున్నట్లు తెలిపారు.యువత భవితే కాంగ్రెస్ నినాదమని, ప్రియాంక గాంధీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ను కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రజలకు యువతకు తెలియజేసి అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి ప్రజలందరూ ఏకం కావాలని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు.

విద్యార్థినీలకు పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ సన్మానం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రభుత్వ బాలికల పింగిలి జూనియర్ కళాశాల వడ్డేపల్లి నందు కళాశాల ప్రిన్సిపాల్ పి కవిత అధ్యాపక మరియు అధ్యాపకేతర బందము బుధవారం రోజున కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను సన్మానించారు ద్వితీయ సంవత్సరంలో జనరల్ విభాగం నుండి ఇన్ గ్రీష్మ బైపీసీ 983/1000 మార్కులు, వోకేషనల్ విభాగం నుండి బి పూజిత పి ఎస్ టి టి 979/1000 మార్కులు ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగం నుండి ఉజాల మాదేశియా సిఇసిలో 474/500 మార్కులు ఒకేషనల్ విభాగం నుండి ఎన్ హేమలత సి ఎస్ లో 484/500 మార్కులు సాధించారు వీరందరిని కళాశాల ప్రిన్సిపాల్ టీచింగ్ స్టాఫ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ ఘనంగా సన్మానించారు.

'పది'లో సత్తా చాటిన

ఐడియల్ విద్యార్థులు

నవతెలంగాణ-హన్మకొండ





పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఐడియల్ స్కూల్ విద్యార్థు లు అత్యుత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్ మాట్లా డుతూ అధ్యాపకుల సమిష్టి కషి, మానసిక ఒత్తిడి లేని బోధన, యాజమాన్య నిరంతర పర్యవేక్షణ విద్యార్థుల విజయానికి కారణ మన్నారు. పదవతరగతి ఫలితాల్లో అశ్విని 9.8 జీపీఏ సాధించగా, నిహిత 9.5 జీపీఏ సాధించిందన్నారు. 9 జీపీఏకి పైగా 10 మంది విద్యార్థులు, 8 జీపీఏకి పైగా 14 మంది విద్యార్థులు, 7 జీపీఏకి పైగా 6 మంది సాధించారన్నారు.

రెచ్చిపోతున్న మద్యం మాఫియా

మద్యం షాపులో సిండికేటు హవా - ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు విక్రయాలు

మద్యం ప్రియుల జేబులకు చిల్లు - అధికారులకు మామూలే..

నవతెలంగాణ-చెన్నారావుపేట



మద్యపానం ఆరోగ్యానికి హానికరం అంటూనే ప్రభుత్వాలు మద్యాన్ని లైసెన్స్ ఇచ్చి మరి అందిస్తూ ప్రజల చేత తాగిస్తున్నాయి , ఇప్పటికీ ప్రభుత్వం వివిధ మద్యం బ్రాండ్ల ధరలను పెంచిసామాన్యుడి నటించింది దీనికి తోడు అధికారుల కను సన్నలోనే మద్యం దుకాణాలు సిండికేట్ గా ఏర్పడి ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తూ సామాన్యుడి, పేదవాడి జీవితాలలో మద్యం చిచ్చు పెడుతున్నారు. రెక్కల కష్టార్జితము మద్యం వ్యాపారులకి దారపోస్తున్నారు. కుటుంబాలు అప్పులపాలు అనారోగ్యంతో ఆస్పత్రుల పాలవుతున్నాయి. మండలంలోని చెన్నారావుపేట శ్రీనివాస, పార్కులేను ఉప్పరపల్లిలో ఆదర్శ వైన్సులు షాపులు అన్ని కలిసి సిండికేట్గా ఏర్పడి అధిక ధరలకు మద్యం అమ్ముతున్న విషయం అధికారులకు తెలియంది కాదు ఈ షాపులలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని విషయం బాధితులు టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసిన ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ కూడా ఎలాంటి చర్యలు లేవని పలువురు పేర్కొంటున్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మద్యం షాపులు ఒకటి హెూల్సేల్ మరో రెండు రిటైల్ పేరుతో నిర్వహిస్తున్నారన్న ప్రచారం ఉంది. హోల్ సేల్ షాప్ ద్వారా బెల్ట్ షాపులకి మద్యం ఎక్కువ ధరలకి విక్రయిస్తారు

నిబంధనలు బే ఖాతార్

మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా సిట్టింగ్ ఓపెన్ ప్లేస్ లలో బహిరంగ ప్రదేశాలను నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం పర్మినెంట్ రూమ్‌లో సౌకర్యం ఉన్నవారు కేవలం పరిధిలోనే సిట్టింగ్ కి అనుమతివ్వాలి, కానీ ఒక షాపుల్లో బహిరంగంగా సుమారు అరేకారం విస్తీర్ణంలో సాపతి బండ కుర్చీలు వేసి సిట్టింగు ఆరెంజ్ చేసి సకల సదుపాయాలు అందిస్తూ మద్యం ప్రియులని దోచుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకి కాకుండా బ్రాండ్ ను బట్టి అధిక ధరలను స్టిక్కరింగ్ చేస్తూ అమ్మేస్తున్నారు.

అన్ని బ్రాండ్లు దొరకవు

వాస్తవానికి అన్ని బీరు వైన్స్ లకి సంబంధించిన అన్ని రకాల బ్రాండ్లు వినియోదారులకు అందుబాటులో ఉంచాలి. కానీ మద్యంమాత్రమే అందుబాటులో ఉంటాయి. వినియోగదారుడికి ఫలానా బ్రాండ్, బీరు కావాలంటే మద్య షాపుల్లో ఉండదు కానీ ఆ షాపు నుండే సరఫరా జరిగే బెల్ట్ షాపుల్లో మాత్రం అందుబాటులో ఉంటాయి, ఇదంతా ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియనిది కానే కాదు నగ్న సత్యం రాజకీయ పలుకుబడితో కొందరు, మామూళ్లు పడేసి ఇష్టానుసారంగా అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతున్నారు.

మామూళ్ల మత్తు దిగేనా

ఇప్పటిదాకా ఎన్నో రకాల ఫిర్యాదులు వెళ్లినప్పటికీ ఆ అధికారి చర్యలను దాటవేస్తూ మద్యం వ్యాపారులకి అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు మద్యం వ్యాపారులపై చర్యలు తీసుకుంటారో లేదో ఆపైస్థాయి అధికారులు సదరు అధికారి అలసత్వానికి కారణాన్ని వెలికి తీసి అధికారిపై చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మద్యం కోసం ఒళ్ళు గుల్ల చేసుకుని పుస్తకం మట్టిని తాకెట్టుపెట్టి మరీ తాగి అప్పులపాలైన కుటుంబాలు ఓ పైపు సోకిస్తున్నాయి కానీ మరోవైపు మద్యం వ్యాపారులు పేద మధ్య తరగతి వారి జీవితాలలో చెలగాటం ఆడుతున్నారన్నది మాత్రం నిజం.

నియోజకవర్గ అభివృద్ధి పనుల వేగవంతానికి సహకరించాలి

నవతెలంగాణ-నర్సంపేట



నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగవంతానికై ప్రజలు, ప్రతిపక్షాలు సహకారం అందించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. బుధవారం క్యాంప్ కార్యాలయ కా న్ఫరెన్స్‌హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మునుపెన్నడు లేనివిధంగా నియోజకవర్గంలో రూ. 350 కోట్లతోఅభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, మున్సిపాలిటీ, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య శాఖ, మార్కెటింగ్ తదితర ప్రధాన శాఖల పరిధిలో అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 118 గ్రామాలకు కనెక్టవిటి రోడ్లు, తాజాగా 294 గ్రామాలు, తండాలలో బీటీ 150 కిలోమీటర్లు, మరో 150 కిలో మీటర్‌ల సీసీరోడ్ల పనులు చేపడుతున్నారని చెప్పారు. మొత్తంగా 394 రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. ఏకకాలంలో పనులన్నీ సవ్యంగా, నాణ్యతగా చేపట్టడానికి కాంట్రాక్టర్‌లు,ఏజన్సీలను నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఇంజనీరింగ్ అధికా రులను ఆదేశించామన్నారు. పనుల కేటా యింపుల్లో రాజకీయాలకతీతంగా నిష్పక్ష పాతం పాటించామన్నారు. కొత్తరోడ్లు వేయాలంటే దెబ్బతిన్న రోడ్లను తవ్వకతప్పదని అక్కడికెళ్లి ఫోటోలు దిగి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేయడం దురదృ ష్టకరమన్నారు. అభివృద్ధికై సలహాలు సూచ నలు చేయాలని తాను ప్రతిపక్ష పార్టీలను కోరామని ఒక్కరు కూడ ఎక్కడ పనికావాలో చెప్పిందిలేదన్నారు.

దళితులకు ప్రత్యేక ప్యాకేజీ కింద మరో వెయ్యి పాడిగేదెల యూనిట్‌లు మంజూరు

నియోజకవర్గానికి ప్రత్యే ప్యాకేజీ కింద మరో 1000 పాడిగేదెల యూనిట్‌లను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. రూ.20కోట్లతో యూనిట్‌కు రెండు పాడిగేదెలను దళిత లబ్దిదారులకు అందజేస్తున్నట్లు చెప్పారు. త్వరలో గృహలక్ష్మి పథకం కింద 4,500 ఇండ్లఇప్పటికే కేటాయించి ఉన్నాయని మరో 3వేలు కావాలని సీఎం కేసీఆర్ ను కోరామన్నారు. మొత్తంగా 7,400 మంది లబ్దిదారుల ఎంపిక చేసే ప్రక్రియ ప్రారంభం కానుందని, జిల్లాకలెక్టర్ నేతృత్వంలో మండలానికి ప్రత్యేకాధికారి పర్యవేక్షణలో గ్రామ సభల్లో లబ్దిదారుల ఎంపిక చేయనున్నారని తెలిపారు. మూడు వారాల్లోపు లబ్దిదారుల ఎంపిక పూర్తి అవుతుందన్నారు.